తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM కర్నూలు : fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 306 పేజీలు: 10+4 వెల: 6.50


STABILITY TRUST GROWTH

## వంచకుల/పార్సిల్ స్కామ్స్ నుంచి **జాగ్రత్తపడండి!**



చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని లేదా **వెంటనే డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయమని** లేదా మీ బ్యాంక్ ఖాతాలను గానీ డెబిట్/క్రెడిట్ కార్డ్‌లను గానీ **ఫ్రీజ్** లేదా **బ్లాక్** చేస్తామని **బెదిరిస్తూ**, ఆర్‌బీఐ/బ్యాంక్స్/ ప్రభుత్వ ఏజెన్సీలు/కూరియర్ కంపెనీల అధికారుల లాగ నటించే **సైబర్‌నేరస్తుల** నుంచి వచ్చే ఆడియో/విడియో కాల్స్ గురించి జాగ్రత్తపడండి.

### చేయకూడనివి
- **భయపడకండి** - మోసగాళ్ళ వలలో చిక్కుగోగలరు
- ఎటువంటి వ్యక్తిగత/ఆర్థిక వివరాలూ **ఎవరికీ ఇవ్వకండి**
- చెల్లింపులు చేయడానికి తెలియని లింక్స్‌పై **క్లిక్ చేయకండి**

### చేయవలసినవి
- కాల్ చేసే వారి/నిధి అభ్యర్థన యాథార్థ్యాన్ని **ఎప్పుడూ ధృవపరుచుకోండి**
- cybercrime.gov.inకి **వెంటనే రిపోర్ట్ చేయండి** లేదా **1930**కి సహాయం కొరకు కాల్ చేయండి




మరిన్ని వివరాల కొరకు **https://rbikehtahai.rbi.org.in/fraud** సందర్శించండి
ఈ సందేశంపై అభిప్రాయం కోసం, **rbikehtahai@rbi.org.in**కి వ్రాయండి

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



పాట్నాలోని ధన్‌పూర్‌లో మంగళవారం అగ్నివీర్ సైనికుల పాసింగ్‌ఔట్ పెరేడ్ దృశ్యం

## సిఐసి నియామకాలవిచారణ కేసు నుంచి
# వైదొలిగిన చీఫ్‌జస్టిస్ సంజీవ్‌ఖన్నా

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** సుప్రీంకోర్టులో కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాల పిటిషన్ విచారణనుంచి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా వైదొలిగారు. సిఇసి, ఈసి నియామకాలకు ఉద్దేశించిన కమిటీనుంచి సిజెఐను మినహాయించడాన్ని వ్యతిరేకిస్తూ పిల్ దాఖలయింది. సెక్షన్ 7 అమలుపై స్టేవిధించాలని ఎన్జీవో సహ ఇతర సంస్థలు ఈ పిటిషన్‌వేసారు. దీనిపై సిజెఐ జస్టిస్ సంజీవ్‌ఖన్నా,జస్టిస్ సంజయ్‌కుమార్‌ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. ఈకేసులో జస్టిస్ ఖన్నా ఆధ్వర్యంలోని బెంచ్ గతంలో మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిందని సీనియర్ న్యాయవాదులు గోపాల్ శంకర్‌నారాయణ్, ప్రశాంత్‌భూషణ్‌లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వాదనలను ఇపుడు వినలేను. అంటూ సిజెఐ బెంచ్‌నుంచి వైదొలిగారు. శీతాకాల విరామం తర్వాత ఈకేసులను తదుపరి బెంచ్ విచారిస్తుందని చీఫ్‌జస్టిస్ చెప్పారు. ఈలోగా కేంద్రం సహ వివిధ ఎన్జీఒలు ఈ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఆదేశించారు.

## ప్రభుత్వ డాక్టర్ల భర్తీకి విడివిడిగా నోటిఫికేషన్లు జారీ

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల పోస్టుల భర్తీకి విడివిడిగా రెండు నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ప్రజారోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ పరిధిలో, ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు 280 సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీల భర్తీ కోసం ఒక నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఖాళీల్లో రెగ్యులర్ ప్రాతిపదికన జరిగే నియామకాలతో పాటు బ్యాక్‌లాగ్ పోస్టులు కూడా కలిసి ఉన్నాయి. నోటిఫికేషన్‌ను అనుసరించి ఎంపికైన వారిని పీహెచ్‌సీలు/ ఇతర వైద్య సంస్థల్లో నియమిస్తారు. అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫారం ఉంటుంది, డిసెంబర్ 4 నుంచి 13 వరకు దరఖాస్తుకు అవకాశం ఉంది..సెకండరీ ఆసుపత్రుల్లో మరో 97 డాక్టర్ పోస్టుల భర్తీకి మరో ఉత్తర్వు జారీ అయింది.

డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ (ఏపీవీవీపీ) పరిధిలో 97 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్/సివిల్ అసిస్టెంట్ సర్జన్ (జనరల్) ఖాళీల కోసం మరో నోటిఫికేషన్ జారీ అయింది. వీటిలోనూ రెగ్యులర్, బ్యాక్‌లాగ్ పోస్టులు కలిసి ఉన్నాయి. అర్హతలు, మార్గదర్శకాలు వైద్యఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి. అర్హతలు, వివరణాత్మక మార్గదర్శకాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు ఫారం కూడా ఆన్‌లైన్‌లో ఉంటుంది, డిసెంబర్ 4 నుంచి 13 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

# పిడిఎస్ బియ్యంపై మల్టీ డిసిప్లినరీ కమిటీ

>> ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందానికి తనిఖీలుపై ప్రత్యేక శిక్ష కూడా ఇస్తామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రేషన్ బియ్యం తరలిస్తే ఖఠిన చర్యలు తీసుకుంటామని 24 గంటలు తనిఖీలు చేపట్టేందుకు మూడు బృందాలను ఏరా ్వటు చేసామని అన్నారు. శ్రీకాకుళం నుండీ చిత్తూరు వరకూ కాకినాడ పోర్టుకు వచ్చే బియ్యాన్ని అయా జిల్లాలో తనిఖీలు కోరకు ప్రణాళిక విదివిదానాలు రూపోందించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నామని అన్నారు. తమ దగ్గర ఉన్న సమాచారాన్ని మీడియా ప్రతినిదులు తమకు తెలియజేయాలని తద్వారా బ్యిం అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టేందుకు అందరి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఉప ముఖ్యమంత్రి అదేశాలకు అనుగుణంగా కాకినాడ పోర్టులో అక్రమాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

# ఇక వడివడిగా 'జల్‌జీవన్ మిషన్'

>> చర్చించారు. ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్లోబల్ కేపబులిటీ సెంటర్స్ పాలసీ 4.0పై చర్చించి ఆమోదించారు. ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీ, ఏపీ మారిటైమ్ పాలసీలకు కూడా కేబినెట్ సమావేశంలో ఆమోదం లభించింది. జల్‌జీవన్ మిషన్ వినియోగంలో జాప్యంపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మిషన్ డీపీఆర్ స్థాయి దాటి ముందుకెళ్లట్లేదని అధికారుల్ని నిలదీశారు. ప్రాజెక్టును రాష్ట్రం సద్వినియోగం చేసుకోవట్లేదని దిల్లీలోనూ ప్రచారం నడుస్తోందని పవన్ తెలిపారు. బ్యూరోక్రసీ జాప్యంతో పథకం సద్వినియోగం కావట్లేదని సీఎం చంద్రబాబు అన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తే పథకం అద్భుత ఫలితాలిస్తుందని లోకేశ్ అభిప్రాయపడ్డారు. జేజేఎం ప్రతి ఒక్కరికీ చేరువయ్యే అతిపెద్ద ప్రాజెక్టు అని లోకేశ్ తెలిపారు. పథకాల సక్రమ వినియోగంపై అధికారులు దృష్టి పెట్టాలని సీఎం చంద్రబాబు సూచించారు. పులివెందుల, ఉద్దానం, డోన్‌లో తాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ఏర్పడి 6 నెలల పూర్తయిన దృష్ట్యా ఎవరెవరు ఏం చేశారో సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం ఆవాస్ యోజన గిరిజిన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గత ఐదేళ్లలో నిర్మించని గృహాల రద్దుపై సమావేశంలో నిర్ణయం తీసుకుంది. సమీకృత పర్యాటక పాలసీ 2024-29, 2024-29 స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు ఆమోదం. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహణ కు ఆమోదం. ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0 కు ఆమోదం. కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై సీఎం చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. మద్యం, ఇసుక, రేషన్ మాఫియాలను అరికట్టామని సీఎం అన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌తో రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. రేషన్ మాఫియాను అరికడుతున్నామని, ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌తో రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. అధికారుల్లో అలసత్వం కనిపిస్తోందని మండిపడ్డారు. ఆయా శాఖల్లో కేంద్ర ప్రభుత్వం నిధులు ఉన్నాయని అధికారులు చెప్పాలి కదా అని నిలదీశారు.

కాకినాడ పోర్ట్‌ను వైకాంగ్రెస్ నేతలు బలవంతంగా లాక్కునారు. కాకినాడ సెజ్ కూడా లాగేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.4వేల కోట్లు పైనే ఉంటుంది. దాని విలువ ఇంకా ఎక్కువ ఉంటుందనీ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. 7 వేల ఎకరాలు మొత్తం లాగేసుకున్నారు. పోర్ట్ లాగేసుకుని 41 శాతం కేవీరావుకు ఇచ్చేసి 59శాతం అరబిందో వాళ్లు లాగేసుకున్నారు. ఆస్తులను లాగసుకోవడం రాష్ట్రంలో కొత్త ట్రెండ్ అమలు చేసారు. ఇంతకు ముందు మనం ఎప్పుడూ చూడలేదు. జగన్ ప్రభుత్వంలో వ్యవస్థలను బాగా డ్యామేజ్ చేశారు. జగన్ తప్పులు చేసి ఆయనే అరుస్తున్నారు. ఐవీఆర్ఎస్ అభిప్రాయ సేకరణకూడా చేస్తున్నాం. పథకాలు మీద అభిప్రాయ సేకరణ చేయిస్తున్నాం అని ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు.

**మంత్రులు,అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి:** ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్ళే విషయంలో మంత్రులు,అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి మండలి సమావేశం తరువాత సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.మంత్రులు విధిగా ఆయా శాఖల పరిధిలో ఏమీ జరుగుతుందో గమనించాలన్నారు.మద్యం,బియ్యం మాఫియా అంశాలు,భూకబ్జాదారుల విషయంలో పూర్తి స్దాయి దృష్టి పెట్టాలన్నారు. పోలీసు ఎక్కడిక్కడ అప్రమత్తంగా ఉండాలన్నారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాన్ని అరికట్టే దిశలో చర్యలు ఉండాలన్నారు.

# యుద్ధప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

>> ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదన్నారు. హంద్రీనీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిల వడం జరుగుతుందన్నారు. హంద్రీనీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలు పెడతామన్నారు. డిసెంబర్, జనవరి నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామన్నారు. **చింతలపూడి:**గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇరిగేషన్ విషయంలో రాష్ట్రం 50 ఏళ్ల అంధకారంలోకి నెట్టివేయడం జరిగిందన్నారు. 4 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించే బహుళార్థక ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ అన్నారు. అటువంటి చింతల పూడిపై గత పాలకులు కుట్రలు చేశారన్నారు. వారి పాలనలోనే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్‌కు రూ.73 కోట్ల పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. 3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో 3 సంవత్స రాలు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో చింతలపూడి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేశారన్నారు. **వెలిగొండ:** ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లు పాలకులు మొద్దు నిద్రపోయారని, అవాస్తవాలుఅసత్యాలు వెల్లడించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి వాస్తవ పరిస్థితిని సమీక్షించడం జరిగిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే గత పాలకులు రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సి న పరిస్థితి తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల సమయంలో రైతులను కూడా దగ్గరకు రానీయకుండా ప్రాజెక్టును అంకితం చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేశారన్నారు. 2026 జూన్ కల్లా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.




మంగళవారం న్యూఢిల్లీలో బిజెపి మైనారిటీ మోర్చా సభ్యులు నిరసన ప్రదర్శన జరిపిన దృశ్యం

# 'మహా' నేతలు ఆ ముగ్గురే!

>> దీనితో పాటు ఐదో తేదీ ఆజాద్‌మైదాన్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారీ ఎత్తున ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే మంగళవారం జరిగిన అనూహ్యపరిణామం మహాయుతినేతల్లో తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. థాణెలో చికిత్స పొందిన డిశ్చార్జ్ అయిన ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏకనాథ్‌షిండేను ఫడ్నవీస్ పరామర్శించారు. ఈ సందర్భంగానే ఇరువురుమధ్య సీఎం డిప్యూటీ సీఎంల చర్చ కకు వచ్చిందని తెలుస్తోంది. హోంమంత్రి అమిత్‌షా, ప్రధాని నరేంద్రమోడీల ఆదేశాలను శిరసావహిస్తానని షిండేముందుగానే చెప్పినసంగతి తెలిసిందే. సుదీర్ఘంగాసాగిన ఈ సీఎం వ్యవహారం ఎట్టకేలకు హైకమాండ్ దూతల రంగప్రవేశంతోనే సద్దుమణిగిందని పార్టీనేతలు ప్రకటిస్తున్నారు. ఇక ఐదో తేదీ భారీ ఎత్తున ప్రమాణస్వీకారం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మహాయుతినేతలతోపాటు ప్రధానిమోదీ, హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జగత్‌ప్రకాష్ నడ్డాలు కూడా హాజరవుతారని బిజెపిరాష్ట్రఛీఫ్ చంద్రశేఖర్ భవాంకులే ప్రకటించారు. నాలుగోతేదీ మహాయుతి శాసనసభా పక్షం సమావేశం అయి సీఎం, డిప్యూటీ సీఎంల పేర్లను ఖరారుచేస్తుంది. గవర్నర్‌ను కలిసి చర్చించిన తర్వాత భారీ ఎత్తున ప్రమాణస్వీకారానికి తరలివెళ్లాలని మహాయుతినేతలు నిర్ణయించుకున్నారు.

# అయ్యప్ప భక్తుల బస్సు అగ్నికి ఆహుతి

>> వంట చేస్తుండగా ఆకస్మికంగా మంటలు చెలరేగాయి. మంటల్లో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయ్యప్ప భక్తుల బస్సు అగ్నికి ఆహుతి కావడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అయ్యప్ప భక్తులు నగదు, బట్టలు, లగేజీ కాలిపోయాయి. హైవే రహదారి కావడంతో అక్కడ పోలీసులు అప్రమత్తమై ఫైర్ ఇంజన్ వాహన అధికారులకు సమాచారం అందించారు. తక్షణమే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపు చేశారు. ప్రైవేట్ ట్రావెల్ యాజమాన్యం కంచి నుంచి వేరే బస్సులో అయ్యప్ప భక్తులను స్వగ్రామానికి తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకున్నారు.

# సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు

**అమరావతి, డిసెంబరు 3:** ఎపిసిఐడి విభాగం మాజీ అధిపతి,ఐపిఎస్ అధికారి ఎన్‌సంజయ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్‌గాపనిచేసిన సమయంలో అధికారిక హోదాను అడ్డంపెట్టుకుని కోటి రూపాయలు దుర్వినియోగానికి పాల్పడిటన్లు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తేల్చింది. సౌత్రిక టెక్నాలజీస్ అండ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో కుమ్మక్కయినట్లు నిర్ధారించింది. పనుల్లో పురోగతిలేకుండానే భారీగా చెల్లింపులుచేసారని విజిలెన్స్ నివేదిక ఇచినచంది. సంజయ్ బిడ్‌రిగ్గింగ్, టెండర్లు కట్టబెట్టడంలో పక్షపాతం, విశ్వాసఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. మేరకు తాజాగా రాష్ట్రప్రభుత్వానికి విచారణ నివేదిక ఇచినచంది. సంజయ్‌పైకేంద్ర సివిల్‌సర్వీసుల నియమావళి ప్రకారం చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఫారసుచేసింది. సౌత్రిక టెక్నాలజీస్‌పై క్రిమినల్‌చర్యలు తీసుకోవాలని సిఫారసుచేసింది. ఆ సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని, దుర్వినియోగం చేసిన సొమ్మును రికవరీచేయాలని సూచించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా సంజయ్‌ను సస్పెండ్‌చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సస్పెన్షన్ సమయంలో హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లరాదని ఉత్తర్వుల్లో స్పష్టంచేసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 789632
2nd Prize Rs.7000/- 15133
3rd Prize Rs.3500/-
06633 11874 13968 34051 34713
41936 44856 57694 76407 84421
4th Prize Rs.200/-
2116 2971 3506 5191 6441
6489 6902 9147 9208 9234
5th Prize Rs.100/-
0231 1718 1829 4650 5078
5277 6697 7210 8156 9787
6th Prize Rs.50/-
0013 1156 2468 3861 6120 7591
0056 1185 2552 3941 6319 7605
0305 1311 2561 4076 6328 7951
0330 1498 2621 4270 6339 8056
0337 1582 2672 4317 6439 8080
0360 1614 2681 4437 6480 8400
0405 1682 2899 4465 6490 8515
0478 1734 2907 4813 6512 9218
0797 1801 2979 4907 7115 9447
0941 1975 3094 5021 7159 9486
1004 1993 3165 5106 7202 9521
1021 2128 3313 5183 7238 9825
1024 2143 3368 5544 7255 9877
1035 2286 3462 5599 7380 9946
1041 2309 3472 5942 7524 9971
1054 2344 3524 5978 7547
1120 2404 3628 6094 7552

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 377618
2nd Prize Rs.7000/- 83946
3rd Prize Rs.3500/-
01908 04203 04988 40916 43661
63414 63688 69603 74820 94100
4th Prize Rs.200/-
0256 0305 1677 5631 6393
8164 9048 9174 9593 9836
5th Prize Rs.100/-
0094 0875 2668 4354 4581
4632 5503 7831 8980 9653
6th Prize Rs.50/-
0104 1781 3262 4799 6630 8429
0424 1956 3324 5133 6785 8487
0433 2171 3409 5139 6794 8503
0526 2192 3760 5160 7124 8561
0550 2220 3794 5197 7361 8570
0948 2231 3821 5259 7369 8616
0992 2425 3939 5368 7404 8670
1007 2449 4112 5454 7527 8918
1047 2481 4121 5487 7653 9110
1059 2561 4182 5498 7674 9168
1104 2598 4186 5589 7738 9198
1150 2616 4199 5734 7818 9257
1220 2944 4341 5952 7891 9297
1345 3014 4431 6069 7960 9793
1413 3079 4441 6118 8102 9876
1458 3140 4496 6292 8207
1663 3224 4674 6365 8285

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 886891
2nd Prize Rs.7000/- 97697
3rd Prize Rs.3500/-
21790 35844 40360 41335 63823
68038 74302 93140 94060 95558
4th Prize Rs.200/-
1671 1857 4167 4346 5364
8005 8220 8558 9199 9313
5th Prize Rs.100/-
0260 0285 0620 0640 0926
2978 4153 4691 5392 7371
6th Prize Rs.50/-
0003 1889 3161 4734 5964 8233
0041 2111 3251 4789 5983 8278
0107 2210 3334 4790 6009 8338
0165 2284 3394 4803 6084 8543
0223 2445 3534 4826 6171 8580
0267 2502 3741 4907 6278 8906
0359 2508 3758 4915 6359 9137
0444 2519 3851 5053 6371 9155
0477 2602 3921 5111 6953 9231
0714 2633 3935 5171 7095 9400
0833 2639 4006 5212 7285 9528
0925 2732 4229 5234 7368 9662
0965 2737 4280 5292 7545 9856
1065 2899 4439 5474 7666 9909
1573 3090 4551 5544 7819 9970
1581 3100 4580 5556 7909
1868 3124 4668 5897 8135

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 851360
2nd Prize Rs.7000/- 64739
3rd Prize Rs.3500/-
02437 06283 24559 31719 32963
34103 54270 69472 81544 95265
4th Prize Rs.200/-
0493 1592 1770 2700 3262
3999 4785 6975 9755 9968
5th Prize Rs.100/-
0036 1392 2223 4011 4318
5232 6495 6601 6784 6961
6th Prize Rs.50/-
0033 1170 2640 4354 7117 9380
0065 1247 2743 4401 7237 9399
0074 1357 2749 4435 7330 9459
0116 1497 2893 4638 7573 9465
0325 1514 3019 4835 7781 9479
0357 1614 3146 4930 7784 9485
0371 1707 3367 5262 7800 9509
0601 1714 3381 5346 7902 9610
0610 1745 3543 5534 7919 9729
0742 1803 3665 5757 7933 9803
0752 1900 3721 6002 7934 9852
0797 1992 3879 6398 8086 9880
0897 1995 3968 6475 8163 9903
0963 2005 4075 6488 8201 9920
1027 2142 4099 6671 8213 9977
1082 2217 4176 6837 8347
1115 2303 4313 6888 8698

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 442700
2nd Prize Rs.7000/- 34421
3rd Prize Rs.3500/-
04278 32432 57089 64303 66775
69500 75626 79214 85409 87321
4th Prize Rs.200/-
0544 1495 3210 3685 4753
4916 8247 9074 9142 9521
5th Prize Rs.100/-
0126 0421 0724 0865 1265
4071 4777 5462 6875 7774
6th Prize Rs.50/-
0006 1501 3112 4608 6514 8167
0031 1531 3571 4612 6584 8345
0118 1648 3641 4718 6615 8350
0174 1716 3662 4952 6798 8565
0253 2123 3721 4986 6930 8638
0272 2162 3784 5168 6956 8989
0451 2194 3791 5224 6959 9044
0533 2204 3799 5295 7008 9090
0645 2296 3847 5341 7071 9188
0762 2316 3892 5592 7072 9305
0790 2428 3898 5635 7144 9543
0816 2446 3963 5693 7175 9673
0950 2455 3967 5716 7886 9799
0961 2801 4089 6187 7931 9865
1359 2976 4321 6333 7933 9888
1445 2994 4415 6435 8133
1463 3054 4551 6507 8145

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 771324
2nd Prize Rs.7000/- 41253
3rd Prize Rs.3500/-
03698 05063 17346 23517 27772
59936 60785 63435 77331 93954
4th Prize Rs.200/-
1151 2080 2523 2541 2984
3080 3964 4532 5684 9208
5th Prize Rs.100/-
0771 0850 0859 2379 2699
3103 5831 7180 8776 8858
6th Prize Rs.50/-
0003 1821 3693 4771 6993 8874
0058 1839 3751 5040 7130 8879
0083 1921 3759 5222 7167 9165
0182 1958 3804 5237 7183 9292
0198 2204 3830 5264 7389 9308
0250 2351 3869 5435 7485 9505
0433 2365 3877 5604 7821 9591
0580 2390 3953 5635 8240 9632
0588 2573 4021 5678 8270 9666
0670 2646 4137 6064 8330 9702
0724 2660 4209 6081 8380 9703
0769 3174 4256 6286 8595 9713
0823 3228 4377 6352 8599 9838
0966 3363 4498 6375 8603 9926
1468 3392 4513 6500 8654 9973
1816 3407 4570 6573 8791
1820 3636 4767 6676 8828

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 286755
2nd Prize Rs.7000/- 79099
3rd Prize Rs.3500/-
06794 25238 40068 54482 55773
61765 76280 81845 82787 90562
4th Prize Rs.200/-
0689 1524 2078 2161 3299
4343 7217 7512 7549 7697
5th Prize Rs.100/-
1514 1663 2530 2760 3301
4507 5359 5675 5744 7758
6th Prize Rs.50/-
0191 2302 4107 5889 7474 8899
0328 2336 4226 6301 7556 9002
0509 2338 4633 6396 7760 9056
0572 2797 4702 6451 7819 9071
0847 3027 4733 6553 7969 9181
1019 3029 4735 6578 8017 9203
1030 3358 4922 6634 8052 9236
1094 3438 5197 6680 8106 9283
1327 3517 5416 6966 8185 9311
1371 3543 5512 6976 8213 9339
1659 3688 5611 6992 8216 9347
1704 3693 5618 7068 8266 9595
1822 3761 5644 7123 8448 9597
1883 3815 5700 7221 8482 9773
1893 3913 5707 7255 8727 9846
2014 3943 5839 7290 8752
2097 4005 5882 7463 8783

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 125112
2nd Prize Rs.7000/- 97855
3rd Prize Rs.3500/-
06013 12335 24988 31552 32791
51346 82561 86099 96431 98790
4th Prize Rs.200/-
0490 0569 1831 2253 2902
6332 8457 8654 9648 9882
5th Prize Rs.100/-
1536 1739 1748 3081 5128
5305 6154 6379 8366 8940
6th Prize Rs.50/-
0032 1443 3788 4955 6366 7888
0322 1480 3793 4969 6434 7909
0325 1735 3909 4985 6443 8163
0432 1838 4032 5137 6463 8185
0468 2115 4082 5149 6591 8201
0528 2171 4291 5202 6758 8374
0603 2316 4309 5240 6829 8413
0656 2567 4360 5281 6838 8796
0703 2695 4366 5302 6919 8880
0759 2857 4407 5322 6938 9242
0961 3123 4467 5417 6944 9555
0984 3189 4548 5490 7014 9631
1070 3359 4633 5537 7412 9686
1165 3372 4636 5933 7418 9712
1193 3493 4804 6005 7491 9729
1245 3544 4905 6010 7664
1281 3622 4910 6202 7750

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 349635
2nd Prize Rs.7000/- 29439
3rd Prize Rs.3500/-
21252 29285 30852 38557 42618
47321 61374 74724 82427 97229
4th Prize Rs.200/-
1225 1295 1536 2737 3400
3440 5360 5429 8377 9582
5th Prize Rs.100/-
1472 1719 1729 2372 3443
4304 5268 6154 7140 9986
6th Prize Rs.50/-
0406 2079 3909 5748 7253 9016
0435 2232 3943 5753 7294 9018
0490 2291 4141 5766 7837 9153
0724 2437 4148 5901 7896 9280
1031 2440 4251 6012 7946 9386
1096 2459 4293 6142 7982 9458
1200 2500 4409 6332 8026 9469
1247 2537 4547 6373 8101 9485
1352 2666 5015 6677 8368 9548
1639 2667 5199 6693 8410 9556
1642 2746 5451 6935 8439 9655
1723 2747 5490 7039 8731 9695
1801 2830 5498 7079 8814 9922
1922 2915 5533 7080 8881 9925
1938 2925 5598 7087 8933 9926
2020 3157 5612 7206 8958
2053 3517 5654 7246 8973

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 532928
2nd Prize Rs.7000/- 62992
3rd Prize Rs.3500/-
08656 18150 26407 31744 35278
56307 69741 89940 90016 91358
4th Prize Rs.200/-
0711 1355 1588 3702 5936
7240 7970 8425 9514 9790
5th Prize Rs.100/-
3137 4125 5671 5828 6144
7022 7449 8029 8830 9298
6th Prize Rs.50/-
0075 1677 3284 5205 6927 8618
0319 1686 3365 5400 7124 8943
0348 1698 3457 5827 7165 9016
0404 1983 3463 5955 7500 9092
0571 2099 3514 6002 7527 9106
0589 2379 3575 6218 7708 9117
0784 2494 3597 6286 7915 9498
0802 2563 4094 6287 7988 9532
0960 2651 4251 6384 8071 9561
0975 2780 4338 6546 8133 9678
0990 2815 4460 6617 8194 9701
1022 2834 4498 6656 8230 9727
1241 2874 4780 6690 8285 9820
1335 3080 4898 6765 8301 9858
1438 3123 5092 6796 8415 9968
1439 3181 5110 6887 8448
1530 3224 5153 6915 8524

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 735532
2nd Prize Rs.7000/- 68200
3rd Prize Rs.3500/-
13603 24565 35320 46340 57665
68637 79909 81327 81941 92433
4th Prize Rs.200/-
2519 4323 5140 5736 5939
7842 7875 8022 9309 9453
5th Prize Rs.100/-
0950 1762 2046 2653 2757
3722 3776 5348 6132 7020
6th Prize Rs.50/-
0093 1558 3574 5593 7092 8057
0101 1635 3645 5627 7137 8156
0136 1669 3758 5738 7141 8317
0148 1709 3964 5769 7241 8424
0196 1836 3971 5925 7284 8651
0379 1915 4073 6119 7297 8779
0408 2131 4078 6252 7304 8826
0433 2150 4103 6268 7312 8899
0694 2191 4108 6366 7327 8922
0719 2448 4521 6493 7364 9040
0807 2514 4771 6510 7427 9117
0822 2574 4792 6577 7470 9139
1012 2778 4819 6663 7487 9212
1026 3203 5058 6783 7685 9442
1047 3308 5127 6852 7697 9666
1325 3344 5360 6906 7784
1547 3394 5466 7061 7923

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 523241
2nd Prize Rs.7000/- 56976
3rd Prize Rs.3500/-
12703 23550 34508 45172 56372
67464 67938 78936 89820 91439
4th Prize Rs.200/-
0433 0935 3205 3266 3851
4334 4560 5703 8092 9016
5th Prize Rs.100/-
1418 5090 5446 5681 6175
7240 7450 8152 8608 9479
6th Prize Rs.50/-
0245 2107 3151 4916 6866 8641
0267 2119 3336 5025 7062 8867
0344 2151 3380 5028 7192 9054
0402 2261 3561 5052 7196 9115
0584 2306 3682 5194 7199 9204
0681 2376 3776 5213 7247 9206
0690 2673 3956 5394 7321 9216
0702 2675 3962 5454 7397 9301
0849 2740 4050 5645 7457 9372
0934 2772 4265 5649 7870 9394
1058 2897 4272 5774 7900 9480
1180 2899 4387 5775 8098 9566
1297 2926 4399 5984 8215 9676
1677 2963 4518 6006 8277 9712
1901 2968 4752 6614 8295 9746
1988 3107 4824 6734 8406
2085 3128 4897 6768 8548

# గురుకుల టీచర్లకు నష్టం రానివ్వం

>> అవసరం లేదన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలోని మంచి ప్రభుత్వం అన్నారు.నిస్సందేహంగా అందరికి మంచి జరుగుతుందన్నారు.ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, గెస్ట్ లెక్చరర్లు మంగళవారం డిప్యూటీ పవన్ క్యాంపు కార్యాలయం వద్ద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గారిని కలిసి తమ సమస్యలు చెప్పుకొన్నారు. గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తమను కాంట్రాక్టు లెక్చరర్లుగా మార్పు చేసి 2022 పీఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించాలని కోరారు. శాంక్షన్డ్ పోస్టుల్లోనే తాము సంవత్సరాల తరబడి పని చేస్తున్నామని, అతి తక్కువ జీతాలతో ఇస్తూ తమ శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య పట్ల పవన్ కళ్యాణ్ గారు సానుకూలంగా స్పందించారు. పూర్తి పరిశీలన నిమిత్తం సంఘం నాయకులను పవన్ కళ్యాణ్ పత్యేకంగా పిలిచి మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరిగా తమ ప్రభుత్వం వాగ్దానాలు చేసి, కార్యచరణ లేకుండా వ్యవహరించదన్నారు.తమ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తోందన్నారు.ఉద్యోగ,ఉపాధి రంగాల్లో నిరుద్యోగ యువతకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.వారందరికి ఉపాధి కల్పిస్తుందన్నారు.అనంతరం ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, గెస్ట్ లెక్చరర్లు మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తమ డిమాండ్‌ల పరిస్కారంపై ఆశాజనకంగా స్పందించారని తెలిపారు.

## పుష్ప2 టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవాక్తప్రతినిధి:** పుష్ప2 టికెట్ ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు అధికారిక జీవో విడుదల చేసింది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ పుష్ప2: ది రూల్ ఈ చిత్రం డిసెంబరు 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా టికెట్ ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

**షోల వివరాలు ఇవే:** డిసెంబర్ 4న రాత్రి 9.30 గంటల బెనిఫిట్ షోతో పాటు, అర్ధరాత్రి 1 గంట షోకు కూడా ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రాత్రి 9.30 షోకు టికెట్ ధరను రూ.800గా నిర్ణయించారు. ఈ షో చూడాలంటే రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ స్క్రీన్, మల్టీప్లెక్స్ ఏదైనా సరే టిక్కెట్ రేటు రూ.800+బిళీగి చెల్లించాల్సిందే. చిత్రం విడుదలయ్యే రోజు డిసెంబర్ 5న తేదీన 6 షోలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సింగిల్ స్క్రీన్‌లలో లోయర్ క్లాస్ రూ.100, అప్పర్ క్లాస్ రూ.150, మల్టీప్లెక్స్‌లో రూ.200, పెంచారు. డిసెంబర్ 6వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 5 షోలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. డిసెంబరు 17 వరకూ పెంచిన టికెట్ ధరలు అమల్లో ఉంటాయి.

# నేడు అంతరిక్షంలోకి పిఎస్‌ఎల్‌వి సి-59

>> ధించి షార్‌లో మంగళవారం మధ్యాహ్నం 2.38 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. ఇరవై ఐదున్నర గంటల పాటు ఈ కౌంట్ డౌన్ కొనసాగి రాకెట్‌ను ప్రయోగానికి సిద్ధం చేస్తారు. నాలుగు దశల పిఎస్‌ఎల్‌వి రాకెట్ నిర్మాణంలో రెండు, నాలుగవ దశలలో కౌంట్‌డౌన్ సమయాన ఇంధనం నింపుతారు. అదే క్రమంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక పరీక్షలు, పరిశోధనల తర్వాత రాకెట్ ప్రయోగం ఉంటుంది.

**యూరోపియన్ దేశాలకు ఇది ఇస్రో రెండవ ప్రయోగం:** శ్రీహరికోట నుంచి ఇప్పటికి ఎన్నో దేశాలకు చెందిన ఉపగ్రహాలను మన పిఎస్‌ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించిన శాస్త్రవేత్తలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి సంబంధించి రెండవసారి మన అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తున్నారు. ప్రోబా3గా పిలిచే ఈ ప్రాజెక్టులో రెండు ఉపగ్రహాలను అమర్చారు. అందులోను అవి అత్యంత కీలకమైనవి. ఏకంగా సూర్య పరిశోధనల కోసం సూర్యుని బాహ్య వలయానికి దగ్గరలో ఈ ఉపగ్రహాలను పంపించడం లక్ష్యంగా చేసుకున్నారు. సూర్య గ్రహణాలపై పరిశోధనలు ఇందులో కీలకంగా ఉంటున్నాయి. సూర్యుడి చెంత కృత్రిమ సూర్యగ్రహణం ఏర్పాటు చేసుకొని పరిశోధనలు చేయడం ఈ రెండు ఉపగ్రహాల లక్ష్యం. ఇందులో ఒక్కొక్క దానిలో ఐదు శక్తివంతమైన ఉపకరణాలు అమర్చి ఉన్నారు. కరోనా గ్రాఫ్ స్పేస్ క్రాఫ్ట్ బరువు 310 కిలోలు కాగా, ఆక్యుటర్ స్పేస్ క్రాఫ్ట్ బరువు 240 కిలోలుగా ఉంది. మొత్తం 550 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను అంతరిక్షంలోని సుదూర కక్ష్యకు చేర్చాల్సి ఉన్నందున పిఎస్‌ఎల్‌వి సి-59 రాకెట్‌ను ఆరు స్ట్రాపాన్ బూస్టర్లతో నిర్మించారు. ఒక్కొక్కటి 139 టన్నుల బరువు ఉన్న ఈ స్ట్రాపాన్ బూస్టర్లతో పాటు 1, 3వ దశలోను ఘన ఇంధనంతో నింపారు. ఇస్రో తన గఘన విజయాలలో అత్యంత నమ్మకమైన రాకెట్‌గా పిఎస్‌ఎల్‌వి పేర్కొంటుంది. ఇప్పటికి ఈ సిరీస్‌లో 60 ప్రయోగాలు జరగ్గా వాటిలో కేవలం రెండు మాత్రమే విఫలమయ్యాయి. ఒకటి పాక్షికంగా విజయం సాధించింది. మొత్తం 57 ప్రయోగాలు పూర్తిస్థాయిలో విజయం సాధించిన కారణంగా ఎంతో విశ్వాసంతో ఇతర దేశాల శాస్త్రవేత్తలు ఈసా వంటి అంతరిక్ష సంస్థలు మన పిఎస్‌ఎల్‌విలపై ఆధారపడ్డాయి. పిఎస్‌ఎల్‌వి ఎక్స్ఎల్ తరహాలో రూపొందించిన ఈ రాకెట్ ప్రయోగానికి షార్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే షార్‌ను చేరుకొని ఈసా శాస్త్రవేత్తలు, ఇస్రో సీనియర్ శాస్త్రవేత్తలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## సిసి కెమెరాలు పని చేయవా?

>>ఏర్పాటు చేశామన్నారు. ధర్మాసనం స్పందిస్తూ ఏర్పాటు చేసిన వాటిలో ఎన్ని పనిచేస్తున్నాయి, పనిచేయని వాటిని సరిచేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 04-12-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
తదియ మ.1.11
పూర్వాషాఢ సా.5.14
వర్జ్యం : రా.1.18-2.55
దు.ఉ.11.43-12.28
శుభసమయం : ఉ.9.30-10.10,
సా.5.30-6.20
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కార్యాలయంలో నూతన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు. రాజకీయరంగాల వారికి అనుకూలం.

**వృషభం :** తరతమ భేదం లేకుండా నలుగురిని కలుపుకొని కార్యక్రమాలను జయప్రదం చేస్తారు.

**మిథునం:** ప్రత్యర్థుల వ్యూహాలను ప్రతి వ్యూహాలను అమలు పరుస్తారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం వుంటుంది.

**కర్కాటకం :** లీజులు పొడిగింప బడతాయి. ఎడ్డెమంటే తెడ్డెమనే వారి వలన చికాకులు ఏర్పడతాయి.

**సింహం:** విద్యాసంబంధమైన లోన్లు లభిస్తాయి. దీర్ఘాలోచనలు చోటు చేసుకుంటాయి.

**కన్య :** రాయబారాలు, మధ్యవర్తిత్వాలు, పంచాయితీలు సాగిస్తారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**తుల :** ఎదుటివారికి వాగ్దానం చేసేటప్పుడు మీ పరిమితులను పరిగణనలోనికి తీసుకోండి.

**వృశ్చికం:**నూతన పరిచయాలు పెరుగుతాయి. ఇతరుల నుండి సహాయం అందుకుంటారు.

**ధనుస్సు:** కోర్టు కేసుల నుండి బయట పడతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** అవకాశాలు కలిసి వస్తాయి. కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** చాకచక్యంగా వ్యవహరించి క్లిష్టమైన పనులు సైతం పూర్తిచేస్తారు. శుభవార్తలు అందుకొంటారు.

**మీనం :** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరింపబడతాయి. నూతన పరిచయాలు ఏర్పడుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కర్నూలు  fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-12-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 306 పేజీలు: 10+4 వెల: 6.50

బందీలను విడిచి పెట్టండి.. లేదంటే నరకమే: ట్రంప్ 5లో

తాజ్‌మహల్‌కు పేల్చివేత బెదిరింపు

# ఇక వడివడిగా 'జల్‌జీవన్ మిషన్'

## ప్రాజెక్టు అమలులో జాప్యంపై సిఎం చంద్రబాబు ఆగ్రహం

కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం

సమీకృత పర్యాటకపాలసీ, టెక్స్‌టైల్స్ పాలసీకి పచ్చజెండా

10 అంశాలపై సమావేశంలో కీలకంగా చర్చ

క్రీడా విధానంలోను మార్పులకు ఆమోదం

అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సిఎం ఆదేశం



మంగళవారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** జలజీవన్ మిషన్ సక్రమ వినియోగంలో జాప్యంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినెట్ సమావేశంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జల్ జీవన్ మిషన్ డీపీఆర్‌ల స్థాయి దాటి ఎందుకు ముందుకెళ్లట్లేదని అధికారులను సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ప్రతీ ఒక్కరికీ తాగునీరు అందించే ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవట్లేదని ఢిల్లీ లోనూ చెబుతున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. బ్యూరోక్రసీ ఆలస్యం కావడం వల్లే మంచి పథకం సద్వినియోగం కావట్లేదని ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తే జలజీవన్ పథకం అద్భుత ఫలితాలు ఇస్తుందని మంత్రి నారా లోకేష్ వివరించారు. ఏపీ కేబి నెట్ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కీలకంగా చర్చించారు జల వనరులశాఖలో జీవో 62 అమలుపై కేబినెట్‌లో చర్చించగా, గిరిజన ప్రాంతాల్లో ప్రధాన మంత్రి అవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు ఆమోదం తెలిపింది. గత ఐదేళ్లలో అసలు నిర్మించని గృహాలను రద్దుచేసే అంశంపైనా మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమీకృత పర్యాటక పాలసీ 2024-29కి కేబినెట్ ఆమోదం తెలియజేసింది. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో మార్పు చేర్పులపై చర్చించడంతోపాటు ఆయుర్వేద, హోమియోపతి మెడికల్ ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకులో ఆమోదం తెలిపారు. డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహించేందుకు ప్రతిపాదనపైనా >>2

# సిసి కెమెరాలు పని చేయవా?

## ఏచర్యలు తీసుకున్నారు?

డిజిపిని ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ డిసెంబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని పోలీసు స్టేషన్లు, కారాగారాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎన్ని పనిచేస్తున్నాయి, పనిచేయని వాటిని సరిచేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని డీజీపీ, జైళ్లశాఖ డీజీలను హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందన్‌రావు, జస్టిస్ కె.మహేశ్వరరరావుతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఠాణాలు, జైళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి అని, ఈ వ్యవహారంలో పురోగతి లేదంటూ న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేశారు. సోమవారం జరిగిన విచారణలో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది విష్ణుతేజ వాదనలు వినిపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 1001 ఠాణాల్లో 10వేలు, 81జైళ్లలో 1752 సీసీ కెమెరాలు >>2



# నేడు అంతరిక్షంలోకి పిఎస్ఎల్‌వి సి-59

## ప్రయోగానికి సిద్ధమైన శ్రీహరికోట సతీష్ ధావన్ కేంద్రం

యూరోపియన్ స్పేస్ ఏజన్సీ ఉపగ్రహాలు నింగికి

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 3 ప్రభాతవార్త** అంతరిక్షంలోకి నేడు మరో అద్భుత రాకెట్ ప్రయోగం జరగనుంది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 61వ రాకెట్‌ను ఇస్రో ప్రయోగిస్తోంది. ఇన్ని పిఎస్ఎల్‌విలు ప్రయోగించినప్పటికీ ఎప్పటికప్పుడు ప్రత్యేకత ఉండటమే వీటి లక్ష్యం. ప్రస్తుతం వాణిజ్య ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ప్రయోగిస్తున్నారు. పిఎస్ఎల్‌వి సి-59 శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి బుధవారంసాయంత్రం 4 గంటల8నిమిషాలకు రాకెట్ ప్రయోగం జరుపుతున్నారు. ఇందుకు సంబం >>2



# 'మహా' నేతలు ఆ ముగ్గురే!

## సిఎంగా ఫడ్నవిస్, డిప్యూటీలుగా షిండే, అజిత్

ఆజాద్ మైదానంలో రేపే ప్రమాణం

**ముంబయి,డిసెంబరు 3:** కొత్తప్రభుత్వం ఏర్పాటుకు తొమ్మిదిరోజులపైగాజరిగిన జాప్యం ఎట్టకేలకు సద్దుమణిగింది. అధిష్టానం పంపించిన దూతలు రాయబేరాలు ఫలించాయి. గుజరాత్‌మాజీ సీఎం విజయ్ రూపాని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లు నేతలతో వేరువేరుగా చర్చించిన మీదట ముఖ్యమంత్రిగా ఫడ్నవిస్, డిప్యూటి సీఎంలుగా అజిత్‌పవార్,ఏక్‌నాథ్‌షిండేలను సిఫారసుచేస్తూ హైకమాండ్‌కు లేఖలు పంపించారని నేతలుచెపుతున్నారు. ఇక కేబినెట్‌ఫోర్టుఫోలియోలపైనా మహాయుతి నేతలకు కేంద్రంనుంచి వచ్చిన దూ తలు దిశానిర్దేశం చేసారని తెలుస్తోంది. >>2



# అయ్యప్ప భక్తుల బస్సు అగ్నికి ఆహుతి

## డ్రైవర్ అప్రమత్తతతో సురక్షితంగా భక్తులు

**రేగిడి (శ్రీకాకుళం జిల్లా), డిసెంబరు 3 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా రేగిడి మండలం మజ్జిరాయుడుపేట, దేవుదల గ్రామాల నుంచి శబరిమలైకు ప్రైవేట్ ట్రావెల్‌లో వెళ్లిన అయ్యప్ప భక్తుల బస్సు తమిళనాడు సమీపంలో కంచి వద్ద మంగళవారం అగ్నికి ఆహుతి అయ్యింది. మజ్జిరాయుడుపేట గ్రామం నుంచి 41 మంది అయ్యప్ప భక్తులతో నవంబర్ 25న శబరిమలైకి వెళ్లిన ప్రైవేట్ ఏసీ బస్సు శబరిమలై దర్శనం అనంతరం తిరిగి వస్తుండగా కంచి సమీపంలో భోజనంకు బస్సు ఆపి,బస్సు ప్రక్కన వంట చేస్తున్న అయ్యప్ప భక్తులు >>2

# గురుకుల టీచర్లకు నష్టం రానివ్వం

## ఔట్‌సోర్సింగ్ అధ్యాపక సిబ్బందిని కాంట్రాక్టు లెక్చరర్లుగా మార్చే యోచన

2022 పిఆర్‌సి ప్రకారం జీతాలివ్వాలని డిమాండ్ చేసిన గురుకుల సిబ్బంది

సానుకూలంగా పరిశీలిస్తామని డి.సిఎం పవన్ హామీ

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గురుకులాల్లో బోధన సిబ్బందికి అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే దిశలో చర్యలు తీసుకుంటున్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉద్యోగ భద్రతను కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కారణాలు లేకుండా ఒప్పంద ఔట్ సోర్సింగ్ అధ్యాపక సిబ్బందిని తొలిగించడం జరుగదన్నారు. ఈవిషయంలో అపోహాలు >>2



మంగళవారం గురుకులాల ఔట్‌సోర్సింగ్ అధ్యాపకుల సమస్యలు వింటున్న పవన్ కల్యాణ్


# యుద్ధప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన సాగునీటి వనరుల, ఇతర అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్షను నిర్వహించారు. పోలవరం, ఇతర ప్రాజెక్టులు, నదుల అనుసంధానం, వాటర్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు సుదీర్ఘ సమీక్షను నిర్వహించారు సీఎం చంద్రబాబు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు. అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్‌ను విడుదల చేస్తారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ, ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారు. దీనిపై 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ 5నెలల్లోనే రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి స్థాయి అవగాహనతో షెడ్యూల్ రిలీజ్ చేసే స్థాయికి చేరుకోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఒక్కొక్క సాంకేతిక సమస్యలను అధిగమిస్తామని, ఇప్పటికే ప్రాజెక్టుల డిజైన్లకు సూత్రప్రాయంగా అనుమతులు లభించాయన్నారు. పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందన్నారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి చత్తీస్‌ఘడ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రకు అందిస్తామన్నారు. **హంద్రీనీవా:**హంద్రీనీవా ప్రాజెక్టు రాయలసీమకు లైఫ్‌లైన్ వంటిదన్నారు. అటువంటి ప్రాజెక్టు గత ప్రభుత్వం >>2

పోలవరం, నదుల అనుసంధానం, జలవిధానంపై సిఎం చంద్రబాబు సమీక్ష

రెండోవారంలో పోలవరం సందర్శించనున్న సిఎం

హంద్రీనీవా పనులకు ఈ నెలలోనే టెండర్లు



# పిడిఎస్ బియ్యంపై మళ్లీ డిసిప్లినరీ కమిటీ

## ఐదు ప్రభుత్వశాఖలతో ఏర్పాటు

కాకినాడ పోర్టులోని ఓ నౌకలో అక్రమ బియ్యాన్ని గుర్తించిన అధికారులు

తనిఖీల కోసం రెవెన్యూ, పోలీసు, కస్టమ్స్ సివిల్ సప్లయ్, పోర్టు అధికారులతో కమిటీ



మీడియాతో మాట్లాడుతూన్న కలెక్టర్ షణ్మోహన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో 3 డిసెంబరు, ప్రభాతవార్త:** పౌరసరఫరాల శాఖ ద్వారా పేదలకు అందిస్తూన్న ఉచిత బియ్యం అక్రమంగా విదేశాలకు తరలిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనిఖీల్లో పట్టుబడిన సందర్భంగా కాకినాడ యాంకరేజ్ పోర్టులో సమగ్రంగా తనిఖీలు చేసేందుకు ఐదు ప్రభుత్వ శాఖల అదికారులతో మళ్లీ డిసిప్లనరీ కమిటీ ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. మంగళవారం మద్యాహ్నం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు, రీసైక్లింగ్ నిరోదానికి చేపట్టిన కార్యక్రమాలు వివరించారు. గత నెల 27వ తేదీన అర్డీవో కలిసి కాకినాడ పోర్టులో స్టెల్లా ఎల్ నౌకలో జరిపిన తనిఖీలో పీడిఎస్ బియ్యం గుర్తించామని అన్నారు. ఈ బియ్యం గతంలో సీజ్ చేసిన బ్యాంక్ గ్యారంటీపై రిలీజ్ చేసిన బియ్యమా లేక పీడిఎస్ నుండీ తరలించిన బియ్యమా అనేది నిర్దారిస్తామని అన్నారు. ఈ తనిఖీల నిమిత్తం రెవెన్యూ, పోలీస్, కష్టమ్స్, పౌరసరఫరాలు, పోర్టు అదికారులతో కూడిన కమిటీ ఏర్పాటు చేసామని అన్నారు. ఈ కమిటీకి స్టెల్లా ఎల్ నౌకలో ఉన్న బియ్యం తనిఖీ చేసి నివేదిక సమర్పిస్తూందని అన్నారు. నౌకలోకి తరలించిన ఎగుమతి దారులు ఎవరు అనేదానిపై కూడా కమిటీ కూలంకుషంగా తనిఖీలు ఉంటాయని అన్నారు. బ్యాంక్ గ్యారెంటీ ఉన్నా కూడా అ ఎగుమతులపై లీగల్ నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ప్రస్తుతం స్టెల్లా నౌక పోర్టు అదీనంలో ఉందని కమిటీ నివేదిక అదారంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. >>2



# సిఐడి మాజీ చీఫ్ సంజయ్‌పై సస్పెన్షన్ వేటు 2లో

# సిఆర్‌డిఎ పరిధిలో ప్రవాసాంధ్రులకు రాయితీలు

## ఆస్తుల కొనుగోలులో వారికి పూర్తి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వెల్లడి

ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

**విజయవాడ డిసెంబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఆర్డీఏ పరిధిలో ఆస్తుల కొనుగోలుకు ముందుకొచ్చే ప్రవాసాంధ్రులకు రాష్ట్ర ప్రభుత్వం పలు రాయితీలు కల్పిస్తుంది. ఆస్తుల కొనుగోలులో ఎలాంటి అసౌకర్యం లేకుండా న్యాయ సలహాల దగ్గర నుంచి రిజిస్ట్రేషన్ వరకు ప్రభుత్వం వెన్నంటి ఉండి సహకారాన్ని అందించనుంది.

స్థలాల పరిశీలన దగ్గర నుంచి రిజిస్ట్రేషన్ల వరకు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి న అవసరంలేకుండా రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో సీఆర్డీఏ పరిధిలో ప్రత్యేకంగా ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల కారణంగా ఎన్నారైల నుంచి మంచి స్పందన కనిపిస్తోందని సీఆర్డీఏ పరిధిలో ఆస్తులు కొనేందుకు ఎన్నారైలు ముందుకువస్తారని ప్రభుత్వం భావిస్తోంది .

ఇలా వచ్చే వారికి ఆస్తుల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులూ ఉండకుండా చూడాలని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు సీఆర్డీఏ పరిధిలో నిత్యం 24 గంటలూ పనిచేసేలా ప్రాపర్టీ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

ఇందులో రిజిస్ట్రేషన్ శాఖతో పాటు రెవెన్యూ , మున్సిపల్ , పంచాయతీరాజ్ శాఖలు పాలుపంచుకుంటాయి. వర్చువల్‌గా స్థలాలను పరిశీలించే అవకాశాన్ని కల్పిస్తారు. టైటిల్ వెరిఫికేషన్ , సర్వే, డాక్యుమెంట్ రైటింగ్, స్టాంపింగ్ ఇతర సౌకర్యాలను ప్రాపర్టీ ఫెసిలిటేషన్ కేంద్రంలో కల్పించనున్నారు. ఏపీ ఎన్నార్టీ సహకారంతో ఈ సెంటర్ నిర్వహిస్తారు. ఆస్తుల క్రయ, విక్రయాల కోసం రాష్ట్రానికి వచ్చే ఎన్నారైలకు రిజిస్ట్రేషన్ పరంగా ఆధార్ కార్డు విషయంలో ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. విదేశాల నుంచి వచ్చే వారి పాసుపోర్టు ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరిగేందుకు వీలుగా ఇప్పుడు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వానికి చెందిన నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ సహకారంతో పాస్‌పోర్టులోని వివరాలు ధ్రువీకరించుకుంటారు.

ఇందుకు సంబంధించిన సౌకర్యాన్ని సౌకర్యాన్ని కార్డు-2.0లో కల్పిస్తున్నారు.

వార్త

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.

న-జేన్ పోర్టర్

# మద్యాన్ని మట్టుపెట్టలేమా?

మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ఎన్ని లక్షల కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికిపోతున్నాయో పాలకులకు తెలియందికాదు. అయినా పాలకులు ఈ వ్యాపారాన్ని వదిలిపెట్టలేకపోతున్నారు. మరొకపక్క ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రచారంచేసుకుంటున్నారు. ఇంకొక పక్క మద్యాదాయమే మహాప్రసాదంగా భావించే దురదృష్టపు రోజులు కొనసాగుతున్నాయి. దేశంలో పెరుగుతున్న నేరాలకు, ఘోరాలకు ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు మద్యమే ఈ ప్రధాన కారణాల్లో ఒకటనేది కాదనలేని వాస్తవం. మానవ జాతిని పట్టిపీడిస్తున్న ఈ రక్కసిని పారద్రోలేందుకు గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. మహాత్ముడు జాతికి అందించిన అమృత సందేశం ఈ మహమ్మారిని కూకటివేళ్లతో పెకిలించివేయాలనేది. ఒకపక్క లక్షలాది కోట్లరూపాయలు ప్రజాసంక్షేమం, అభ్యున్నతి, ఆరోగ్యం కోసం నీళ్లలా ఖర్చుపెడుతూ మరొక పక్క మద్యం సేవించి ఆరోగ్యం పాడయ్యేవిధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే ఎవరిని నిందించాలి. ఇదంతా ఒక ఎత్తైతే మద్యం మత్తులో జరుగుతున్న నేరాలు, ఘోరాలు అన్నీఇన్నీకావు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు తదితర నేరాల్లో నిందితుల్లో తొంభైశాతంపైగా మద్యం మత్తులో ఉన్నవారే. ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో కానీ, ఆ తర్వాత హైదరాబాద్ శివారులో జరిగిన దిశ హత్యాచారం కేసులో కానీ నిందితులు మత్తులో తూలుతున్నవారే. మద్యం మత్తులో కన్నుమిన్నుకానక తల్లి పైనే అఘాయిత్యానికి పాల్పడుతున్న తనయుడు, అలాగే కుమార్తెలపై లైంగిక దాడికి ఒడిగడుతున్న తండ్రులు ఇలాంటి కిరాతక చర్యలకు ఒడిగడుతున్నారే విషయం ఎన్నోసార్లు బయటపడింది. న్యాయస్థానాలు కూడా శిక్షలు వేశాయి. ఇదంతా ఒక ఎత్తైతే ప్రమాదాలవిషయం చెప్పక్కర్లేదు. దేశవ్యాప్తంగా కానీ, ఇటు రాష్ట్రాల్లో కానీ జరుగుతున్న ప్రమాదాల్లో అధికశాతం మద్యం మత్తుకు సంబంధించినవే. మద్యంమత్తులో వాహనాలు నడుపుతూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలి తీసుకుంటున్నారు. తాజాగా హైదరాబాద్ నగరంలో మద్యంమత్తులో ఒక యువకుడు కారు నడుపుతూ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో భార్యాభర్తలు ఇద్దరు మృతిచెందారు. వికారాబాద్ జిల్లా దోమమండలం మోత్కూర్‌కు చెందిన ప్రణిత్ అనే యువకుడు హైదరాబాద్‌లో ఉంటున్న స్నేహితులను కలిసేందుకు శనివారం అర్ధరాత్రి పూర్తి మైకంలో కారు నడుపుతూ ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. స్థానిక ప్రజలు పట్టుకొని చితకకొట్టారు. వారి నుంచి ఎలాగో తప్పించుకొని అతివేగంగా వస్తూ మరొక ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టినట్లు పోలీసులు చెప్పారు. ఆ ద్విచక్ర వాహనంపై తమ ఇద్దరి పిల్లలకు ఆహారాన్ని తీసుకువచ్చేందుకు వెళ్తున్న దినేష్, మోనతాకూర్ దంపతులు మరణించారు. ఆహారం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరు పిల్లలు అనాధలైపోయారు. ప్రణిత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని శ్వాస పరీక్షలు నిర్వహించగా పూర్తి మైకంలో ఉన్నట్లు చెప్తున్నారు. ఏదిఏమైనా ఆ ఇద్దరు పిల్లలు అనాధలుగా మారిపోయారు. మద్యం మత్తులోవాహనాలు నడుపు తూ అన్నెంపున్నెం ఎరుగని అమాయకులను బలి తీసు కుంటున్నారు. లక్షలాది కుటుంబాల్లో చిచ్చుపెడుతున్నారు. హైదరాబాద్ నగరంలో చూసినా యువతమద్యం మత్తులో తూలుతూ మితిమీరిన వేగంతో ఎంతమందిని పొట్టనపెట్టుకున్నారో, ఎన్ని కుటుంబాల్లో చిచ్చుపెట్టారో చెప్పక్కర్లేదు. ఆ కుటుంబాలు దుఃఖ సాగరం నుంచి యేళ్ల తరబడి కోలుకోలేకపోతున్నారు. ఎవరు ఎన్ని సంతాపాలు జరిపినా, ఓదార్పు మాటలు చెప్పినాపోయిన ప్రాణాలు తిరిగి రావు. ఆ మధ్య హైదరాబాద్‌లో పనితో అలసిపోయి రోడ్డుపక్కనే ఉన్న చిన్న షాపులో నిద్రిస్తున్న యువకుడిని తాగిన మత్తులో కారునడిపి పొట్టన పెట్టుకున్నాడు మరొక యువకుడు. భర్తను కోల్పోయిన ఆ ఇల్లాలి దుఃఖంమాటల్లో తీర్చగలమా? అంతకుముందు ఒకసారి ఇంటిముందు కూర్చొని సరదాగా ముచ్చటించుకుంటున్న కుటుంబంపై మద్యం మత్తులో ఒక వాహనం దూసుకువెళ్లి నలుగురి మరణానికి కారణమైంది. ఇకఎన్ని లక్షల మంది అనారోగ్యం పాలవుతున్నారో పాలకులకు తెలియందికాదు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పారద్రోలేందుకు పాలకులకు మనసు ఒప్పుకోకపోవడం దురదృష్టకరం. మద్యపాన నిషేధం అమలులో ఆచరణలో ఎన్నో కష్టాలున్నాయని, ప్రధానంగా పొరుగునున్న రాష్ట్రాల్లో నిషేధించకుండా తెలుగు రాష్ట్రాల్లో నిషేధిస్తే ఆశించిన ప్రయోజనం నెరవేరదనేది ఒక వాదన. అక్కడి నుంచి మద్యం వ్యాపారులు నిషేధించిన రాష్ట్రానికి మద్యాన్ని తరలించవచ్చు. కానీ ఇది ఎక్కడో ఒక దగ్గర మొదలు కావాలి. ఇప్పటికే బీహార్ లాంటి రాష్ట్రాల్లో మద్య నిషేధం అమలు అవుతున్నది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని కోల్పోయి స్తోమత ప్రభుత్వాలకు లేదని కొన్ని రాష్ట్రాల పెద్దలు చెప్తున్నారు. జూదం, వ్యభిచారం, మత్తుపదార్థాలు, లాటరీ లాంటివి ప్రభుత్వ ఆదాయ వనరులు కారాదని రాజ్యాం గంలోని నలభై ఏడవ నిబంధన స్పష్టం చేస్తున్నది. ఈ నిబంధనను కొట్టివేయించేందుకు కొందరు మద్యం వ్యాపారులు 1978లోనే దేశ అత్యున్నత న్యాయ స్థానంలో వ్యాజ్యం వేశారు. వాదోపవాదాలు విన్న సుప్రీంకోర్టు మద్యపాన నిషేధాన్ని సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది. అటు రాజ్యాంగాన్ని, ఇటు న్యాయస్థానాల ఆదేశాన్ని పాటించకుండా ఆదాయమే ధ్యేయంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం.

నిన్నటి తప్పుల గురించి కాని రేపు రాబోయే కష్టం గురించి కాని దిగులుపడడమే అతి గొప్ప కాలహరణం.



మహాత్మాగాంధీ

నీ కోసం వచ్చే వ్యక్తుల కోసం నిర్దిష్ట సమయం పాటించక పోవడమంటే అది నీ నిజాయితీ లేనితనానికి నిదర్శనం.



రామకృష్ణ పరమహంస

## ప్రజావాక్కు



### రాయితీలను పునరుద్ధరించాలి

చాలా రైళ్లలోఇంకా ఇండియన్ కమోడ్‌లే ఉన్నాయి. వయోవృద్ధులు, మోకాళ్లనొప్పులు, చిన్న వయసు కలవారు చాలా యిబ్బందులు పడుతున్నారు. కొందరు కూర్చుని లేవలేక కాళ్లుకమోడ్‌లలోపడి ఫ్రాక్చర్‌లుఅవుతున్నాయి. ఈ మధ్య ప్రయాణించిన నర్సపూర్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్లో కొందరు వృద్ధులుఈరకమైన అనుభవాల్ని చవిచూశారు. అది కాకుండా రైలుబోగీలు పాతబడిపోయాయి. మంచినీళ్ల సీసాలుపెట్టుకునేచిక్కాలు చిరిగిపోవడమోలేకపోవడమో గమనించడం జరిగింది. రైళ్ల ప్రారంభస్టేషన్ల నుంచిటైముకు బయలుదేరినా గమ్యస్థానాలకు ఆలస్యంగా చేరుకుంటున్నాయి. సీనియర్ సిటిజన్లకు టికెట్ ధరలో ఇస్తున్న రాయితీలు తిరిగి పునరుద్ధరించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ప్రజాభిప్రాయం పథకాలకే పరిమితం చేయొద్దు!

ఐవీఆర్ఎస్ ద్వారా పథకాల అమలుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని రాష్ట్రప్రభుత్వం భావిస్తున్నట్లు వార్త. అయితే ఇందువలన ప్రభుత్వానికి పెద్దగా ఉపయోగం లేకపోగాప్రభుత్వాన్ని తప్పుదారిపట్టించే ప్రమాదం ఉంది. ఇప్పుడుప్రభుత్వం ప్రజలనుంచి తెలుసుకోవలసిన ముఖ్యమైన అంశాలు సెకి సంస్థతో కుదిరిన సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం, రేషన్ బియ్యం పక్కదారి పట్టిన వైనం! ఈరెండు ముఖ్యమైనఅంశాలపై ప్రజల్లో ప్రభుత్వంపై పలుఅనుమానాలు తలెత్తుతున్నాయి. పథకాల పరిధిలో లేని మధ్య తరగతి ప్రజలు, పన్నులు కడుతున్నవారు ప్రజాధనందుర్వినియోగంపై తీవ్రఅసంతృప్తితో ఉన్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### తల్లిదండ్రులదే బాధ్యత

పాఠశాలల్లో చదివే విద్యార్థులు పట్టుమని పది నిమిషాలు కూడా క్లాస్‌లు వినలేకపోతున్నారు. విపరీతమైన మొబైల్ ఫోన్‌ల వాడకంవల్ల పిల్లల్లో చదువుపై ఆసక్తి తగ్గుతుంది. తల్లి తండ్రులు డబ్బు సంపాదనలో పడి పిల్లలు ఏం చేస్తున్నారు అనేది గమనించట్లేదు. తల్లితండ్రులు మొబైల్ వాడకం తగ్గిస్తే పిల్లలు కూడా తగ్గిస్తారు. పిల్లల్ని బయట ఆడుకొనేలా ప్రోత్సహించాలి. ఆటల వలన ఆరోగ్యం, క్రమశిక్షణ కూడా అలవడుతుంది. రేపటి తరాన్ని తీర్చి దిద్దే బాధ్యత తల్లిదండ్రుల పైనే ఉంది.

- ప్రశాంత్ గూరుడు, గోదూర్, జగిత్యాల

### గాడిన పడని బంగ్లాదేశ్

బంగ్లాదేశ్‌లోచెలరేగుతున్న అల్లర్లు, మైనారిటీల లక్ష్యంగా జరుగుతున్నదాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. అక్కడి తాత్కాలిక ప్రభుత్వపు అసమర్థత లేదా పరోక్ష తోడ్పాటు వల్ల అవి తగ్గే సూచనలు కనబడడం లేదు. బంగ్లాదేశ్‌లో పరిస్థితులు దిగజారితే, ఆ ప్రభావం భారత్ పై కూడా ప్రతికూలంగానే ఉంటుంది. భారత్‌తో స్నేహం కనపర్చే హసీనా ప్రభుత్వం, తన నియంతృత్వపోకడలకు వ్యతిరేకంగా పెల్లుబికిన పౌరసమాజం ఆందోళనలతో కూలిపోయింది. ప్రజాస్వామిక ప్రభుత్వం నెలకొల్పే పేరిట ఆమెకు వ్యతిరేకంగా వ్యవహరించిన వివిధ వర్గాలు తాత్కాలికంగా యూనస్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఆయన ఆధ్వర్యంలో పరిస్థితి చక్కబడడం అటుంచి, మైనారిటీలైనహిందువులు, బౌద్ధులు, క్రిస్టియన్లపై, వారి ఆస్తులు, ప్రార్థనా స్థలాలపై దాడులు పెరిగాయి. పొరుగుదేశం సైనిక రాజ్యంగానో, మత రాజ్యంగానో మార్పుచెందడం క్షేమం కాదు.

-డా.డి.వి.జి. శంకరరావు, మాజీ ఎంపీ

### వనాలను కాపాడాలి

మనిషి మనుగడ కోసం అడవులను నరుకుతూపోతున్నారు. మరి అడవిలో జంతువులు పక్షులు ఎలాబతకాలి. ఎక్కడ బతకాలి? మనం వాటి ఆవాసాన్ని తొలగిస్తే అవి మన ఆవాసాలకు వస్తాయి. సరిగ్గా అదే విధంగా జరుగుతున్నాయి. నేడు కొన్ని ప్రాంతాల్లో పులులు చిరుత పులులు పాములు ఎలుగుబంట్లు కోతులు ఇళ్లలోకి జొరబడంచూస్తున్నాం. ఇటీవలకాలంలో ఆసిఫాబాద్‌లో వరసగా ఇద్దరు రైతులపై పులుల దాడుల సంఘటనలుచూశాం. అలాగే తిరుపతిలో కూడా అప్పుడప్పుడూ ఇటువంటి సంఘటనలుజరుగుతాయి. వాటిదాడుల్లో కొందరు తీవ్ర గాయలకుగురవుతున్నారు. కొందరుమరణిస్తున్నారు. ప్రభుత్వం వనాలను కాపాడితే అందులో జంతువులు ఉంటాయి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పాల విప్లవం

అవును దేశం మరొక పాల విప్లవం వైపు ప్రయాణించాల్సిన అవసరంఉంది. దేశంలో సన్నచిన్నకారు రైతులు పెద్దమొత్తంలో ఉన్నందు వల్ల సన్న చిన్న కారు పత్రాల ఆధారంగా ఉపాధి హామీలో పశువుల కొట్టాలు ఇవ్వాల్సిఉంది. మరోవైపు పశువుల కొట్టాలతో మాత్రమే సమస్య పరిష్కారం కాదు. పశువుల కొనుగోలుకు సబ్సిడీ ఇవ్వడం కూడా అత్యవసరం. వ్యవసాయం అంటే పంటలు మాత్రమే అనే ఒక మీమాంసలో దేశం ఉన్నది.

-భారత అవినాష్, జనగామ

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పశ్చిమాసియాకు ప్రశాంతత చేకూరేనా!

**దేశంలో పరిస్థితులు అంత యుద్ధానికి దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒప్పందాన్ని అమలు చేయడానికి సైనిక మొహరింపు అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కనుక లెబనాన్ ఆర్థికంగా ఇబ్బంది కలగవచ్చు. ఒకవేళ లెబనాన్ సైన్యం గనుక ఈ ప్రాంతంలో నియంత్రణ తీసుకోకపోతే ఎప్పటికీ హెజ్బుల్లా ప్రభావమే ఉంటుంది. కాబట్టి హెజ్బుల్లా ఇప్పుడు బలహీనంగా ఉన్నది. సైన్యం సునయాసంగా ఈ ప్రాంతంపై నియంత్రణ సాధించవచ్చు అంటున్నారు విశ్లేషకులు. ఒప్పంద ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షి ంచడానికి అమెరికాశాంతి పరిరక్షక దళం (యూనిఫిల్), లెబనాన్, ఇజ్రాయిల్ ఫ్రాన్స్‌లు కలిసి సంయుక్తంగా కాల్పుల విరమణ ఒప్పందం సక్రమంగా జరిగేలా చూస్తాయి.**

డాక్టర్ కావలి చెన్నయ్య

లెబనాన్‌లో ఎక్కువగా కేంద్రీకృతమైన హెజ్బుల్లా తీవ్రవాద సంస్థ, పాలస్తీన తీవ్రవాద సంస్థ హమాసుకు మద్దతిస్తుందన్న కారణం చేత హెజ్బుల్లాపై ఇజ్రా యిల్ దాడి చేయడం వల్ల లెబనాన్‌లో సుమారు 4000 మంది దాడులలో మరణించారు. 15వేలమంది గాయపడ్డారు. యుద్ధపీడన చేత గూడు విడిచి దారి తెలియక దాదాపు 12 లక్షల మంది ముఖ్యంగా దక్షిణ లెబనాన్ ప్రజలు సుర క్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. వారు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కొందరు యూరప్ దేశాల, అరబ్బు దేశాల నాయకులు నిరంతర కృషి ఫలితంగా ఇజ్రాయిల్, హెజ్బు ల్లా మధ్యలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గత బుధవారం ఉదయం నుండి అమలులోకి వచ్చిన సందర్భం గా తిరిగి తమ స్వస్థలాలకు చేరుకుంటున్నారు. గత కొన్ని నెలల నుండి దాడులు ప్రతి దాడులతో ఆ ప్రాంతం దద్దరి ల్లింది. ఇప్పుడు కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఇజ్రాయిల్ 2 నెలలలో తన దళాలను లెబనాన్ నుండి ఉపసంహరించుకుంటుంది. కాల్పుల విరమణ ఒప్పందం ఎంతకాలం అమలులో ఉంటుందనేది హెజ్బుల్లాపైఆధారపడి ఉంటుంది. ఒకవేళ హెజ్బుల్లా గనుక మళ్లీ ఇజ్రాయిల్ మీద, ఇజ్రాయిల్ పౌరుల మీద గాని దాడి చేస్తే విజయం సాధించే వరకు యుద్ధాన్ని ఆపబోమని ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమెన్‌నెతన్యాహు ప్రకటించారు. ఈ ఒప్పందంలో కీలకంగా వ్యవహరించిన ఫ్రాన్స్‌అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మెక్రాన్ స్పందిస్తూ ఇజ్రాయిల్ లెబనాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవించాలని అన్నాడు. గాజాలో కూడా కాల్పుల విరమణ అమలు చేయడానికి, హమాస్ చెర నుండి ఇజ్రాయిల్ బందీలను విడిపించడానికి ఈజిప్ట్, ఖతర్, తుర్కియేలతో చర్చిస్తామనిఅమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించాడు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అంటొనియో గుటెరస్ స్వాగతించాడు. ఇరాన్ పై పూర్తిస్థాయి దృష్టి సారించిందుకే హెజ్బుల్లాతో ఇజ్రాయిల్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకున్నదని విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. భారతదేశం సైతం కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతిస్తూ విదేశీ మంత్రిత్వశాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. గాజాలో ఇజ్రాయిల్ హమాస్ తీవ్రవాదులపై చేస్తున్న దాడుల ప్రతిదాడుల వల్ల సుమారుగా 44 వేలకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు1,04,000మంది ప్రజలు గాయపడ్డారు. గాజాలో ఇంకా దాడులు ప్రతిదాడులు కొనసాగుతున్నాయి. సామాన్య ప్రజలకు కనీస అవసరాలైన కూడు గూడు కరువైంది. పాఠశాలలు, ఆసుపత్రులు చాలా మటుకు ధ్వంసం చేయబడ్డాయి. కన్న తల్లిదండ్రుల కండ్ల ముందే వారి పిల్లలు చంపబడుతున్నారు. పిల్లల కళ్లముందే వారి తల్లిదండ్రులు చంపబడుతున్నారు. గాయపడుతున్నారు, వికలాంగులు అయిపోతున్నారు. దిక్కుతోచని స్థితిలో దిగాలుగా దీనంగా సహాయం కోసమే ఎదురు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో కనీసం లెబనాన్ ప్రజలకైనా ఈ ఒప్పందం వల్ల మేలు జరుగుతుంది. 60రోజులలో హిజ్బొల్లా బ్లూలైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తరదిశకు సుమారు 30 కి.మీ దూరం) మధ్య ఉన్న భూభాగంనుండి తన పోరాటయోధులను, ఆయుధాలను ఉపసంహరిస్తుంది. అమెరికా సీనియర్ అధికారి అభిప్రాయంప్రకారం లెబనాన్ సైన్యం ఆప్రాంతాన్ని తన ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన సైన్యాన్ని, ప్రజలను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్నప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు. అమెరికా అధికారి ప్రకటన ప్రకారం దక్షిణాన



హిజ్బుల్లా స్థానంలో ఐదు వేలమందితో కూడిన లెబనాన్ సైన్యాన్ని మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది. ఇక్కడ గమనించాల్సిన విషయం లెబనాన్ దక్షిణ ప్రాంతంలో హెజ్బుల్లా ప్రభావం గణనీయంగా ఉంటుంది. ప్రాంతంలో షియా ప్రజలు కూడా గణనీయంగా ఉంటారు. ఈ తీవ్రవాద సంస్థ కూడా షియా ప్రేరేపిత షియా సభ్యులు గల సంస్థ. దీనికి ఇరాన్ నుండి పెద్ద మొత్తంలో ఆర్థిక, ఆయుధాలు అందుతాయి. కాబట్టి ఆ ప్రాంతంలో లెబనాన్ సైన్యాన్ని ఎంతవరకు అంగీకరిస్తుంది అనేది సంశయం. ఒప్పందాన్ని అమలుచేయడంలో భాగంగా సైన్యానికి, ఈ తీవ్రవాదసంస్థకు ఘర్షణ తలెత్తవచ్చు. అలాంటప్పుడు దేశంలో పరిస్థితులు అంత యుద్ధానికి దారితీసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఒప్పందాన్ని అమలు చేయడానికి సైనిక మొహరింపు అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కనుక లెబనాన్ ఆర్థికంగా ఇబ్బంది కలగవచ్చు. ఒకవేళ లెబనాన్ సైన్యం గనుక ఈ ప్రాంతంలో నియంత్రణ తీసుకోకపోతే ఎప్పటికీ హెజ్బుల్లా ప్రభావమే ఉంటుంది. కాబట్టి హెజ్బుల్లా ఇప్పుడు బలహీనంగా ఉన్నది. సైన్యం సునయాసంగా ఈ ప్రాంతంపై నియంత్రణ సాధించవచ్చు అంటున్నారు విశ్లేషకులు. ఒప్పంద ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షించడానికి అమెరికాశాంతి పరిరక్షక దళం (యూనిఫిల్), లెబనాన్, ఇజ్రాయిల్ ఫ్రాన్స్‌లు కలిసి సంయుక్తంగా కాల్పుల విరమణ ఒప్పందం సక్రమంగా జరిగేలా చూస్తాయి. పాలస్తీనా గాజా స్ట్రిప్ 2007నుండి హమాస్ తీవ్రవాదసంస్థ పాలిస్తుంది. అయితే వెస్ట్‌బ్యాంక్ ఫథా నేతృత్వంలోని పాలస్తీనియన్ అథారిటీ పాలనలో ఉంది. 2023లో అందిన లెక్కల ప్రకారం పాలస్తీనాలో 81శాతంప్రజలు పేదరిక స్థాయికి దిగువన ఉన్నారని మరో 63 శాతంప్రజలు ఆహార భద్రత లేక అంతర్జాతీయ సహాయానికై ఎదురు చూస్తుంటారని తెలుస్తుంది. మత, భౌగోళిక పరంగా చూసినప్పుడు ఈ యుద్ధం అంతర్జాతీయ ప్రాంతీయ పరిణామాలకు దారితీసే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎందుకంటే ఈ యుద్ధం ఇప్పటికైతే మానసికంగా రెండు ప్రధాన మతాల మధ్యవైరంగా కనిపిస్తుంది కానీ రానురాను ఇది మానసికస్థాయి నుండి భౌతికస్థాయివైరంగా మారొచ్చు. ఇప్పటికే ప్రపంచంలోని కొన్నిదేశాలలో పాలస్తీన అనుకూల నిరసనలు ఇజ్రాయిల్ అనుకూల నిరసనలు జరుగుతున్నాయి అంటే ఇది ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉంది. గాజాలో ఇజ్రాయిల్ మారణ హోమం సృష్టిస్తుందని ఆరోపిస్తూ అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసునడుస్తున్నది. అంతర్జాతీయ నేర న్యాయస్థానం ఇజ్రాయిల్, హమాస్ నాయకులకు అరెస్ట్ వారెంట్లను కూడా జారీచేసిందిఅయినా ఎవరు కూడా వాటిని గౌరవించిన పాపానపోలేదు. అమెరికా కొన్ని యూరప్ దేశాలు ఇజ్రాయిల్‌కు విస్తృతంగా ఆర్థిక సైనిక సహాయం చేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయిల్ కొరకై వీటో అధికారాలను కూడాప్రయోగించింది. చారిత్రకంగా చూసినప్పుడు 1400 సంవత్సరాల క్రితం యూదులు అక్కడ నుండి తరిమివేయబడ్డారు. అక్కడ పాలస్తీనీయులు స్థిరపడ్డారు. 1948లో ఇజ్రాయిల్ స్థాపన ప్రకటన తర్వాత జరిగిన పాలస్తీనలో యుద్ధంలో జోర్డాన్ ఆధీనంలో ఉన్న వెస్ట్‌బ్యాంక్ ఈజిప్ట్ ఆధీనంలో ఉన్న గాజా స్ట్రిప్ ప్రాంతాలు తప్ప మిగతా పాలస్తీనా ప్రాంతమంతా ఇజ్రాయిల్ దేశస్థాపన జరిగింది. అలా ఉండగానే 1967 లో జరిగిన ఆరు రోజుల యుద్ధంలో గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంకులను కూడా ఆక్రమించింది. "హ్యూమన్ రైట్స్ వాచ్' 'అమ్నెస్టి ఇంటర్నేషనల్'లు ఇతర మానవ హక్కుల సంస్థలు ఇజ్రాయిల్ చేష్టలను వర్ణ వివక్షతతో కూడుకున్న ఆక్రమణగా పేర్కొన్నాయి. వెస్ట్ బ్యాంకులో ఎప్పటికీ అంతము లేని ఆక్రమణ గాజా దిగ్బంధనాలపై పాలస్తీనా ప్రజలు నిరాశ నిస్పృహలతో ఉన్నారని "అసోసియేటెడ్ ప్రెస్" పేర్కొన్నది. ఇజ్రాయిల్ హెజ్బుల్లా మధ్యలో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం లాగానే ఇజ్రాయిల్, హమాసులు కూడా శాంతి ఒప్పందం కుదుర్చుకొని పశ్చిమాసియానా ప్రశాంతత చేకూర్చితే ప్రజలు యుద్ధ పీడన నుండి విముక్తులవుతారు. ●

# ఉపాధ్యాయులపై మితిమీరిన ఆంక్షలు సరికాదు

వాసిలి సురేష్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం మెగా పేరెంట్స్ సమావేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులెవరూ సెలవులు పెట్టుకోవడానికి వీలు లేదంటూ విద్యా శాఖాధికారులు తెలుపుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిసెంబరు ఏడవ తేదీన అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించడాన్ని ఆహ్వానించదగిన పరిణామమే అయినప్పటికీ, సమావేశం పూర్తయ్యే వరకు ఉపాధ్యాయులు ఎవరూ పాఠశాలలకు సెలవు పెట్టుకోవడానికి వీల్లేదంటూ మండల విద్యా శాఖాధికారులు సెలవులు మంజూరు చేయకుండా నిరాకరించడం సరికాదు. అనారోగ్య కారణాల వల్ల, అత్యవసర కార్యక్రమాల వల్ల, కుటుంబ సమస్యల వల్ల ఇబ్బంది పడే ఉపాధ్యాయులను సాధారణ సెలవులు వాడుకోవద్దు అంటూ అడ్డుకోవడం తగదు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు. కానీ ఉపాధ్యాయులకున్న హక్కులను హరించే విధంగా అధికారులు వ్యవహరించడం మంచిది కాదు. ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండానే సాధారణ సెలవుల వినియోగంలో పదిశాతం మించి ఉపాధ్యాయులు సెలవులు వినియోగించుకోకూడదంటూ విద్యా శాఖాధికారులు ఆంక్షలు విధించడం తగదు. ఇటీవల ఎస్సీ ఈఆర్టీ ఆధ్వర్యంలో వందరోజుల పదవ తరగతి కార్యాచరణ ప్రణాళిక విద్యార్థులను ఉపాధ్యాయులను గురిచేసే విధంగా ఉంది. పదవ తరగతి విద్యార్థు లకు ప్రత్యేక తరగతుల పేరుతో సంక్రాంతి పండుగ సెల వుల్లో కూడా పూర్తిగా తరగతులు నిర్వహించే విధంగా కార్యాచరణ ప్రకటించడం జరిగింది. దీంతోఉపాధ్యాయులు, విద్యార్థులు



ఇబ్బందులకు గురవుతారు. సాధారణంగా సెలవు రోజుల్లో విద్యార్థులు పాఠశాలలకు అంతంత మాత్రంగానే హాజరవుతారని అందరికీ తెలిసిందే. అయితే ఉపాధ్యాయులను పూర్తిస్థాయిలో హాజరు కావాలంటూ ఉత్తర్వులు జారీచేసారు. సెలవు రోజుల్లో ఒకరిద్దరు ఉపా ధ్యాయులతో పదవ తరగతి తరగతులు నిర్వహించాల్సింది పోయి మొత్తం ఉపాధ్యాయులు హాజరయ్యే విధంగా కార్యాచరణ రూపొందించారు. దీనివల్ల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులెవరూ సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో జరుపుకునే వీలు లేకుండా పోతుంది. విద్యార్థుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి ఉపాధ్యాయులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అయితే విద్యావిషయక కార్యక్రమాల్లో ఉన్నతాధికారులు ఏకపక్షంగా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేసే విధంగా ఉత్తర్వులు జారీచేయడం మంచిది కాదు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి తగిన సూచనలు తీసుకొని కార్యక్రమాలు అమలుపరిస్తే విజయవంతం అవుతాయి. పదవ తరగతి వందరోజుల కార్యాచరణ విషయంలో అధికారులు పునఃపరిశీలించాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులకు అనువైన విధంగా కార్యాచరణ రూపొందించాలి. సెలవు రోజుల్లో మినహాయించాలి. పదవ తరగతి యాక్షన్ ప్లాన్ను సెలవురోజుల్లో మినహాయించే విధంగా సవరణచేయాలి. ఇంకా సిలబస్ పూర్తి కానందున కార్యాచరణ ప్రణాళికను సమ్మేటివ్ 1 పరీక్షల అనంతరం ప్రారంభించాలి. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం పూటలు ప్రత్యేక అల్పాహారం అందించాలి. ప్రతి సబ్జెక్టుకు సగటు విద్యార్థి ఉత్తీర్ణత పొందే విధంగా యాభైముఖ్య ప్రశ్నలను రూపొందించాలి. పదవ తరగతి బోధించు ఉపాధ్యాయులకు ప్రత్యేక ఓరియంటేషన్ తరగతులు నిర్వహించాలి. ●

# గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలు



డాక్టర్ మోటె చిరంజీవి

నమారుతున్న కాలానుగుణంగాగ్రంథాలయాలను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విజ్ఞానంకోసం గ్రంథాలయాలను ఆశ్రయించి ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. పుస్తకం హస్త భూషణం అన్న రోజులు పోయాయి. గ్రంథాలయం ఇప్పుడు కంప్యూటర్లలోకి చేరింది. టాబ్లెట్, సెల్‌ఫోన్‌లోకి అమరిపోయింది. కాని ఎంతమందికి అవి అందుబాటులో ఉన్నాయన్నది అనుమానమే. ప్రతివ్యక్తికి సొంతగా ఇంటర్నెట్, కంప్యూటర్ దానికి కావలసిన హంగులు అన్ని సమకూర్చగలమా అనేది ప్రశ్న. డబ్బు కలిగిన వాళ్ల పిల్లలకే పూర్తిగా అందుబాటులోకి రాలేదు. ఇక మధ్యతరగతి, పేద పిల్లలకు అందుతుందనేది పగటి కలే. ఇంటర్నెట్‌లో పిల్లలు పుస్తకాలు చూడడం లేదు. ఇంటర్‌నెట్‌లో పుస్తకం చదవడం కన్నా లైబ్రరీలకు వెళ్లి పుస్తకాలు చదివే సంస్కృతి నేర్పాలి. అయితే ప్రస్తుతం దేశంలో ముఖ్యంగా యువతరంలో గ్రంథాయలస్ఫూర్తి లోపించినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోవడం లేదు. పాత పుస్తకాలకు రక్షణ లేదు. కొత్త పుస్తకాలు తెప్పించరు. ఒకవేళ తెప్పించినా 100లో 30 నుండి 40 వరకు మాత్రమే కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంటున్నాయి. తెప్పించిన పుస్తకాలలో వ్యాపారుల ఒత్తిడికి లొంగి అత్యంత ఉపయోగం లేని పుస్తకాలకే ఆర్డర్లు, ఈ పుస్తకాలను చూసే ఉద్యోగులు తగినంతమంది లేకపోవడంతో వాటిని చదువుకునే వారికి ఇవ్వడం కూడా తగ్గింది. గ్రంథాలయ సెస్ మాత్రంప్రజల నుండి ఇంటింటికి వసూలు చేయబడుతూనే ఉంది. అసలు ఈ విషయం ఇంటి పన్ను కట్టే ప్రజలకు తెలియడం లేదు. వారికి దగ్గరలో ఉన్న గ్రంథాలయాల్లో సరియైన వసతులు లేవు. ఏవో ఒకటి లేదా 2, 3 పేపర్లతోమాత్రమే సరిపెడుతున్నారు. ఇక కేంద్ర గ్రంథాలయాల్లో కొత్త కొత్త పుస్తకాలతో, కొత్త శాస్త్ర పరిజ్ఞాన శాస్త్రం ఉపయోగించే కంప్యూటరీకరణతో, అన్ని హంగులతో ఏర్పాటు చేసినా అవి సంపూర్ణంగా అభివృద్ధి చెందడం లేదు. అవి ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయి. ముఖ్యంగా సంవత్సరం సిలబస్ మారుతుంటే దానికి సంబంధించిన ప్రభుత్వ పుస్తకాలు ప్రింట్ కాక, అందుబాటులోకి రాక సామాన్య మానవులు ఇబ్బంది పడుతున్నారు. ప్రజలలో గ్రంథాలయాల ప్రాముఖ్యాన్ని తెలియజెప్పాలి. మంచి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా? లేదా? అనే ప్రశ్న ఒకటైతే అవి తెలుగు భాషలో దొరుకుతాయా అన్నది మరోప్రశ్న? గ్రంథాలయాల్లో నూతనంగా ఏర్పడే మిత్రుల వల్ల కూడా



మంచి ప్రయోజనం ఉంటుంది. కంప్యూటర్ వ్యవస్థ అభివృద్ధి చెందిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి పరుచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. సాంస్కృతిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయంకోల్‌కత్తలో ఉంది. దీనిని 1860 లో స్థాపించారు. 2010నాటికి ఈగ్రంథాలయంలో 24 లక్షల పుస్తకాలు ఉండేవి. ప్రస్తుతం అవి 68 లక్షలకు పైగా పెరిగాయి. గ్రంథాలయ వ్యవస్థ ఈనాటిది కాదు గాంధీజీ సహాయ నిరాకరణోద్యమంలో భాగంగా గ్రంథాలయాల పట్ల అవగాహన కల్పించి, వాటికి ఆదాయ వనరులు సమకూర్చి వాటితో పుస్తకాలను కొని, గ్రంథాలయాలలో వాటిని పొందుపరచడం జరిగింది. ఇలా గ్రంథాలయాలు విజ్ఞాన సముపార్జన, సంరక్షణ చేయాలనే దృక్పథం తెచ్చేందుకు ఈ గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. అంతర్జాలం వ్యాప్తి చెందిన తరువాత గ్రంథాలయంలోని పుస్తకాలను డిజిటలైజ్ చేసి, ఎక్కడి నుండైనా చదవడానికి వీలుగా వెబ్సైట్ల ద్వారా అందజేస్తున్నారు. విద్యాసంవత్సరంప్రారంభమైన నాటి నుండి విద్యార్థులకుపుస్తకాల కోసం ఒక్కటే టెన్షన్. ఏ షాపుకు వెళ్లినా కొన్ని పుస్తకాలు దొరుకుతాయి. మరికొన్ని ఉండవు. ఎక్కడికెళ్లినా ఇదే సమస్య ఎదురవుతుంది. సమయానికి పుస్తకాలు దొరక్క, తల్లిదండ్రులు సైతం హైరానా పడతారు. అలాంటి వారికి గ్రంథాలయాలలో దొరికే పుస్తకాల ద్వారా కొంత ఉపశమనం కలుగుతుంది. ఇంకా కెజి నుండి పిజి వరకు టెక్స్ట్ పుస్తకాలు, అలాగే ఎప్ సెట్, లాసెట్, డైట్. సెట్, జెఈఈ, ఎఐఈఈఈ, నీట్, గ్రూప్స్, యూపిఎస్సి వంటి ఇంకా అన్ని పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలు సైతం గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో 1స్టేట్ సెంట్రల్ లైబ్రరీ, 33 జిల్లా గ్రంథాలయ సంస్థలు, 537 వరకు మండల స్థాయిలో గ్రంథాలయాలు ఉన్నాయని, 5 లక్షల సభ్యత్వాలను కలిగి, 68 లక్షలు పుస్తకాలను, నెలకు 20 లక్షల మంది వరకు గ్రంథాలయాలను సందర్శిస్తారని ప్రభుత్వం లెక్కలు చెబుతుంది. పబ్లిక్ లైబ్రరీలు 670, సుమారు 1000 వరకు ప్రైవేట్ లైబ్రరీలు, 2000 వరకు విద్యాసంస్థల లైబ్రరీలను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. గ్రంథాలయాలను ఆ విధంగా ఉపయోగించుకుంటే మంచిదే కానీ అంత మంది పుస్తక పాఠకులు సరిగా వినియోగించుకుంటున్నారా అనేది ఆలోచించాల్సిన విషయం. ఇప్పటికీ గ్రామాల్లో విజ్ఞానాన్ని అందించేవి గ్రంథాలయాలే. కాలక్షేపం కోసంగ్రంథాలయాలకు వెళ్లే వారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. విషయ పరిజ్ఞానం, విజ్ఞాన సముపార్జన కోసం, గ్రంథాలయాలపైన ఆధారపడే వారిసంఖ్య ఎక్కువ. ఇటీవల కాలంలో ఉన్నత చదువుల పట్ల ఆసక్తి కలిగిన విద్యార్థులు సైతం గ్రంథాలయాలకు వెళుతున్నారు. విద్యార్థులు విజ్ఞానం అందించే ఎన్నో గ్రంథాలను గ్రంథాలయాల్లో ఉంచడం చాలా కాలం క్రితమేమొదలైనప్పటికి పుస్తకాలు బజారులో కొనాలంటే ఎక్కువధరతో ఉంటున్నాయి. గ్రంథాలయాలనుమెరుగుపరుచుకుందాం. భావి తరాల భవిష్యత్తుకుపునాది వేద్దాం. అప్పుడే నేటియువత విజ్ఞానవంతులై మనరాష్ట్రానికి, మన దేశానికి, వారు మంచి పేరు తీసుకొస్తారు. ●

# బందీలను విడిచిపెట్టండి..లేదంటే నరకం చూపిస్తా

## హమాస్‌కు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, డిసెంబరు 3:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తమ చెరలోని బందీలకు సంబంధించిన వీడియోను ఇటీవల హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఉగ్ర సంస్థపై విరుచుకుపడ్డారు. తాను అధికార బాధ్యతలు చేపట్టకముందే వారిని విడిచిపెట్టాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు చేశారు. 'నేను అమెరికా అధ్యక్షుడిగా 2025 జనవరి 20న బాధ్యతలు స్వీకరిస్తాను. ఈలోపు బందీలను విడుదల చేయాలి. లేకపోతే ఈ దురాగతాలకు పాల్పడే వారికి నరకం చూపిస్తాను. చరిత్రలో చూడని పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వెంటనే బందీలను విడుదల చేయండి' అని హెచ్చరించారు.

ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచేందుకు హమాస్ మిలిటరీ విభాగమైన అల్ కస్సామ్ బ్రిగేడ్ ఓ వీడియోను విడుదల చేసింది. అందులో అమెరికా-ఇజ్రాయెల్ జాతీయుడైన 20 యేళ్ల ఎడాన్ అలెగ్జాండర్ మాట్లాడారు. అందులో 'నేను గత 420 రోజులుగా హమాస్ చెరలో బందీగా ఉన్నాను. మేమంతా భయంతో రోజుకు వెయ్యిసార్లు చస్తున్నాం. మమ్మల్ని త్వరంగా విడిపించండి' అని అలెగ్జాండర్ అభ్యర్థించాడు. ఈ వీడియోపై బాధితుడి తల్లి స్పందించి.. ఎడాన్‌తో సహా బందీలందరి విడుదలకు ప్రధాని నెతన్యాహు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ క్రమంలోనే డొనాల్డ్ ట్రంప్ ఈ మేరకు హెచ్చరించారు.

గత యేడాది అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని ఆ ఉగ్ర సంస్థ బంధించి గాజాలోకి తీసుకెళ్లింది. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదలయ్యారు. తర్వాత పలు ఘటనల్లో మరికొందరు మృతి చెందగా.. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది.

**లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు:** ఇజ్రాయెల్-హెజ్‌బొల్లాల మధ్య 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఒప్పందం ఉల్లంఘనకు గురైంది. లెబనాన్ వ్యాప్తంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 11 మంది చెందినట్లు లెబనాన్ అధికారులు తెలిపారు. టెల్అవీవ్ తొలుత ఉల్లంఘనకు పాల్పడిందని హెజ్‌బొల్లా ఆరోపిస్తూ దళాలను లక్ష్యంగా చేసుకొని ప్రొజెక్టైల్స్‌ను ప్రయోగించింది. ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి కాట్జ్ తీవ్రంగా ఖండించారు. హెజ్‌బొల్లా ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



భోపాల్ దుర్ఘటన జరిగి 40 సంవత్సరాలు గడిచినా తమకు సరైన పరిహారం అందలేదంటూ మంగళవారం యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ వద్ద నిరసన ప్రదర్శన జరిపిన బాధితులు

# అదానీ వ్యవహారంపై ఇండియా కూటమి ధ్వజం

## పార్లమెంటు ఆవరణలో కూటమి ఎంపిల నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఆదాని అవినీతి వ్యవహారంపై జాయింట్ పార్లమెంటు కమిటీని ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ ఇండియా కూటమి పార్టీల ఎంపిలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆదానిపై అమెరికా కోర్టు అభియోగాల నమోదుపై భారత్‌లో కూడా విచారణచేయాలని ఇందుకోసం జెపిసిని ఏర్పాటుచేయాలని డిమాండ్‌చేస్తూ ఎంపిలు నినాదాలుచేసారు. కాంగ్రెస్, ఆప్, ఆర్జేడి, శివసేన యుబిటి, డిఎంకె, వామపక్ష పార్టీలకు చెందిన ఎంపిలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రద ర్శన నిర్వహించి పెద్దపెట్టున నినాదాలు చేసారు. ప్రధాని మోడీయే ఇందుకు బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. విపక్ష కూటమి నేత రాహుల్‌గాంధీ, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్, ఆర్జేడి మీసాభారతి, శివసేన థాకరే ఎంపి అరవింద్ సావంత్ వంటివారు ఈ నిరసనలో పాల్గొన్నారు. పార్లమెంట్‌లోని మకరద్వారం వద్దనే నిలబడి విపక్ష ఎంపిలు ఈనిరసనలో పెద్ద పెట్టున నినాదాలుచేసారు. ఆదానిగ్రూప్ ఛైర్మన్ గౌతమ్ ఆదాని కంపెనీ ఇతర అధికారులపై నమోదయిన అవినీతి, మోసం అభియోగాలపై తక్షణమే విచారణచేయాలనివారు పట్టుబట్టారు. బిలియనీర్ ఆదానిపై అమెరికాలో అవినీతి,మోసం లంచాలు ఎరచూపించారన్న అభియోగాలను అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ నమోదుచేసింది. ఆదానిపై అభియోగాలు నమోదయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో కాంగ్రెస్ ఎంపి రాహుల్ అయితే ఆదానిని వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్‌చేసారు. అంతేకాకుండా ఆదాని గ్రూప్ ఇప్పటివరకూ చేపట్టిన వ్యవహారాలన్నింటిపైనా జెపిసి విచారణ జరగాలని కోరారు.

అయితే విపక్ష పార్టీల ఆరోపణలే కాకుండా కోర్టులో నమోదయిన అభి యోగాలపైనా ఆదాని స్పందించారు. ఇలాంటి అభియోగాలు మమ్మల్ని మరింత ధృ ఢంగా ముందుకు పోయేందుకు సహకరిస్తా యన్నారు. తమపై వచ్చిన ఆరోపణలన్నీ న్యాయపరంగానే ఎదుర్కొంటామని చెప్పారు.

# మతసామరస్యాన్ని దెబ్బతీస్తే సోదరభావం మటుమాయం

## సంభాల్ హింసపై లోక్‌సభలో అఖిలేశ్‌యాదవ్ ధ్వజం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** సంభాల్ ప్రాంతంలో పక్కా ప్రణాళిక ప్రకారమే హింసకు పాల్పడినట్లు సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేశ్‌యాదవ్ ఆరోపించారు. మతసామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో జీరో అవర్‌లో సంభాల్‌లో జరిగిన హింసపై మాట్లాడారు. మొఘల్ కాలం నాటి మసీదులో కోర్టు ఆదేశాల ప్రకారం సర్వే చేపట్టడాన్ని సమాజ్‌వాదీ పార్టీ వ్యతిరేకించింది. మసీదు సర్వే ద్వారా గంగా-జమునా తెహజీబ్‌ను దెబ్బతీస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఎక్కడపడితే అక్కడ తవ్వాలనుకునేవాళ్లు ఒకరోజు ఈ దేశ సోదరభావాన్ని కోల్పోతారని అఖిలేశ్ హెచ్చరించారు. యుపి, కేంద్రంలోని బిజెపి సర్కార్లను ఉద్దేశిస్తూ ఆయన పరోక్ష వ్యాఖ్యలు చేశారు. సంభాల్ హింసలో అయిదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అఖిలేశ్ ఆరోపణ చేయడంతో సభలో రగడ మొదలైంది. అఖిలేశ్‌కు అండగా పలు విపక్ష ఎంపిలు నిలిచారు. అయితే మళ్లీ సభ మామూలుస్థాయికి వచ్చిన తర్వాత.. అఖిలేశ్‌యాదవ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ ప్రభుత్వం రాజ్యాంగాన్ని విశ్వసించదని అన్నారు. యుపిలో నవంబరు 13వ తేదీన జరగాల్సిన ఉప ఎన్నికలను వాయిదా వేశారని ఆరోపించారు. నవంబరు 19న మసీదులో సర్వే చేయించి, 20న ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. నవంబరు 24న మరో సర్వే చేపట్టారని, ఆ ప్రదేశానికి చేరుకున్న ప్రజలపై సర్కిల్ ఆఫీసర్ లాఠీచార్జి చేశాడని, ఆ తర్వాత పోలీసులు కాల్పులు జరిపినట్లు అఖిలేశ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో జనం గాయపడ్డారని, దాంట్లో అయిదు గురు మృతి చెందాని, పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలని అఖిలేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు.



# తాజ్‌మహల్‌ను పేల్చేస్తామని పర్యాటక శాఖకు బెదరింపు

**ఆగ్రా, డిసెంబరు 3:** ప్రముఖ పర్యాటక సంస్థల అయిన ఆగ్రాలోని తాజ్‌మహల్‌కు బాంబు బెదిరింపు వచ్చిందని ఉత్తరప్రదేశ్‌పర్యాటకశాఖ వెల్లడించింది. తాజ్‌మహల్‌ను పేల్చేస్తామని బెదిరింపుకాల్స్ వచ్చాయని వెల్లడించడంతో పోలీసులు వెంటనే అప్రమత్తం అయి అణువణువూ సోదా చేసారు. చివరకు భూటకపు కాల్ అని పోలీసులు ధృవీకరించారు. ఎసిపి సయ్యద్ ఆరీబ్ అహ్మద్ మాట్లాడుతూ బాంబు డిస్పోజల్ బృందం, జాగిలాల టీమ్ మొత్తం రంగంలోకి దిగి ప్రతి చోటా గాలించాయని, అనుమానిత వస్తువులేవీ కనిపించలేదని అన్నారు. ఉత్తరప్రదేశ్ టూరిజం కార్యాలయానికి తాజ్‌మహల్‌ను పేల్చేస్తామని ఒక ఇమెయిల్ వచ్చిదని, తీరాచూస్తే ఆ మెయిల్‌ప్రకారం అక్కడ ఏదీలేదని ఎసిపి తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక కేసును రిజిస్టరుచేసామని తాజ్‌గంజ్‌పోలీసులు ఈకేసులు నమోదుచేయడంతోపాటు గాలింపు చర్యల్లో ప్రత్యేక బృందాలకు సాయం అందించారు. ఇలాంటి భూటకపు ఇమెయిల్‌పంపిన వ్యక్తిని పట్టుకునేందుకు సైబర్‌క్రైమ్‌పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తుచేపట్టారు.



# కృష్ణదాస్ కేసు వాదనకు న్యాయవాదులు విముఖం

**ఢాకా, డిసెంబరు 3:** ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ను బంగ్లాదేశ్‌లో అరెస్టు చేసిన విషయం విదితమే. అయితే కోర్టులో ఆయన బెయిల్ పిటిషన్‌పై వాదనలు వినిపించేం దుకు న్యాయవాదులు ఎవరూ ముందుకు రావట్లేదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. కృష్ణదాస్ కేసును వాదించేందుకు ముందుకువచ్చిన ఓ లాయర్‌పై ఆందోళనకారులు తీవ్రంగా దాడి చేయడంతో ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఇస్కాన్ కోల్‌కతా ప్రతినిధి రాధారామన్ దాస్ పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా న్యాయవాది నివాసంపైనా దాడి చేశారన్నారు. రవీంద్ర ఘోష్ అనే మరో న్యాయవాది కేసును వాదించేందుకు దాదాపు 250 కిలోమీటర్లు ప్రయాణించి ఢాకా నుంచి వస్తే స్థానికులు అతడిని కోర్టు ప్రాంగణంలోకి అనుమతించలేదని ఆరోపించారు. దీంతో చిన్మయ్ కృష్ణదాస్ తరఫున కేసును వాదించేందుకు లాయర్లు భయపడుతున్నారని తెలిపారు. దీంతో బెయిల్ విచారణను బంగ్లాదేశ్ కోర్టు వచ్చే నెలకు వాయిదా వేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.



బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ ప్రచారకర్తగా పనిచేస్తున్న చిన్మయ్ కృష్ణదాస్ గత నెలలో అక్కడ జరిగిన ఓ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండాను ఉద్దేశించి పలు వివా దాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో ఢాకా విమానాశ్రయంలో ఆయనను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో చెలరేగిన ఘర్షణల్లో ఓ న్యాయవాది ప్రాణాలు కోల్పోయారు. దీంతో అంతర్జాతీయ శ్రీకృష్ణ సమాజం (ఇస్కాన్) కార్య కలాపాలపై నిషేధం విధించాలని ఓ న్యాయవాది పిటిషన్ వేయగా బంగ్లాదేశ్ హైకోర్టు దానిని కొట్టివేసింది.

# సంభాల్‌మసీదు సందర్శించనున్న రాహుల్ ఎంపిల బృందం

## బృందంలో వయనాడ్ ఎంపి ప్రియాంక ఉంటారని కాంగ్రెస్ వెల్లడి

**న్యూఢిల్లీ,డిసెంబరు 3:** హింసాత్మకంగా మారిన సంభాల్‌లోని సర్వేచేయనున్న మసీదు ప్రాంతాన్ని లోక్‌సభలో విపక్ష నాయకుడు ఎంపి రాహుల్ గాంధీ బుధవారం పర్యటించనున్నట్లు ప్రకటించారు. రాహుల్‌తోపాటు యుపిలోని ఐదుగురు కూటమి ఎంపిలు కూడా సంభాల్‌లోని ఉద్రిక్తంగా మారిన మసీదు ప్రాంతంలో పర్యటిస్తారు. యుపి కాంగ్రెస్ చీఫ్ అజయ్‌రాయ్ మాట్లాడుతూ వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రాకూడా సంభాల్‌కు వస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. పార్టీప్రధాన కార్యదర్శి యుపి ఇన్‌ఛార్జి అవినాశ్‌పాండే కూడా రాయ్‌తోపాటే ఉంటారని ఆయన చెప్పారు. ముందురోజు యుపి నుంచి వెళ్లిన కాంగ్రెస్ ప్రతినిధులను సంభాల్‌కు వెళ్లకుండా అడ్డుకున్నారు. సంభాల్ బయటి వ్యక్తులు, ప్రజాప్రతినిధులను ఈ ప్రాంతంలోకి ఈనెల 10వ తేదీ వరకూ అనుమతించేదిలేదని పోలీసులు ప్రకటించారు. గతనెల 19వ తేదీ నుంచి సంభాల్ మసీదుప్రాంతంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ముఘల్‌కాలంనాటి మసీదును సర్వేచేయాలని కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో రెండు మతాలమధ్య భారీ ఎత్తున హింసచోటుచేసుకుంది. మొఘల్ కాలంనాటికి ముందు ఈప్రాంతంలో హరిహర్ దేవాలయం ఉందని కూలగొట్టి మసీదు నిర్మించారని ఆరోపణలు న్నాయి. గతనెల 24వ తేదీ నిర్వహించిన రెండో సర్వే సందర్భంగా భారీ ఎత్తున హింస చెలరేగింది. షాహి జమా మసీదు ప్రాంతంలో పోలీసులకు మసీదు మద్దతుదారులకు మధ్య భారీ ఎత్తున ఘర్షణలు చెలరేగాయి. ఈసందర్భంగా జరిగిన ఘర్షణలో ఐదుగురుచనిపోగా అనేక మందికి తీవ్ర గాయాలయ్యాయి.






# ఎఐ కాదు ఎక్యూఐపై చర్చించాలి

## పార్లమెంట్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రం మాట్లాడాల్సింది ఎఐ గురించి కాదని ఎక్యూఐ గురించి అని ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా అన్నారు. పార్లమెంట్‌శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో కొనసాగుతున్న చర్చల్లో ఆమ్ ఆద్మీ పార్టీ నేత రాఘవ్ చద్దా ఢిల్లీ వాయు కాలుష్యం అంశాన్ని లేవనెత్తారు. రైతులు పంట వ్యర్థాలను దహనం చేయడం వల్లే ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతుందనే వాదనలు సరైనవి కాదని ఆయన పేర్కొన్నారు. సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ఎఐ గురించి చర్చిస్తూ డిజిటల్ మోసాల బెదిరింపులను ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడడంపై చద్దా స్పందిస్తూ కేంద్రం చర్చించాల్సింది ఎఐ గురించి కాదు ఏక్యూఐ గురించి అని పేర్కొన్నారు. ఢిల్లీ కాలుష్యం నుంచి బయటపడాలంటే ఏక్యూఐ గురించి తప్పక చర్చించాలని అన్నారు. హర్యానా రైతులు పంట వ్యర్థాలు దహనం చేయకుండా ఉండేందుకు పాడీ ఛాపర్, హ్యాపీ సీడర్ వంటి పరికరాల కొనుగోలు కోసం వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికసహాయం చేయాలని సూచించారు. రైతులకు ఎకరాకు కేంద్రం నుంచి రూ. 2,000, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.500 చెల్లించాలని సూచించారు. ఢిల్లీలో వాయు కాలుష్యం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజలు తీవ్రమైన కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నారు. దేశ రాజధానిలో వాయు కాలుష్య నియంత్రణకు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ 4 నిబంధనలు విధించారు.

# మంత్రి, అధికారులపై బురద చల్లిన వరదబాధితులు

**విల్లుపురం(తమిళనాడు), డిసెంబరు 3:** వరదబాధితులకు సాయం అందించడంలో రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన జాప్యంచేస్తోందని నిరసన తెలుపుతూ బాధితుల్లో కొందరు పర్యటనకువెళ్లి అటవీ మంత్రి కె పొన్ముడిపై బురదచల్లారు. మంత్రితోపాటు ఆయన కుమారుడు గౌతమ్ సిం గమణి, జిల్లా కలెక్టర్ సి పళని ఇతర అధికారులపైనా బాధితుల్లో కొందరు బురదచల్లడంపై అధికారులు తీవ్రంగా పరిగణించారు. ఇరువెల్‌పట్టు, అరసూర్ గ్రామాల్లో వరద సహాయక చర్యలను పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి అధికారుల బృందానికి వరద బాధితులనుంచి తీవ్ర నిరసన ఎదురయింది. థెన్‌పెన్నై నది వరదలతో పరీవాహక గ్రామాలు వరదనీటితో ముంచెత్తిన సంగతి తెలిసిందే. ఫెంగాల్ తుఫానుసృష్టించిన భీభత్సం తమిళనాడు కోస్తా జిల్లాలను అతలాకుతలంచేసింది. ఈసందర్భం గానే తమకు వరదసాయం అందించడంలో ప్రభుత్వం విపరీత జాప్యంచేసిందంటూ ఆ ప్రాంత వాసులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఈలోపే గుంపులోంచి కొందరు మంత్రి, కుమారుడు, ఎమ్మెల్యే అధికారులపై వరదమట్టిని చల్లడంతోపరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భారీ వరదలు సంభవించినా రెండురోజులుగా అధికారులు తమవద్దకు రానేలేదని మంత్రికి బాధితులు వివరించారు. మంత్రి ముందు ప్రజల బాధలను తన కారులో కూర్చుని విన్నారు. స్పాట్‌లోఉన్న బిజెపి కార్యకర్తలనుంచే ఈ వరద మట్టి మంత్రి ఇతరులపై పడిందని అన్నారు. అయెనంపాళయం, గింగీ, విల్లుపురం రోడ్డు ప్రాంతాల్లో దళితులు కొందరు మంత్రి కాన్వా య్‌కు అడ్డంగా నిలిచి నిరసన ధర్నా చేసారు. మూడు గంటలపాటు నిరసన తెలిపి తమకు వెంటనే సాయం అందించాలని, ఆహారం, ఆశ్రయం కల్పించాలని డిమాండ్‌చేసారు. సహాయ కేంద్రాలుగా ఏర్పాటుచేసిన రోజామ్యారేజ్ హాలు, ఎంఎస్ హాల్స్‌నుంచి బయటికి గెంటివేసారని బాధితులు ఆరోపించారు. మా ఇళ్లన్నీ వరదనీటి లో మునిగిపో యాయని అయినా అధికారులు పట్టించుకోలేదని వారు ఆరోపించారు. విక్రవండి ఎమ్మెల్యే అన్ని యూర్ శివ వెంటనే స్పాట్‌కు వెళ్లి నిరసనాందోళనకారులను బుజ్జగించి శాంతింప చేసారు. వెంటనే వరదసాయం అందించేటట్లు ఏర్పాట్లు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో ఆందోళ నకారులు శాంతించారు.



# థానె జూపిటర్ ఆసుపత్రిలో షిండేకు వైద్యపరీక్షలు



**ముంబయి, డిసెంబరు 3:** మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే అస్వస్థతకు గురికావడంతో ఆయన్ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. థాణెలోని జూపిటర్ ఆసుపత్రిలో ఆయన చేరి వైద్యపరీక్షలుచేయించుకున్నారు. ఆయన ఆరోగ్యపరిస్థితి ఇప్పటికీ కొంత తీవ్రంగానే ఉందని క్రమేపీ మెరుగుపడాలని వైద్యులు సూచించారు. వైద్యపరీక్షల అనంతరం తగు సూచనలు చేసి ఆయన్ను ఆసుపత్రినుంచి డిశ్చార్జి చేసారు. శివసేన చీఫ్ వార్షాలోని అధికారిక నివాసానికి చేరుకున్నట్లు షిండేసేన నేతలు తెలిపారు. ఆతర్వాత షిండేను స్పందించాలని కోరిన మీడియాకు అంతా సవ్యంగానే ఉందని బదులిచ్చారు. అయితే సేవన నాయకుడు ఉదయ్‌సామంత్‌మాట్లాడుతూ ఇది సహజంగానే ఆయన చేయించుకునే వైద్యపరీక్షల్లో భాగమని ఆయన గొంతునొప్పి, నీరసం, జ్వరంతో బాధపడుతున్నారని అందువల్ల రక్తపరీక్షలుచేసారని సామంత్ తెలిపారు. ఆసుపత్రినుంచి బయటకు రాగానే తాను ఆరోగ్యంగానే ఉన్నానంటూ సీఎం షిండే ప్రకటించారు. కేవలం వైద్యపరీక్షలకోసమే ఆసుపత్రిలోచేరానన్నారు. మహారాష్ట్ర సీఎం ఎంపికపై ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన బిజెపికే ఈసారి సీఎం పదవి దక్కుతుందని సీఎంగా ఫడ్నవిస్ పేరును బిజెపి ఖాయంచేసిందని వార్తలు వినిపిస్తున్నా చివరకు ఫడ్నవిస్ సీఎం, షిండే, అజిత్‌లు డిప్యూటీ సీఎంలుగా పదవీ ప్రమాణాలుచేస్తారని మహాయుతి సిఎల్పీ సమావేశంలో ఏకాభిప్రాయంకుదిరిందన్న వార్తలు ఇపుడు హల్‌చల్ చేస్తున్నాయి.

# బంగ్లా అరాచకాలకు యూనస్ ప్రభుత్వమే కారణం

## మాజీ ప్రధాని షేక్ హసీనా

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** బంగ్లాదేశ్‌లోనెలకొన్న అనిశ్చితికి ప్రధాని మహమ్మద్‌యూనస్ నాయకత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానిదేనని మాజీ ప్రధాని షేక్ హసీనా ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలనే లక్ష్యంగాచేసుకుని బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. న్యూయార్క్‌లో జరిగిన అవామీ లీగ్ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొన్న షేక్ హసీనా ప్రసంగిస్తూ బంగ్లాలో హిందూ దేవాలయాలు, చర్చిలు, ఇస్కాన్‌పై వరుసదాడుల నేపథ్యంలో యూనస్‌ప్రభుత్వంపై మండిపడ్డారు. తనపై సామూహిక హత్యల ఆరోపణలు వచ్చాయని, కేసులు కూడా నమోదు చేసారని కానీ వాస్తవానికి విద్యార్థి సంఘాలతోకలిసి పక్కాప్రణాళికతో సామూహిక హత్యలకు పాల్పడింది మహ్మద్‌యూనస్ వారే. సూత్రధారులని దేశంలో ఇలాగే లక్ష్యంగా చేసుకుంటున్నారని, చర్చిలు అనేక దేవాలయాలపై దాడులు జరుగుతున్నాయని వీటన్నింటికీ మాస్టర్‌మైండ్ యూనస్ అని ఆమె ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని హసీనా ప్రశ్నించారు.

తాను దేశాన్ని ఎందుకు వీడాల్సి వచ్చిందో ఆమె మరోసారి వివరించారు. తన తండ్రిలాగే తనను కూడా హత్య చేసేందుకు కుట్రలు జరిగాయని, వాటిని ఎదుర్కోవడం నాకు ఆరగంట సమయం పట్టదని నాభద్రతా సిబ్బంది కాల్పులు జరిపి ఉంటే ఎంతోమంది ప్రాణాలు కోల్పోయేవారని కానీ ఊచకోతనను నేను కోరుకోలేదని అన్నారు. అధికారం కోసం ఇక్కడే ఉంటే మారణహోమం జరిగేదన్నారు. ప్రజలను విచక్షణారహితంగా చంపేస్తుండటంతోనే దేశం విడిచి వెళ్లాలని నిర్ణయించుకున్నానని అందుకే ఆందోళనకారులపై కాల్పులు జరపద్దని నాభద్రతా సిబ్బందికికూడా చెప్పానన్నారు.



మరణాలుకొనసాగితే ప్రభుత్వ మనుగడ సాగదని లండన్‌లో ఉన్నమాజీ ప్రధాని ఖలీదాజియా కుమారుడు తారిక్ రెహమాన్ కూడా అన్నారు. దేశంలోమైనార్టీలు ఉపాధ్యాయులు, పోలీసులు అందరిపైనా దాడిచేసి చంపేస్తున్నారని, హిందువులు, బౌద్ధులు, క్రైస్తవులు



# భార్య తరపు బంధువులతో అమెరికా కొత్త ఉపాధ్యక్షుడు జెడివాన్స్

**వాషింగ్టన్, డిసెంబరు 3:** అమెరికా కొత్త ఉపాధ్యక్షుడు జెడివాన్స్ సతీమణి ఉష చిలుకూరి దంపతుల ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనా సాదాసీతాదా నీలిరంగు టీషర్ట్ ధరించినజెడివాన్స్ తనకుమారుడుని ఎత్తుకుని ఫోటోకు ఫోజులిచ్చారు. తనభార్య ఉషచిలుకూరి తరపు బంధువులతో సరదాగా గడిపారు. ఆ ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. గతవారం అమెరికాలో థ్యాంక్స్ గివింగ్‌డే సందర్భంగా ఈ ఫోటో దిగారు. ఈ ఫోటోని సిలికాన్‌వ్యాలీ వెంచర్ క్యాపిటలిస్టు ఆషా జెడేజా మోత్వాని ఎక్స్‌లో ట్వీట్‌చేసారు.

అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ తెలుగువారి అల్లుడే. ఆయన భార్య చిలుకూరి ఉషాబాల తెలుగు సంతతికి చెందినవారే కావడం విశేషం. 38 ఏళ్ల ఉషా అమెరికాలోజన్మించినప్పటికీ ఆమె తాతముత్తాతలది ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామం అని గ్రామపెద్దలుచెపుతున్నారు. చిలుకూరి ఉషాబాల ముత్తాత రామశాస్త్రి కొంతబూమిని గ్రామంలో ఆలయంకోసం దానంగా ఇచ్చారు. ఆ స్థలంలోనే గ్రామస్తుల సహకారంతో సాయిబాబా ఆలయం మండపం నిర్మించారు.

# అఖల్‌తక్త్ శిక్షాసేవలు ప్రారంభించిన అకాలీదళ్‌నేత

**అమృత్‌సర్, డిసెంబరు 3:** సిక్కుమతస్తుల అత్యున్నత కమిటీ అఖల్‌తక్త్ వేసిన శిక్షాసేలను మాజీ డిప్యూటి సిఎం సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ స్వర్ణదేవాలయంలో ప్రారంభించారు. సిక్కుమతాన్ని అపవిత్రంచేసే విధంగా అనుచిత లబ్దినిచేకూర్చా రన్న అభియోగాలపై ఆయనకు అన్ని సిక్కు మందిరాల్లోను, బాత్‌రూమ్‌లు శుభ్రం చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మంగళ వారం అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయంలో మంగళ వారం ఉదయం తన మెడచుట్టూ ఒక పలకం వేసుకుని బల్లెంచేతపట్టి శిక్షాసేవల్లో పాల్గొన్నారు. ఆయన వెంట ఆయన కేబినెట్‌లోచేసిన కొందరు సహచరులు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అకాలిదళ్ చీఫ్ ఒక వీల్‌ఛైర్‌లో కూర్చుని అమృత్‌సర్ స్వర్ణదేవాలయం ప్రధాన ద్వారం వద్ద కనిపించారు. సీనియర్ అకాలిదళ్ నాయకుడు బాదల్‌కు బావమరిది అయిన బిక్రమ్‌సింగ్ మజీతియా రణ్‌బీర్‌తరపున శిక్షాసే వలుప్రారంభించారు. స్వర్ణదేవాలయంలో వంటపాత్రలను శుభ్రంచేసారు. అఖల్‌తక్త్ బాదల్‌కు సేవాదార్ చేపట్టాలని, కిచెన్‌శుభ్రం చేయాలని ఆదేశించింది. అలాగే అనేకగురుద్వారాల్లో బాత్‌రూమ్‌లు కూడా కడగాలని ఆదేశించారు. దేరాసచ్చా సౌదా చీఫ్ గుర్మీత్‌రామ్‌రహీమ్‌కు అనుచిత లబ్దిచేకూర్చినందుకుగాను ఈ శిక్షనువేసారు. మతపరంగా ఆయన వ్యతిరేక కార్యకలాపాలకు పాల్ప డినట్లు అకల్‌తక్త్ చీఫ్ పేర్కొన్నారు.



# సుప్రీం న్యాయమూర్తిగా మన్‌మోహన్ నియామకం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మన్‌మోహన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి కల్పిస్తూ కొల్లిజియం చేసిన సిఫారసులకు కేంద్రం ఆమోదించింది. న్యాయమంత్రిత్వశాఖ అర్జున్ రామ్ మేఘ్‌వాల్ తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. మన్‌మోహన్ నియామకంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33కి పెరిగింది. వాస్తవానికి 34 మంది న్యాయమూర్తులు ఉండాలి. గతనెల 28వ తేదీ మన్‌మోహన్‌ను టాప్‌కోర్టుకు సిఫారసు చేసింది. ఇప్పటికీ సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల పదవుల్లో రెండు ఖాళీలున్నాయి. జస్టిస్ హిమాకోహ్లీ, మాజీ సిజెఐ చంద్రచూడ్ పదవీవిరమణలతో ఈ ఖాళీలను భర్తీచేస్తున్నారు. మన్మోహ్ ఆలిండియా హైకోర్టు న్యాయమూర్తుల సీనియారిటీలో రెండోస్థానంలో ఉన్నారు. ఢిల్లీ హైకోర్టులో అందరికంటే సీనియర్‌గా ఉన్నారు.

# తిరుపతిలో నిండిన జలాశయాలు

## -270రోజులకు తీరిన నీటి సమస్య



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఫెంగల్ తుఫాన్‌ప్రభావంతో నాలుగరోజులు కురిసన భారీ వర్షాలకు శేషాచలంకొండల్లోని సప్తగిరులపై ఉన్న ఐదు ప్రధాన తాగునీటి జలాశయాలన్నీ నిండిపోయాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు కొండపై పాపవినాశనం, గోగర్భమ్, ఆకాశగంగ, కుమారధార, పసుపుధార ప్రాజెక్టులు జలకళ సంతరించుకున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఉన్న జలాశయాల్లోని నీటి నిల్వలు 270 రోజులకు సరిపోతాయని టిటిడి అధికారులు తెలిపారు. ఐదు ప్రధాన జలాశయాలైన పాపవినాశనమ్ డ్యామ్ 697.14 మీటర్లు అడుగులుకాగా పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతోంది. ఇందులో నీటినిల్వసామర్థ్యం 5,240లక్షల గ్యాలన్లుకాగా ప్రస్తుతం 5,192. 54లక్షల గ్యాలన్లు నీరు ఉంది. గోగర్భమ్‌డ్యామ్ 2,894అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీటితో తొణికసలాడుతోంది. ఇందులో నిల్వసామర్థ్యం 2,833లక్షల గ్యాలన్లు నీరుకాగా పూర్తిస్థాయిలో ఉంది. ఆకాశగంగ డ్యామ్ 864.50మీటర్లుకాగా పూర్తిస్థాయిలో నీరు చేరింది. నిల్వ సామర్థ్యం 685లక్షల గ్యాలన్లునీరు. ఇక ప్రధాన పెద్ద జలాశయాలు కుమారధార ప్రాజెక్టు 895.50 మీటర్లుకాగా పూర్తిస్థాయిలో నీరుచేరింది. ఇందులో నిల్వసామర్థ్యం 4,258.98 లక్షల గ్యాలన్లు నీరు ఉంది. పసుపుధార డ్యామ్ 896. 50మీటర్లుకాగా పూర్తిస్థాయిలో నీటితో కళకళలాడుతోంది. ఇందులో 1287.51లక్షల గ్యాలన్లు నీరు నిల్వ సామర్థ్యం కాగా ప్రస్తుతం 986. 31లక్షల గ్యాలన్లు నీరు నిల్వవుంది. రెండురోజుల క్రిందట భారీ వర్షాలకు గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం గేట్లు తెరిచి నీటిని బయటకు విడుదలచేశారు. ప్రస్తుతం ఐదు ప్రధాన జలాశయాలు వరదనీటితో పూర్తిగా నిండుకున్నాయి. పసుపుధారడ్యామ్‌లో 2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం ఉంది.

## వీరబద్ర ఎక్స్‌పోర్టు రొయ్యల శుద్ధి కంపెనీ సీజ్

### -హర్షం వ్యక్తం చేసిన ప్రజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో డిసెంబర్ 3 ప్రభాతవార్త** కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులచే నిర్వహిస్తూన వీరబద్ర ఎక్స్ పోర్టు రొయ్యల శుద్ధి కేంద్రాన్ని మంగళవారం సీజ్ చేసారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా ఇరవై టన్నుల ఐస్‌ప్లాంట్ నిర్వహిస్తూ అదికారులను మబ్బ పెట్టి దందా చేస్తూన్న వీరబద్ర రొయ్యల శుద్ధి కేంద్రాన్ని సీజ్ చేసారు. కాకినాడ జనసేన పార్లమెంటరీ ఎన్నికల ఇన్‌చార్చ్ , మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ పిర్యాదు మేరకు సీజ్ చేసామని అదికారులు తెలిపారు. సీజ్ చేయటం పట్ల ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామస్తులు సమాజానికి మంచి పరిణామమని హర్షం వ్యక్తంచేసారు. మల్లాడి కాలుష్య నియంత్రణ మండలిలో పిర్యాదుచేసిన వెంటనే చైర్మన్ పి క్రిష్ణయ్య ప్రత్యేక చర్యలు చేపట్టి సీజ్ చెయ్యటం జరిగింది. అదికారాన్ని దుర్వి నియోగం చేస్తూ సమాజానికి నష్టం చేకూరే విదంగా ఎవరు ప్రవర్తించినా ఖఠిన చర్యలు ఉంటాయని కాలుష్యనియంత్రణాదికారి తెలిపారు.

## బెజవాడలో దారుణం .. అప్పుడే పుట్టిన పాపను చెత్త కుప్పలో వదిలేసిన తల్లి

**విజయవాడ డిసెంబర్ 03 ప్రభాతవార్త ప్రతినిధి:** బెజవాడలో దారుణం జరిగింది. ఏ తల్లికి ఏం కష్టమొచ్చిందో ఏమో తెలియదు గాని అప్పుడే పుట్టిన బిడ్డను చెత్తకుప్పల్లో పడేసి వెళ్ళిపోయింది. కనీస మానవత్వంతో ఆలోచించని ఆ తల్లి ప్రేగు తెంచుకొని పుట్టిన బిడ్డను చెత్తలో పడేసింది. విజయవాడలో వెలుగులోకి వచ్చింది. బెజవాడలో అప్పుడే పుట్టిన పాపను చెత్త కుప్పలో పడేసిన ఈ అమానుష ఘటన చోటుచేసుకుంది. నగరంలోని న్యూ రాజరాజేశ్వరిపేటలో ఈ ఘటన జరిగింది. సాయిబాబా గుడి సమీపంలో ఉన్న చెత్తలో అప్పుడే పుట్టిన పాపను వదిలేసి వెళ్లిపోయింది ఓ కసాయి తల్లి . తెల్లవారుజామున ఏడుపులు విని పించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని చుట్టుపక్కల వారిని ఆరా తీశారు. ఏ వివరాలు తెలియకపోవడంతో పాపను ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## తెలుగు రాష్ట్రాల నుండి శబరిమలకు మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 3,ప్రభాతవార్త** కేరళలోని శబరిమలలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాచిగూడ-కొట్టుం వెళ్లే నెంబర్ 07133 ప్రత్యేక రైలు ఈ నెల 5,12,19,26వ తేదీల్లో ప్రతి గురువారం మద్యాహ్నం 3.40 గంటలకు కాచిగూడ నుంచి బయలుదేరి, శుక్రవారం సాయంత్రం 6.50గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07134ప్రత్యేక రైలు ఈ నెల 6,13,20,27వ తేదీల్లో శుక్రవారాల్లో రాత్రి 8.30గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి శనివారం రాత్రి 11.40గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గమద్యలో ఈ రైళ్లు షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, కోయంబత్తూర్, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం స్టేషన్లలో నిలుస్తాయి. హైదరాబాద్- కొట్టయం- హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు : హైదరాబాద్ నుంచి కొట్టాయాం వెళ్లే నెంబర్ 07135ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 3,10,17,24,31వ తేదీల్లో మంగళవారాల్లో మధ్యాహ్నం 12గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి బుధవారం సాయంత్రం 4.10గంటలకు కొట్టయాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయాం నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07136ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 4,11,18,25వ తేదీల్లో బుధవారాల్లో సాయంత్రం 6.10గంటలకు కొట్టయాం నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.45గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమద్యలో బేగంపేట, లింగంపల్లి, శంకర్‌పల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, యాద్గీర్, క్రిష్ణా, రాయచూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూర్, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం స్టేషన్లలో నిలుస్తాయి.

## తిరుమలలో విరిగిపడిన కొండచరియలు

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా మూడురోజులు భారీ వర్షం కురిస్తే తిరుపతి నుండి తిరుమలకు వచ్చే రెండో ఘాట్‌లో ప్రయాణం భయంగానే ఉంటుంది. గత మూడురోజులుగా ఫెంగల్ తుఫాన్‌తో భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షాలకు తిరుమల కొండల్లోంచి ప్రవహించిన వరదనీటికి రెండో ఘాట్‌లో మట్టికొట్టుకువచ్చి చెట్లు విరిగిపడ్డాయి. కొండచరియలు జారిమట్టితో సహా మంగళవారం ఉదయం ఘాట్‌లో రోడ్డుపై పడ్డాయి. దీంతో రెండోఘాట్‌లో తిరుమలకు 5కిలోమీటర్లు దూరంముందుగానే లింకురోడ్డు సమీపంలో కొండచరియలు విరిగిపడ్డాయి. తిరుమలకు వచ్చే వాహనాలకు అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న టిటిడి విజిలెన్స్, అటవీశాఖ సిబ్బంది మట్టి, బండరాళ్ళను తొలగించారు.

# తిరుపతి సమాచారం

## శ్రీవారికి సుప్రభాతసేవ రద్దు

### - 16 నుండి గోదా తిరుప్పావై పారాయణం



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా స్వామివారిని నిద్ర నుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు ,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 16వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2025 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

## జాతీయస్థాయి పోటీల్లో టిటిడి విజిలెన్స్ అధికారులకు పతకాలు



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటకలో జరిగిన అఖిలభారత పోలీస్ లాన్‌టెన్నీస్ ఛాంపియన్‌షిప్‌లో టిటిడి నిఘాభద్రత అధికారులు ప్రతిభ కనబరచి పతకాలు అందుకున్నారు. నవంబర్ 26వతేదీ నుండి 30వతేదీ వరకు ఐదురోజులు కర్నాటక బెంగుళూరు కబ్బన్‌పార్కులోని రాష్ట్ర లాన్‌టెన్నీస్ స్టేడియంలో జరిగిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ 25వ అఖిల భారత పోలీసు లాన్‌టెన్నీస్ 2024ను నిర్వహించింది. ఈ పోటీల్లో 20రాష్ట్ర పోలీసు బృందాలు,పారామిలటరీ బలగాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో టిటిడి విజిలెన్స్ వింగ్ విజిఒ ఎస్టీవి రామ్‌కుమార్, విజిఒ ఆల్లం సురేంద్ర పతకాలు సాధించారు. వీరిద్దరినీ మంగళవారం టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

## సామాన్యభక్తుడిలా సర్వదర్శనం క్యూలైన్లలో చైర్మన్ నాయుడు

### - భక్తుల సమస్యలు వింటూ సానుకూల ఓదార్పు





**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తుల సంఖ్య అధికంగానే ఉండటంతో మంగళవారం నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లలో టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి సామాన్యభక్తుల్లాగా వెళ్ళి పరిశీలించారు. ఆకస్మికంగా భక్తుల రద్దీతో బాటు వెలుపల క్యూలైన్లలో భక్తులు వేచివుంటున్న సమయం, వారికి అందుతున్న సౌకర్యాలు, వైకుంఠమ్ కూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను తనిఖీ చేశారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం క్యూలైన్లలో భక్తులకు టిక్కెట్ స్కానింగ్, ఎంత సమయం కంపార్టుమెంట్లో ఉన్నారు, వారికి అందుతున్న సౌకర్యాలపై స్వయంగా గమనించారు. దర్శనాల క్యూలైన్లు మరింత దగ్గరగా ఉండేలా చూడాలని పలువురు భక్తులు చైర్మన్ నాయుడుకు విజ్ఞప్తి చేశారు. త్వరగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని, సామాన్యభక్తుల కష్టాలు చూడాలని పలువురు భక్తులు సూచించారు. వీటన్నిటిపై సానుకూలంగా వినిపించుకున్న చైర్మన్ బిఆర్ నాయుడు అధికారులతో చర్చించి తగిన విధంగా చర్యలు తీసుకుంటామని, ఏర్పాట్లు చేపడతామని తెలిపారు.

ఈ తనిఖీల్లో చైర్మన్ వెంట బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, వైకుంఠమ్ ఏవిఎస్ఒ విశ్వనాథ్ ఉన్నారు.

## అమరావతి నిర్మాణానికి సిఎం చంద్రబాబుకు రూ.1 కోటి విరాళం ఇచ్చిన విజయలక్ష్మి



సిఎం చంద్రబాబుకు రూ.1 కోటి విరాళం ఇస్తున్న ఇందుపల్లికి చెందిన విజయలక్ష్మి

**విజయవాడ, డిసెంబర్ 3 ,ప్రభాతవార్త ప్రతినిధి:.** కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఇందుపల్లికి చెందిన కోగంటి ఇందిరాదేవి కుమార్తె పి విజయలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1 కోటి విరాళంగా అందించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి ఈ మేరకు చెక్కును ఇచ్చారు. ప్రస్తుతం హైదారాబాద్ ఫిల్మ్‌నగర్‌లో నివాసం ఉంటున్న విజయలక్ష్మి అమరావతి నిర్మాణంలో తాము సైతం భాగస్వాములం కావాలనే ఉద్దేశంతో రూ.1 కోటి విరాళంగా ఇచ్చామన్నారు. తమ తల్లి ఇందిరాదేవికి పేరిట ఆవిడ కోరిక నెరవేర్చేందుకు హైదరాబాద్‌లో తమకున్న స్థలాన్ని అమ్మి విరాళం ఇస్తున్నట్టు పి విజయలక్ష్మి చెప్పారు.

విజయలక్ష్మి త్యాగనిరతిని, స్ఫూర్తిని ముఖ్యమంత్రి అభినందించారు. స్థలం అమ్మి తల్లిపేరిట రాజధాని నిర్మాణం కోసం ఇచ్చిన విరాళం చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. కోగంటి ఇందిరాదేవి గతంలో సినీ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్‌గా ఉన్నారు. గతంలో విజయనగరంలో గోశాలకు విజయలక్ష్మి, ఇందిరాదేవి విరాళాలు ఇచ్చారు. విజయలక్ష్మి రూ.1 కోటి విరాళం చెక్కును తమ బంధువైన కె రవీంద్రకుమార్‌తో కలిసి ముఖ్యమంత్రికి అందజేశారు.

## సురక్షిత ప్రయాణానికి సహకరించండి!

### - యాత్రికులలకు రైల్వే శాఖ విజ్ఞప్తి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 3,ప్రభాతవార్త** సురక్షిత రైలు ప్రయాణానికి ప్రతిఒక్క ప్రయాణికుడు సహకరించాలని రైల్వే శాఖ యాత్రికులకు విజ్ఞప్తి చేసింది. గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలలోని భక్తులు ప్రస్తుత సీజన్‌లో వివిధ ప్రాంతాల నుంచి కేరళ రాష్ట్రం శబరిమలలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునే నిమిత్తం భక్తులు రైలు మార్గం ద్వారా శబరిమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. రైలు ప్రయాణికుల భద్రతకై దక్షిణ మద్య రైల్వే యాత్రికులందరి ప్రయోజనం కోసం అనేక శబరిమలై ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ ప్రత్యేక రైళ్లు జోన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, కాకినాడ, తిరుపతి, మచిలీపట్నం, నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి బయలుదేరి మార్గమద్యలో పలు స్టేషన్లలో ఆగుతాయి. ఈ సందర్భంలో రైలు ప్రయాణాన్ని సురక్షితంగా చేయడంలో రైలు ప్రయాణికుల సహకారాన్ని రైల్వే సవినియంగా కోరుతోంది. రైళ్లలో కర్పూరం వెలిగించరాదని రైలు వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తుంది. యాత్రికులు రైళ్ల కోచ్‌ల లోపల పూజా విధానంలో భాగంగా కర్పూరం వెలిగించడం, హారతి ఇవ్వడం, అగరుబత్తులు/సాంబ్రాణి పుల్లలు వెలిగించడం వంటి చర్యలు చేస్తున్నట్లుగా రైల్వే దృష్టికి వచ్చిందని, రైళ్లలో లేదా ఇతర రైల్వే ప్రాంగణాల్లో మండే స్వభావం గల పేలుడు పదార్థాలతో ప్రయాణం చేయడం వాటిని ఏ రూపంలోనైనా వెలిగించడాన్ని రైల్వే శాఖ ఖచ్చితంగా నిషేదించిందని ఈ తరహా చర్యలు భద్రతకు తీవ్ర ముప్పును కలిగించి అగ్ని ప్రమాదాలకు దారితీసి మానవ ప్రాణాలకు ముప్పు, రైల్వే ఆస్తులకు నష్టం వాటిల్లిస్తాయని కావున రైళ్లలో ఈ తరహా చర్యలకు పాల్పడటం 1989రైల్వే చట్టంలోని సెక్షన్లు 67,154,164,165 ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణించబడతాయి.

## ప్రతి ఇంటికి ఫైబర్ నెట్: చైర్మన్ జీవి రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్‌ను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి సూచించినట్లు రాష్ట్ర ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డితెలిపారు. రాష్ట్ర ఫైబర్ నెట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి జీవి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు ను వెలగపూడి సచివాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియ జేశారు.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి రాష్ట్రంలో ఫైబర్ నెట్ లో జరిగిన, జరుగుతున్న పరిణామాలను వివరించినట్లు తెలిపారు.. పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఏపీ ఫైబర్ నెట్ సేవలను రాష్ట్రంలో విస్తృత పరచాలని సూచించారన్నారు. అలానే కనెక్టివిటీని పెంచుతూ ప్రజలకు అందుబాటులో తీసుకు రావాలని సూచించారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సేవలు అందించాలని దానికి ప్రణాళిక రూపొందించాలని చెప్పారన్నారు.

## 6న పద్మావతి అమ్మ పంచమీతీర్థం

### - సాఫీగా ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాత వార్తప్రతినిధి:** పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతి అమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాల్లో ఎంతో విశిష్టమైన అమ్మవారి పంచమీతీర్థం ఘట్టం 6వతేదీ శుక్రవారం జరగనుంది. ఈ చివరిఘట్టంలో పవిత్రమైన పుష్కరిణి స్నానాలకు భక్తులు తిరుపతి, తిరుచానూరు పరిసరాల్లోనుండేగాక తమిళనాడు, నెల్లూరు జిల్లా వాసులు భారీగా తరలివస్తారు. ఈ కారణంగా భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ ఏర్పాట్లను మంగళవారం ఉదయం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, టిటిడి సిఇ సత్యనారాయణ, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, విజిఒ సదాలక్ష్మి ,ఏవిఎస్ఒ సతీష్‌కుమార్ పరిశీలించారు. పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు క్యూలైన్లు, హోల్డింగ్ ప్రాంతాలతోబాటు ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు పరిశీలించారు. పంచమీతీర్థం పుణ్యఘడియలు రోజంతా ఉండటంతో భక్తులు ఎక్కడా ఆతృతపడకుండా ప్రశాంతంగా పుణ్యస్నానాలా చరించాలన్నారు. పుష్కరిణిలో 12వేలమంది భక్తులు ఒక్కసారిగా పుణ్యస్నానాలాచరించే అవకాశం ఉందన్నారు. ఇలా రెండు విడుతలుగా భక్తులను అనుమతించి స్నానమాచరించే ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా 1,800మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులునిర్వహిస్తారు. వెయ్యిమంది శ్రీవారిసేవకులు భక్తులకు సేవలందిస్తారు. తిరుచానూరుకు ప్రవేశించే ప్రధాన మార్గాలు ట్రాఫిక్ మళ్ళిస్తున్నారు. లోపలకు .బయటకు వాహనాలు రాకుండా బారీకేడ్లుతో మూసేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు 48 గంటల పాటు మద్యం దుకాణాలు బంద్

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కారణంగా 48 గంటల పాటు మద్యం షాపులు బంద్ కానున్నాయి. ఉమ్మడి ఉభయ గోదావరి(అయిదు జిల్లాలు) జిల్లాల్లో డిసెంబర్ 5న టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కేంద్రాలకు దగ్గరగా ఉన్న వైన్ షాపులను డిసెంబర్ 3 సాయత్రం 4 గం. నుంచి 5వ తేదీ సాయంత్రం 4 వరకు మూసివేయనున్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సర్వం సిద్ధమైంది. డిసెంబర్ 5న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ కారణంగా ఉభయ గోదావరి జిల్లాల్లో 48 గంటల పాటు మద్యం దుకాణాలను మూసివేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాల్లో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి గురువారం సాయంత్రం 4 గంటల వరకు మద్యం షాపులు మూసివేయనున్నారు. పోలింగ్ కేంద్రాలకు సమీపంలోని వైన్ షాపులను బంద్ చేయాలని ఆదేశించారు. టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలనే ఉద్దేశంతో మద్యం షాపుల్ని మూసివేయాలని ఆదేశించామని ఎన్నికల ప్రధానాధికారి ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఐదు జిల్లాల పరిధిలో 16,737 మంది ఓటర్లు ఉండగా 116 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కాకినాడ జిల్లాలో 3418 మంది ఓటర్లు ఉండగా, 22 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. డిసెంబర్ 5వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను కాకినాడ జేఎన్ టీయూలోని బీఆర్ అంబేడ్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లో భద్రపరుస్తారు. ఏపీ మద్యం విక్రయాల్లో ఉల్లంఘనలపై భారీగా జరిమానాలు విధిస్తూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు బెల్ట్ షాపులపై విమర్శలు రావడంతో ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు ప్రారంభించింది. ప్రైవేట్ మద్యం దుకాణదారులు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యాన్ని విక్రయిస్తే మొదటి సారి రూ.5లక్షల జరిమానా విధిస్తారు. రెండో సారి అదే నేరానికి పాల్పడితే షాప్ లైసెన్స్ రద్దు చేస్తారు. లైసెన్స్ మంజూరు చేసిన దుకాణంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయిస్తే మొదటి సారి నేరానికి రూ.5లక్షల జరిమానా విధిస్తారు.


## గోవిందుని పాదాలు ఊరేగింపు



**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక ఉత్సవాల్లో ,పర్వదినాల్లో జరిగే వాహనసేవల ఊరేగింపు సమయంలో అలంకరించే బంగారు పాదాలను తిరుచానూరు పద్మావతి అమ్మవారికి అలంకరించేందుకు తిరుమల నుండి పంపారు. బంగారుపాదాలకు ముందుగా ఆలయంలో పూజలు చేసి అనంతరం బంగారుపాదాలను తిరుపతికి అక్కడ నుండి తిరుచానూరుకు తీసుకెళ్ళారు. ఈ పాదాలను అమ్మవారికి అలంకరించనున్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు అధికారులు పాల్గొన్నారు.

## సౌదీలో చిక్కుకున్న యువతను స్వదేశానికి తీసుకొస్తాం

### - ఎన్.ఆర్.ఐ సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన 16 మంది యువకులు సౌదీ అరేబియాలో చిక్కుకున్నారు. ఏజెంట్ల ద్వారా మోసపోయిన జిల్లా యువకులను తిరిగి సొంత ప్రాంతాలకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని ఎన్.ఆర్.ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఏ పీ ఎన్ ఆర్ టి విభాగం ద్వారా సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయంతో ఇప్పటికే సంప్రదింపులు జరుపుతున్నాం. జిల్లా ఇన్చార్జ్ మంత్రి హోదాలో స్థానిక జిల్లా కలెక్టరును అప్రమత్తం చేశాం. జిల్లా కలెక్టరును విదేశాంగ శాఖ ఉన్నతాధికారులతో ఈ విషయంపై సంప్రదింపులు జరపాల్సిందిగా ఆదేశాలు ఇచ్చాం. బాధితుల బంధువులు ఆందోళన చెందవద్దని వారిని త్వరగా ఇంటికి తీసుకొస్తామని హామీ ఇస్తున్నాం. మా కార్యాలయం ద్వారా సౌదీ అరేబియా లోని తెలుగు సంఘాలతో సంప్రదింపులు జరిపి వారు క్షేమంగా ఉండేలా, వారికి భారత ఎంబసీ భోజనాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నాం. మా శాఖ అధికారులు ఎప్పటికప్పుడు విదేశాంగ శాఖ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపు తున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గారు, ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో ఈ అంశంపై చర్చించి చర్యలు చేపట్టాం. అక్కడే ఉన్న తెలుగు సంఘాల సహకారం తీసుకుంటాం. వీలైనంత త్వరగా స్వస్థాలకు తీసుకువస్తామన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుకు అధ్యయనం,త్వరలో శుభవర్తమానం

### - ఎపిఎస్ ఆర్టీసి చైర్మన్ కొనకళ్ల నారాయణ

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేసేందుకు అధ్యయనం చేస్తున్నట్లు ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ తెలిపారు. త్వరలోనే మహిళలకు మంచివార్త చెబుతామని చెప్పారు. మరికొన్ని రోజుల్లో ఉచిత బస్సు పథకంపై విధివిధానాలు ప్రకటించి, పథకం అమలు చేస్తామన్నారు.మంగళవారం విజయవాడ బస్ డిపోలో నూతన బస్ సర్వీసులను కొనకళ్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 1,600 నూతన బస్సులు కొనుగోలు చేసేందుకు ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు. వీటిలో ఇప్పటికే 900 బస్సులు అందుబాటులోకి వచ్చాయని ఆయన వెల్లడించారు. కొత్తగా కొనుగోలు చేస్తున్న 1,600 బస్సులను రాష్ట్రవ్యాప్తంగా నడపనున్నట్లు ఆర్టీసీ చైర్మన్ తెలిపారు. ఆర్టీసీని తిరిగి లాభాల బాటలోకి తీసుకువెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు కొనకళ్ల చెప్పారు. ఇందుకు ఆర్టీసీ జోనల్ చైర్మన్లు, అధికారులతో కలిసి కార్యాచరణ రూపొందించినట్లు కొనకళ్ల వెల్లడించారు. ముందుగా దెబ్బతిన్న బస్టాండ్లలో అభివృద్ధి పనులు చేపడతామని ఆయన చెప్పారు. ఏపీలో ఎలక్ట్రికల్ బస్సులను పెద్దస్థాయిలో నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రైవేటు బస్సులకు దీటుగా ప్రజలకు ఆర్టీసీ ద్వారా మెరుగైన సేవలు అందిస్తామని ఆయన వెల్లడించారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం. ఆర్టీసీ కార్మికులకు సైతం న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# అమరావతి నిర్మాణ పాత పనుల టెండర్లు రద్దు : మంత్రి పి.నారాయణ

## ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ నివేదిక మేరకు నిర్ణయం



**విజయవాడ, నవంబరు 3, ప్రభాత వార్త ప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. అమరావతి పనులకు మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. అమరావతిలో ఆగిన పనులపై ఇంజినీర్లతో కమిటీ వేశామని చెప్పారు. కమిటీ నివేదిక మేరకు టెండర్లు రద్దు చేసి, మళ్లీ పిలిచేందుకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. రూ.11,471 కోట్లతో అమరావతిలో పనులు చేపట్టాలని నిర్ణయించినట్టు మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతిలో నిర్మించిన ఆస్తులకు గత ప్రభుత్వ హయాంలో రూ.286 కోట్ల మేర నష్టం వాటిల్లిందని అన్నారు. రహదారుల ధ్వంసం కారణంగా మరో రూ.150 కోట్ల నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ టెండర్లు పిలవడం ద్వారా రూ.452 కోట్ల మేర అదనపు జీఎస్టీ భారం పడుతుందని వివరించారు. 01419 మధ్య మిగిలిన పనుల విలువ రూ.7,391 కోట్లు అని మంత్రి నారాయణ వెల్లడించారు. టెండర్ల ద్వారా పనుల విలువ రూ.2,507 కోట్ల మేర పెరిగిందని... గత ప్రభుత్వం పనులు చేసి ఉంటే, ప్రస్తుత ప్రభుత్వంపై ఈ భారం తగ్గేదని అన్నారు. ఇక, ట్రంక్ రోడ్ల నిర్మాణానికి రూ.461 కోట్ల మేర ధర పెరిగిందని, అమరావతిలో 320 కిలోమీటర్ల మేర ప్రధాన రహదారులు, 1200 కిలోమీటర్ల మేర లేఅవుట్ రోడ్లు పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. అసెంబ్లీ భవనం, హైకోర్టు భవనం, 5 పరిపాలనా భవనాలు, 3,600 అపార్ట్ మెంట్లు పూర్తికావాల్సి ఉందని మంత్రి నారాయణ వివరించారు. రాజధానికి సంబంధించి సాంకేతిక, న్యాయపరమైన అంశాలన్నీ పూర్తర్యాయని, నెలాఖరులో అన్ని టెండర్లు పిలిచి వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

మూడేళ్లలో పనులన్నీ పూర్తి చేసేలా కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.

రాజధాని పనులకు గతంలో రూ.41 వేల కోట్ల మేర అంచనాలు రూపొందించామని,

ఇప్పుడు ఆ పనులకు మరో 30 శాతం మేర అదనంగా ఖర్చవుతుందని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ 'సమగ్ర శిక్షా'కు జాతీయ అవార్డు

### - రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న సమగ్ర శిక్షా ఎస్పీడీ.శ్రీనివాసరావు



రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సమగ్ర శిక్షా ఎస్పీడీ.శ్రీనివాసరావు

**విజయవాడ ప్రభాకర్ ప్రతినిధి డిసెంబర్ 3 :** దివ్యాంగుల హక్కుల చట్టం, దివ్యాంగుల కోసం ఇతర పథకాల అమలులో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షాకు జాతీయ స్థాయి అవార్డు వరించింది. ఈ అవార్డును గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారి చేతుల మీదుగా సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అందుకున్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో మంగళవారం భారత ప్రభుత్వ సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ దివ్యాంగ సాధికారత విభాగం (దివ్యాంగ జన్) ఆధ్వర్యంలో జరిగిన 'నేషనల్ అవార్డ్స్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ 2024 కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బెస్ట్ స్టేట్ ఇన్ ఇంప్లిమెంటింగ్ ది రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ యాక్ట్ అవార్డును సాధించింది. ఈ కీర్తిని సాధించడంలో పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా దిశానిర్దేశంలో సహిత విద్యా విభాగం ప్రముఖ పాత్ర పోషించింది. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ గారు, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు. , సమగ్రశిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ।తిళీ , సహిత విద్యావిభాగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అవార్డు అందుకున్న సందర్భంగా సహిత విద్యా విభాగం సమగ్ర శిక్షా సిబ్బందికి స్వీట్లు పంచారుఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా దివ్యాంగులకు సరైన విద్యా అవకాశాలు అందించడంలో ముందంజలో ఉంది. ఇందులో భాగంగా దివ్యాంగ విద్యార్థులకు డిజిటల్ విద్యా విధానం, ఇంటర్నెట్ ఆధారిత టూల్స్ ద్వారా సమానమైన విద్యా అవకాశాలను అందించడం ద్వారా గ్లోబల్ స్థాయిలో ప్రశంసలు పొందింది. ఇన్ క్లూజీవ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా ఉత్సవాలు విజయవంతమయ్యాయి. ఈ కార్యక్రమాలు, దివ్యాంగుల సామాజిక హక్కుల పట్ల అవగాహన పెంచడం, వారి సాధికారతను పెంపొందించడం వంటి ముఖ్యమైన అంశాలపై దృష్టి పెట్టాయి.

# జగన్ హయాంలో ఇసుక, మద్యం,బియ్యం రవాణాల్లో అవకతవకలు : మంత్రి పయ్యావుల



**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వ హయంలో ఐదేళ్లలో మద్యంలో ఇసుక , మద్యం, బియ్యంలో అనేక అవకతవకలు జరిగాయని,వాటిని స్టీమ్ లైన్ చేస్తున్నామని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. .బియ్యం రవాణాకు సంబంధించి మంత్రి పయ్యావుల కేశవ్ వియ్యంకుడిపై మాజీ మంత్రి పేర్నినాని పలు ఆరోపణలు చేసారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ పేర్నినానికి తీవ్రస్థాయిలో ప్రత్యుత్తరమిచ్చారు..మా వియ్యంకుల కుటుంబం మూడు తరాలుగా బాయిల్డ్ రైస్ ఎగుమతి వ్యాపారం చేస్తున్నారు. ముడిబియ్యం వ్యాపారం చేయరు.. స్టీమ్ రైస్ మాత్రమే ఎగుమతులు చేస్తార్హు అని మంత్రి స్పష్టం చేశారు. మంగళవాం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పయ్యావుల మాట్లాడుతూ.. కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోనే తన వియ్యంకులు వ్యాపారం చేస్తున్నారని తెలిపారు.ఏపీలో గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. మాజీ మంత్రులు పేర్ని నాని, అంబటి రాంబాబుకు అనుమానం ఉంటే చెక్ పోస్ట్ పెట్టుకుని ప్రతి బ్యాగ్‌ను తనిఖీ చేసుకోవచ్చని అందుకు తానే అనుమతులు ఇప్పిస్తానని తెలిపారు. వాళ్లు చేసేది పారాబాయిల్డ్ రైసు వ్యాపారం మాత్రమే అని మంత్రి తేల్చిచెప్పారు.

# మర్రిపాడులో పిడుగు పడి ఒకరు మృతి

**సంగం డిసెంబర్ 3 ప్రభాతవార్త :** సంగం మండలం మర్రిపాడు గ్రామం పంట పొలాల్లో పిడుగు పడి చిట్టిబోయిన వెంకటేశ్వర్లు అనే రైతు మృతి చెందాడు. ఆయన భార్య పరిస్థితి విషమంగా ఉంది. పంటపొలాలలో పనిచేస్తుండగా పిడుగు పడడంతో ఆ దుర్ఘటన జరిగింది. ఈ సంఘటనతో మర్రిపాడులో విషాధ ఛాయలు అలముకున్నాయి.

# లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ ముత్తుకూరు తహశీల్దార్

**ముత్తుకూరు,(నెల్లూరు) డిసెంబర్ 3, ప్రభాతవార్త :** ముత్తుకూరు తాహసిల్దార్ కార్యాలయం పై ఏసీబీ డీఎస్పీ శిరీష ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు. ముత్తుకూరు మండలానికి చెందిన వెంకటరమణయ్య అనే రైతు తన తల్లి కాంతమ్మకు సంబంధించిన పొలానికి అడంగల్‌లో సవరణలు చేసేందుకు ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించారు. అడంగల్‌లో తప్పుగా పడిన నోషనల్ నంబర్‌ను తీసి ఖాతా నంబర్‌గా అప్డేట్ చేసేందుకు పాస్ బుక్కులు మంజూరుకు ముత్తుకూరు తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి రూ. 25 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ రైతు పొలం వివరాలను 1బి ఎక్కించేందుకు తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి లంచం డిమాండ్ చేశారు. రైతు అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసిబి డిఎస్పి శిరీష తహశీల్దార్ లంచం తీసుకుంటుండగా వచ్చి పట్టుకున్నారు.

# వివేకా హత్యకేసు విచారణ ముమ్మరం

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధిః:** ప్రభుత్వ ఆదేశాలతో మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసును పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇందులో భాగంగా వైఎస్ వివేకానందరెడ్డి ఒకప్పటి పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదుపై పోలీసు విచారణ ముమ్మరం చేశారు. విచారణకు రావాలంటూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి బావమరిది ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డితో పాటు, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి బాబాయ్ వైఎస్ మనోహర్‌రెడ్డి, తమ్ముడు అభిషేక్‌రెడ్డికి నోటీసులు ఇచ్చారు. వైఎస్సార్ ట్రస్ట్ ఛైర్మన్ జనార్దన్‌రెడ్డి, న్యాయవాది ఓబుల్‌రెడ్డికి కూడా నోటీసులు జారీ చేశారు. వీరే కాకుండా మరో ఐదుగురు సాక్షులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 5న విచారణకు రావాలని పేర్కొన్నారు. పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ సీఆర్పీసీ 160 కింద నోటీసులు జారీ చేశారు. గత ఏడాది డిసెంబర్ 15న కృష్ణారెడ్డి ఫిర్యాదుతో వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసు నమోదైంది. ప్రభుత్వ ఆదేశాలతో ఈ కేసుపై మళ్లీ విచారణ చేస్తున్న పోలీసులు పది రోజుల కిందట పీఏ కృష్ణారెడ్డి ఈ కేసు అంశంపై డీఎస్పీ మురళీనాయక్ విచారించి వాంగ్మూలం నమోదు చేశారు. తాజాగా మరో పది మందిని విచారించేందుకు నోటీసులు ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. వైఎస్సార్సీపీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి వివేకా పీఏ కృష్ణారెడ్డి, బాధితులు విచారణ అధికారులపైనే ఎదురు కేసు పెట్టారనే ఆరోపణలు అప్పట్లో వినిపించాయి. ఈ కేసుకు సంబంధించి దివంగత వివేకానంద కుమార్తె ఇటీవల హోంమంత్రి వంగలపూడి అనితను కలుసుకున్నారు.కేసుకు సంబంధించి విచారణ చేపట్టాలని కోరారు.

# హోంగార్డుల వ్యాజ్యాలపై తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు

**విజయవాడ డిసెంబర్ 03 ప్రభాతవార్త ప్రతినిధి:** కానిస్టేబుళ్ల ఎంపికలో తమను ప్రత్యేక క్యాటగిరీగా పరిగణించాలని కోరుతూ భారీ సంఖ్యలో హోంగార్డులు దాఖలు చేసిన వ్యాజ్యాలపై సోమవారం హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వు చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.సుబ్బారెడ్డి ప్రకటించారు. అంతకు ముందు జరిగిన విచారణలో పిటిషనర్ల తరపు న్యాయవాదులు శీనాకుమార్, శివరాం, ఆంజనేయులు తదితరులు వాదనలు వినిపించారు. పోలీసు శాఖలో ఎన్నో ఏళ్లుగా హోంగార్డులుగా సేవలు అందిస్తున్నారు. కానిస్టేబుళ్ల ఎంపికలో వారిని ప్రత్యేక క్యాటగిరీగా చూడాలి తప్ప అర్హత విషయంలో సాధారణ అభ్యర్థులతో సమానంగా చూడటానికి వీల్లేదు. కానిస్టేబుల్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్లలో హోంగార్డులకు 1167 పోస్టులు కేటాయించారు. ప్రాథమిక పరీక్షలో 382 మంది మాత్రమే అర్హత సాధించారు. మిగిలిపోయిన పోస్టులను జనరల్ క్యాటగిరీ కింద భర్తీ చేస్తున్నారు. దీంతో హోంగార్డులకు తీవ్ర నష్టం జరుగుతుంది అని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు నియామక బోర్డు తరపున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. ప్రాథమిక రాతపరీక్షలో అర్హత మార్కులు సాధించని హోంగార్డు అభ్యర్థులు ప్రస్తుత వ్యాజ్యాలను దాఖలు చేశారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఒసారి నోటిఫికేషన్ జారీచేశాక ఎంపిక ప్రక్రియ మధ్యలో నిబంధనలను మార్చడానికి వీల్లేదన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొని వ్యాజ్యాలను తోసిపుచ్చాలని కోరారు.

పోలీసు కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్షలో తమను ప్రత్యేక క్యాటగిరీగా పరిగణించాలని, సాధారణ అభ్యర్థులకు నిర్ణయించిన కటాఫ్ మార్కులను తమకు వర్తింపజేయకుండా తదుపరి ఎంపిక ప్రక్రియలో అనుమతించేలా పోలీసు నియామక బోర్డును ఆదేశించాలంటూ పలువురు హోంగార్డు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు వేసారు.

# లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా అవగాహనా కార్యక్రమాలు

### - రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల

**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా 'లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా 16 రోజుల అవగాహనా కార్యక్రమాలు" రూపొంచినట్లు మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా జాతీయ మహిళా కమిషన్‌న్యూఢిల్లీ సహకారంతో కొన్ని కార్యక్రమాలను నిర్వహించడానికి రాష్ట్ర మహిళా కమిషన్‌లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ 10 డిసెంబర్ 2024 న విజయవాడలోని మారిస్ స్టెల్లా కాలేజీలోని ఆడిటోరియం హాల్‌లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి 05.00 సాయంత్రం వరకు 500 మంది బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో ప్రముఖులు వక్తలుగా పాల్గొంటారని ఆ ప్రకటనలో తెలిపారు.

# వెంకన్న భక్తి చానల్ చైర్మన్ పదవి ఎవరికో!

## పోటీలో పలువురు సినీప్రముఖులు

**తిరుమల,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్ర త్యక్షదైవం....కోట్లాదిమంది హిందూ భక్తుల ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ విశేషాలు,పూజా కార్యక్రమాలు ప్రత్యక్షప్రసారం చేసేందుకు నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వర భక్తిఛానల్(ఎస్వీబిసి)ఛైర్మన్ పదవి ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. ఎంతో ప్రాధాన్యత ఉన్న, పూర్తిస్థాయిలో ఆధ్యాత్మిక భక్తి బావం ఉన్న వారికే ఎస్వీబిసి ఛైర్మన్ పదవి కట్టబెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయంగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత ఐదేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ఎస్వీబిసి ఛైర్మన్ పదవి కలంకింతంగా మారింది. కూటమి ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎస్వీబిసికి మరింత జవసత్వాలు తీసుకురావాలని ఆలోచన చేస్తున్నారు. ఇప్పటికే టిటిడి ఛైర్మన్ పదవిని ఓ మీడియా అధినేత బిఆర్‌నాయుడుకు కట్టబెట్టిన ప్రభుత్వం ఎస్వీబిసి ఛైర్మన్ పదవిని కూడా విశ్వాసపాత్రులకు, భక్తి, ఆధ్యాత్మిక భావాలు కలిగిన వ్యక్తికి ఇవ్వాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్వీబిసి ఛైర్మన్ పదవికి మాజీ ఎంపి మురళీమోహన్, సినీనటుడు రాజేంద్రప్రసాద్, త్రివిక్రకమ్, బోయపాటి శీను,రాఘవేంద్రరావు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే గతంలో రాఘవేంద్రరరావు ఎస్వీబిసిలో సేవలందించిన అనుభవం ఉంది. అయితే ఈ దఫా మురళీమోహన్‌కే ఆ పదవి ఇవవ్వచ్చుని వినిపిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కూడా ఎస్వీబిసి నామినెటడ్ పదవి భర్తీపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోనున్నారనేది ఇప్పుడు టిటిడిలో చర్చమొదలైంది. వివాద రహితులు, భక్తిభావం, దేవునిపట్ల విశ్వాసం కలిగిన వారికే ఈ పదవి దక్కే సూచనలు ఉన్నాయి. మొత్తంమీద టిటిడి వ్యవస్థను చక్కదిద్దడంలో దిగ్గఅయిన నాయకుడికే ఈ పదవిని బాబు కట్టబెడతారనేది తెలుస్తోంది.

# గురుకుల పాఠశాలని మంత్రి ఆకస్మిక తనిఖీ



**బిట్రగుంట (నెల్లూరు), డిసెంబర్ 3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని కప్పరాల తిప్ప వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం రాత్రి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా వీరాంజనేయ స్వామి ఆకర్మికంగా తనిఖీ చేశారు.ఇటీవల గురుకుల పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి బాలిక ప్రవళికను పాము కాటు వేయడం తెలిసిందే.దీంతో ఆయన గురుకుల పాఠశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం కూడా చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గురుకుల బాలికల పాఠశాలలో వసతులు మెరుగుపరిచి నాణ్యమైన విద్యని అందిస్తున్నామన్నారు. త్రాగునీటి శాశ్వత పరిష్కారంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.పాఠశాల ఆవరణంలో ఉన్న మురుగునీటి గుంటను తక్షణమే పూర్తి వేసి వర్షపు నీరు నిలవకుండా మెరక చేయిస్తానని చెప్పారు.దోమల బెడద విషక్రిములు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వంలో విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని గురుకుల పాఠశాలలను అన్ని విధాల సౌకర్యాలు కల్పించి మెరుగైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.

ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో పాటు మండల టిడిపి కన్వీనర్ మాలెపాటి నాగేశ్వరరావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానం నూతన ఇఒగా శ్రీనివాసరావు



**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్03,ప్రభాతవార్త** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఎంతో ప్రసిద్ధి గాంచిన క్షేత్రం.ఈ క్షేత్రంకు రెగ్యూలర్ కార్యనిర్వహణాదికారిని నియమించడంలో ఏపి ప్రభుత్వం సరియైన నిర్ణయం తీసుకోవడంలో అలస్యం కావడంతో శ్రీశైలం మల్లన్న క్షేత్ర ంపై...కూటమి మాటేంటి...?రెగ్యూలర్ ఈఓను నియమించకపోవడంలో అంతర్యం ఏమిటి...!,పూర్తి అదనపు భాధ్యతల అధికారే షురునా...! అన్న కధనం ప్రభాతవార్త ఆదివారంనాడు ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే.ఈ కధనంపై పాఠకుల్లో,అధికారుల్లో,ప్రజాప్రతినిధుల్లో చర్చానీయాంశంగా మారింది.ఈ నేపథ్యాంలోనే ఏపి కూటమి ప్రభుత్వం శ్రీశైలదేవస్థానంకు నూతన ఈఓగా యం.శ్రీనివాసరావును నియమిస్తు మంగళవారంనాడు ఉత్తర్వులు జారిచేసింది.ఏపి ఫ్రభుత్వం జి.ఓ.ఆర్.టి.నెం:847 జిఓను విడుదల చేయడం జరిగింది.డిప్యూటి కలేక్టర్‌గా ఉన్న యం.శ్రీనివాసరావును శ్రీశైలదేవస్థానంకు ఈఓగా బాధ్యతలను స్వీకరించాలని ఉత్తర్వులు ఇస్తూ డిప్యూటేషన్‌పై ఒక సంవత్సర కాలం శ్రీశైలంలో విధులను నిర్వర్తించే విధంగా ప్రభుత్వం విడుదల చేసిన జిఓలో పేర్కనడం జరిగింది.ఈ యొక్క ఉత్తర్వులను దేవదాయశాఖ ఉన్నాతాధికారులకు సమాచారం ఇవ్వడం జరిగింది.

# ఆర్టీసి విలీనానంతరం సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

### రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, డిసెంబర్,3 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం ఆర్టీసీని గవర్నమెంటులో విలీనం చేసిన తరువాత నుండి అనేక సమస్యలు వెంటాడుతున్నాయని, విలీన అనంతర సమస్యలు పరిష్కరానికి కార్యచరణ చేపడతామని ఏపీఎస్‌ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారుజ సిబ్బంది, సంస్థ నిర్వహణలో సరైన విధివిధానాలు అవలంబించాలన్నారు. అవసరాలకు అనుగుణంగా నూతన బస్సులు కొనుగోలు చేయాలని, ఆర్టీసీపై రుణభారం తగ్గింపునకు ప్రయత్నాలు దిశగా కార్యాచరణ రూపొందించాలని, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ అధికారులకు సూచన చేసారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయం లో అయన ఆర్టీసీ అధికారులతో సమీక్షా నిర్వహించారు. టికెట్ (కోర్) రాబడి మరియు నాన్‌టికెట్ (నాన్‌కోర్) ఆదాయాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకోనున్నట్లు, ఆదాయాన్ని పెంచుకోవడానికి తీవీగి మరియు ఇతర వాణిజ్య ప్రాజెక్టుల కోసం ఉపయోగించాల్సిన భూముల వివరాలపైన, అదేవిధంగా ఇతర ప్రాజెక్టులకు సంబదించిన అంశాలపై ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరించబడిన వాణిజ్య ప్రతిపాదనలు/అభివృద్ధి పనుల వివరాలు మరియు వాటికి సంబంధించిన ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళికల పైన పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులు కొనుగోలు / సంబంధిత ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళిక, స్క్రాపింగ్ కోసం వర్గీకరించబడిన పాత బస్సులను వేలం చేసే విధానంలోని నిబంధనలు సంబంధిత కొత్త విధానల అమలుపై, అద్దె బస్సుల ఆదాయం మెరుగుపరచడానికి ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళికపై రిప్లేస్ చేయాల్సిన హైర్ బస్సుల వివరాలు, సర్వీసుల పెంపుదల మరియు కొత్త అద్దె బస్సులు ప్రవేశ పెట్టాలని, ఉద్యోగులు సమస్యలను అసోసియేషన్ల ద్వారా పరిష్కార అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ఏపీఎస్‌ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ఫైనాన్షియల్ అడ్వైజర్ పాల్గొన్నారు.

# భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లు పరిశీలన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 3, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 21 నుండి 25 వరకు జరగబోయే భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లను ఏడిసిపి రామకృష్ణ, ఏసిపి, సిఐలతో కలిసి మంగళవారం ఆలయ ఇఇ టి వైకుంఠరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం, కేశఖండనశాల తదితరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. –నిత్యాన్న దానపథకానికి విరాళం: దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే శాశ్వత అన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన కొప్పిశెట్టి నాగసత్యవాణి రు.1లక్ష విరాళాన్ని మంగళవారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



నిత్యాన్నదాన పథకానికివిరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# క్రీడా పోటీలు విరివిగా జరగాలి:మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ, డిసెంబర్,03 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీలు విరివిగా జరగాలని క్రీడల వెపు అన్నీ వయస్సుల వారు పాల్గొనాలని సాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి.మంత్రి పిలుపునిచ్చారు. ఏపీ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్ షిప్ 2024– 25 గోడపత్రిక మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలలో ఏపీ స్టేట్ మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు ఈ పోటీలను నిర్వహిస్తున్నది.ఈ సందర్భంగా 23 క్రీడలకు సంబంధించిన క్రీడ పోటీల పోస్టర్ ను మంత్రి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ పోటీలలో 30 సంవత్సరాల నుండి 105 సంవత్సరాల వరకు అందరు పాల్గొనే విధంగా ప్రతి 5 సంవత్సరాల కేటగిరి వారిని ఒక గ్రూపు చొప్పున అందరూ పాల్గొనే విధంగా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీపతి రాజు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సేకం రాంప్రసాద్ రెడ్డి అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# సచివాలయంలో మల్టీపర్పస్ డ్రోన్ డెమోని పరిశీలించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** భద్రతా చర్యలు, నేరాల నియంత్రణకు డ్రోన్లను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సచివాలయంలో బెంగళూరుకు చెందిన ఓ ప్రైవేటు సంస్థ తాము రూపొందించిన మల్టీ పర్పస్ డ్రోన్ల డెమోని సీఎం ముందు ప్రదర్శించింది. ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఎన్ని వాహనాలున్నాయి, అక్కడ తీసుకోవాలన్సిన చర్యలు ఏంటీ, భద్రతకు సంబంధించి ఆయా మార్గాల్లో ఉన్న లోటుపాట్లను ఈ డ్రోన్లను రియల్ టైమ్ లో అంచనావేసి చేరవేస్తాయని ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. జన రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఈ డ్రోన్ల ద్వారానే పబ్లిక్ అనౌన్స్‌మెంటు కూడా చేసి రద్దీని నియంత్రించ వచ్చని తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రోన్ల వినియోగం పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# విజయవాడలో 6నుంచి 8 వరకు 'కృష్ణవేణి సంగీత నీరాజనం'

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లోని సంగీత ప్రియులను అలరించే విధంగా ఈ నెల 6 నుండి 8 వరకూ " కృష్ణవేణి సంగీత నీరాజనం " పేరిట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసులు పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ కార్యదర్శి వి. వినయ్ చంద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, కేంద్ర సంగీత నాటక అకాడమీ మరియు రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 3 రోజులు పాటు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి సంగీత కళాకారులు పాల్గొంటారని వినయ్ చంద్ తెలిపారు.

# దీర్ఘకాలిక ప్రయోజనం కలిగించే విధంగా వాటర్ పాలసీ

### - జలవనరుల మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు



**విజయవాడ,డిసెంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** సాగు,మంచినీటి విషయంలో తాత్కాలిక ఉపయుక్తంగా కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్ద పీట వేసేలా. వాటర్ పాలసీని రూపొందించినట్లు జలవనరుల శాఖా మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు.ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ మంచి నీరందించేలా వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇటీవల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు 11 వేల టీఎంసీలు నీళ్లు రాష్ట్రానికి వచ్చినా వాటిలో 954 టీఎంసీలు మాత్రమే వాడుకున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలన్నా లక్ష్యంతో.. వరదలొచ్చినా, కరువు కాటకాలొచ్చినా రాష్ట్రాన్ని కాపాడాలన్న ముందుచూపుతో వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు. అదే వాటర్ మేనేజ్ మెంట్, అదే వాటర్ పాలసీ అని సీఎం చంద్రబాబు స్పష్టంగా చెప్పడం జరిగిందన్నారు.

# 'పుష్ప 2' వైల్డ్ ఫైర్ జాతర

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా డిసెంబర్ 5వ తేదీన భారీ అంచనాలతో పుష్ప2 ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం అందరికీ తెలిసిందే. నేషనల్ క్రష్ రష్మిక మందన్నతో జంటగా నటిస్తూ సుకుమార్ దర్శకత్వంలో దేవిశ్రీప్రసాద్ సంగీత అందిస్తున్న చిత్రంఇది. ప్రొడక్షన్ డిజైనర్స్ రామకృష్ణ, మోనిక రూల్ సినిమా ఒక అల్లుఅర్జున్ సినిమాగా కాకుండా తెలుగు సినిమాగా ప్రపంచవ్యాప్తంగా రూల్ చేయబోతుంది అన్నారు.దర్శకుడు ఎస్ ఎస్ రాజమౌళి మాట్లాడుతూ, అందరికి నమస్కారం. పుష్ప1 సమయంలో బన్నీతో నార్త్ ఇండియాని వదలకు అక్కడ నీకోసం ఎంతోమంది అభిమానులు ఉన్నారు అని, ఇప్పుడు మూడు సంవత్సరాల తర్వాత పుష్ప 2 సినిమా ప్రపంచవ్యాప్తంగా ఎటువంటి ప్రమోషన్స్ అవసరం లేనంతగా క్రేజ్ ఉంది అన్నారు. దర్శకుడు మలినేని గోపీచంద్ మాట్లాడుతూ,



పుష్ప అనేది దేశవ్యాప్తంగా ఒక బ్రాండ్ అయిపోయింది. పుష్ప ప్రపంచం అంతటా వైల్డ్ ఫైర్‌గా హిట్ కొడుతుంది అంటూ ముగించారు. దర్శకుడు బుచ్చి బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం.సాధారణంగా సినిమాకు సంబంధించి ఒక ఈవెంట్ చేశామంటే అది ఆ సినిమా గురించి ప్రజలందరికీ తెలియాలి అని అన్నారు. అల్లుఅర్జున్ కుమారుడు అల్లుఅయాన్ మాట్లాడుతూ, నమస్కారం, అందరూ ఎలా ఉన్నారు? మీకు అందరికీ పుష్ప చాలాబాగుంటాది ఇంకా తగ్గేదెలే అన్నారు. నటి అనసూయ భరద్వాజ్ మాట్లాడుతూ, అందరికీనమస్కారం. పుష్పవిషయానికి వస్తే ఎక్కడ తగ్గేదేలే అనే విధంగా ఉందిఅన్నారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ, నేను ఒకవారంరోజులక్రితం సినిమా చూడటం జరిగింది. చూసి ఇంటికి వెళ్ళిన తర్వాత నా భార్య ఎందుకు మొహం ఇంత వెలిగిపోతుంది అనిఅడిగారు. మగధీర ముందు మీ మొహం ఎంత వెలిగిపోవడం చూశాను. మళ్లీ ఇప్పుడు చూస్తున్నాను అని ఆమె అన్నారు. మాట్లాడుతూ, ఈచిత్రంలో పనిచేసిన అందరికీ ఈ 5యేళ్ల జీవితంలో మంచి జర్నీగా గుర్తుండిపోతుంది. చిత్రంలో పనిచేసిన నటీనటులు, టెక్నీషియన్స్ అందరికీ మా ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ, మీ అందరి ముందు ఇలా మాట్లాడటం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన అందరికీ నమస్కారం. పుష్ప ది

# 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా ది గర్ల్ ఫ్రెండ్. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా టీజర్ త్వరలో రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. టీజర్ చూసిన సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ పుష్ప 2 ఈవెంట్‌లో అప్రిషియేట్ చేశారు. డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ డైరెక్టర్ రాహుల్ ది గర్ల్ ఫ్రెండ్ టీజర్ చూపించాడు. రశ్మిక పర్ ఫార్మెన్స్, క్లోజప్ షాట్స్, ఎక్స్ ప్రెషన్స్ చాలా బాగున్నాయి. రాహుల్ తన యాక్టర్స్‌ను బాగా సెలెక్ట్ చేసుకుంటాడు. అని అన్నారు. వైవిధ్యమైన ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రస్తుతం చివరి దశ షూటింగ్‌లో ఉంది. నటీనటులు: రశ్మిక మందన్న, దీక్షిత్ శెట్టి, తదితరులు, టెక్నికల్ టీమ్, సినిమాటోగ్రఫీ: కృష్ణన్‌వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, కాస్ట్యూమ్స్: శ్రావ్య వర్మ, ప్రొడక్షన్ డిజైన్: ఎస్ రామకృష్ణ, మోనిక నిగోత్రి, పీఆర్ఓ: వంశీ కాక, జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), మార్కెటింగ్: ఫస్ట్ షో, సమర్పణ: అల్లు అరవింద్, బ్యానర్స్: గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని, ఎంటర్‌టైన్‌మెంట్, నిర్మాతలు: ధీరజ్ మొగిలినేని, విద్యకొప్పినీడి,రచన, దర్శకత్వం:రాహుల్ రవీంద్రన్.





కంగనా శర్మ నయా లుక్

# 'కన్నప్ప' టీంలో మంచు విష్ణు వారసులు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన కన్నప్ప చిత్రం నుంచి వస్తున్న ప్రతీ అప్డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. అత్యంత భారీ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ అయిన ఈ కన్నప్ప ఏప్రిల్ 25, 2025న విడుదల కానుంది. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సంబంధించిన మరో అప్డేట్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతీవారం ఓ అప్డేట్ ఇస్తామని మేకర్లు ఇది వరకు ప్రకటించారు. ఇందులో భాగంగా విష్ణు మంచు పిల్లలు అరియానా మంచు, వివియానా మంచు ఫస్ట్ లుక్‌లను విడుదల చేశారు. అంతే కాకుండా విష్ణు మంచు కవల కుమార్తెల పుట్టిన రోజులు కావడం కూడా విశేషం. ఈ పోస్టర్‌లో పిల్లలిద్దరూ గిరిజన వేషధారణలో చాలా డిఫరెంట్‌గా కనిపిస్తున్నారు. శ్రీ కాళహస్తి పురాణ కథ ప్రాముఖ్యతను చాటి చెప్పే పాటలో కనిపించనున్నారు. పాట పాడినా, నృత్యం చేసినా, ఇది శివుని కోసం అని ఈ పోస్టర్‌లో చూపించారు.



ఈ మేరకు విష్ణు మంచు పోస్ట్ చేస్తూ.. పుట్టినరోజు సందర్భంగా నా కుమార్తెల ఫస్ట్‌లుక్‌ను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ఈ క్షణంలో నా హృదయం గర్వంతో ఉప్పొంగుతోంది. నా చిన్ని తల్లులు తెరపై సృష్టించే మ్యాజిక్‌ను చూసేందుకు నేను ఎంతగానో ఎదురుచూస్తున్నాన్న అని అన్నారు. ఇది వరకు కన్నప్ప నుంచి అవ్రామ్ లుక్‌ను కూడా రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో మోహన్ బాబు, శరత్ కుమార్, అర్పిత్ రాంక, ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, ముఖేష్ రిషి, సప్తగిరి వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' ఫస్ట్ సింగిల్ రిలీజ్

విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో అలరించబోతున్నారు. ఇది వారి సక్సెస్ ఫుల్ కొలాబరేషన్‌లో హ్యాట్రిక్ మూవీ. దిల్‌రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ చిత్రం మ్యూజిక్ ప్రమోషన్లు మేకర్స్ ఫస్ట్ సింగిల్ గోదారి గట్టు సాంగ్ విడుదల చేయడంతో ప్రారంభమయ్యాయి. గోదారి గట్టు లీడ్ పెయిర్ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ జంటగా అలరించిన రొమాంటిక్ ట్రాక్. భాస్కరభట్ల రచించిన ఈ పాట భార్యాభర్తల మధ్య చిలిపి సరదాలని అందంగా ప్రజెంట్ చేసింది. వారు షేర్ చేసుకునే ఆప్యాయత, ప్రేమను ప్రదర్శిస్తూనే, ఒక బాండింగ్‌లో హ్యూమరస్ ఆర్గ్యుమెంట్స్‌ని హైలైట్ చేస్తుంది. ఈ పాట జానపదం టచ్‌ని కలిగి ఉంది, భీమ్స్ సిసిరోలియో అద్భుతంగా కంపోజ్ చేశారు. రమణ గోగుల యూనిక్ స్టయిల్ మెలోడీకి అదనపు ఆకర్షణ తీసు కొచ్చింది. మధు ప్రియ మెస్మరైజ్ చేసే వాయిస్ పాట ఆకర్షణను మరింత పెంచింది. వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ భార్య భర్తలుగా బ్యూటీఫుల్ కెమిస్ట్రీ షేర్ చేసుకున్నారు. గోదారి గట్టు సాంగ్ సినిమా మ్యూజికల్ ప్రమోషన్‌లకు బ్లాక్‌బస్టర్ బిగినింగ్‌అందిస్తూ ఆల్బమ్‌లోని తర్వాతి పాటలపై అంచనాలు పెంచింది. షూటింగ్ పూర్తి కావస్తున్న ఈ ట్రైయాంగిల్ క్రైమ్ కథలో వెంకటేష్ సరసన మీనాక్షిచౌదరి మరో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ కాగా, తమ్మిరాజు ఎడిటర్. ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ అందించగా, వి వెంకట్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. సంక్రాంతికి వస్తున్నాం జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. తారాగణం: వెంకటేష్, మీనాక్షిచౌదరి, ఐశ్వర్య రాజేష్, ఉపేంద్ర లిమాయే, రాజేంద్ర ప్రసాద్, సాయి కుమార్, నరేష్, గణేష్, మురళీధర్ గౌడ్, పమ్మి సాయి, సాయి శ్రీనివాస్, ఆనంద్ రాజ్, చైతన్య జొన్నలగడ్డ, మహేష్ బాలరాజ్, ప్రదీప్ కబ్రా, చిట్టి, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: అనిల్ రావిపూడి, సమర్పణ: దిల్ రాజు, బ్యానర్: శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, నిర్మాత: శిరీష్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, డీవోపీ: సమీర్ రెడ్డి, ప్రొడక్షన్ డిజైనర్: ఎఎస్ ప్రకాష్, ఎడిటర్: తమ్మిరాజు, కో రైటర్స్: ఎస్ కృష్ణ, జి ఆదినారాయణ, యాక్షన్ డైరెక్టర్: వి వెంకట్, విఎఫ్ఎక్స్: నరేంద్ర లోగిసా, పీఆర్వో: వంశీశేఖర్, డిజిటల్: హాష్‌ట్యాగ్ మీడియా, మార్కెటింగ్: నాని.



# ఈ నెల 20న థియేటర్లకు 'యుఐ ది మూవీ'

కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో ఫస్ట్ అఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్ యుఐ ది మూవీ చిత్రంతో రాబోతున్నారు. లహరి ఫిల్మ్స్, జి మనోహరన్, వీనస్ ఎంటర్‌టైనర్స్ కెపి శ్రీకాంత్ నిర్మిస్తున్నారు. నవీన్ మనోహరన్ సహ నిర్మాత. మేకర్స్ వార్నర్‌తో ముందుకు వచ్చారు, ఇది మూవీ వరల్డ్‌లో ఒక గ్లింప్స్‌ని అందిస్తోంది. కథ 2040 సంవత్సరంలో జరుగుతుంది, గ్లోబల్ వార్మింగ్, కొవిడ్-19, ద్రవ్యోల్బణం, ఏఐ, నిరుద్యోగం, యుద్ధం యొక్క నిరంతర ముప్పు అస్తవ్యస్తమైన, బాధాకరమైన సమాజానికి దారితీస్తాయి. వినాశకరమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, సామాజిక విభజనలు పాతుకుపోయాయి. కులం, మతం, సంఘర్షణ, విభజన మూలాలుగా వ్యక్తుల జీవితాల మారుస్తాయి. ఈ డిస్టోపియన్ వరల్డ్‌లో ఉపేంద్రనియంతగా కనిపించారు. మార్పు కోసం, న్యాయం కోసం, మంచి భవిష్యత్తు కోసం కష్టజీవుల నిరసనలకు దిగుతారు. ఇప్పుడు పవర్ ఫుల్‌గా ఎంట్రీ ఇచ్చిన ఉపేంద్ర రూత్‌లెస్‌గా కనిపించారు. కథకథనంలో తనదైన గుర్తింపు తెచ్చుకున్న ఉపేంద్ర మరో వినూత్నమైన కాన్సెప్ట్‌తో ఆకట్టుకునేలా ప్రెజెంట్ చేశారు. వార్నర్ ఎక్స్‌ట్రార్డి నరీగా వుంది. సినిమా కోసం నిర్మించిన వరల్డ్ గ్రాండ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూపుతుంది. హెచ్‌సి వేణుగోపాల్ క్యాప్చర్ చేసిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి, అజనీష్ బి లోక్‌నాథ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ పర్ఫెక్ట్ మూడ్ సెట్ చేసింది. ఆర్ట్ డైరెక్షన్ శివ కుమార్ జె, విఎఫ్ఎక్స్‌ని నిర్మల్ కుమార్ (విక్రాంత్ రోనా ఫేమ్) పర్యవేక్షిస్తున్నారు. ఈ చిత్రంలో రీష్మా నానయ్య, మురళీ శర్మ, సన్నీలియోన్, నిధి సుబ్బయ్య, సాధు కోకిల, మురళీ కృష్ణ, ఇంద్రజిత్ లంకేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. గ్లింప్స్‌లో అనౌన్స్ చేసినట్లుగా యుఐ మూవీ డిసెంబర్ 20, 2024న విడుదల అవుతుంది.



# ముందస్తు జైలు కోసం ఆర్జీవీ ట్రయల్స్

యేడాది క్రితం తను చేసిన సోషల్ మీడియా పోస్టుపై ఏపీలోని అనేక చోట్ల కేసులు నమోదు కావడంపై దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించారు. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. తన అరెస్ట్ విషయంలో ఒక సెక్షన్ మీడియా అత్యుత్సాహం ప్రదర్శిస్తోందని ఆయన అన్నారు. తనపై నమోదైన కేసులు ఉద్దేశపూర్వకంగా ఉన్నాయనే అనుమానంతోనే ముందస్తు బెయిల్ కోసం అప్లై చేసుకున్నానని రామ్ గోపాల్ వర్మ తెలిపారు. ఈ ప్రెస్‌మీట్‌లో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, మనది ఫ్రీ వరల్డ్. వ్యంగ్యం అనేది మీడియా సహా ప్రతి చోటా ఉంటుంది. ఇప్పుడున్న సోషల్ మీడియా ఓపెన్ చేస్తే వందలాది మీమ్స్ కనిపిస్తాయి. నేను ఏడాది క్రితం చేసిన పోస్ట్ కూడా అలాంటిదే. అయితే ఏడాది తర్వాత ఒక వ్యక్తి మేలుకుని నాపై పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చాడు. ఆ తర్వాత ఈ ఒకే పోస్ట్ ను కారణంగా చూపుతూ ఏపీలోని అనేక చోట్ల కేసులు నమోదు అయ్యాయి. ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్నదే అనే అనుమానంతో నేను ముందస్తు బెయిల్ కోసం అప్లై చేసుకున్నాను. ఇంతవరకు పోలీసులు నన్ను అరెస్ట్ చేస్తున్నట్లు కూడా ప్రకటించలేదు. ఇంతలో ఒక సెక్షన్ మీడియా సంస్థలు వర్మను ఎందుకు అరెస్ట్ చేయడం లేదని, వర్మ భయపడి పారిపోయాడని న్యూస్ టెలికాస్ట్ చేస్తూ వస్తున్నాయి. ఇదే మీడియా సంస్థలు అనేక ప్రోగ్రామ్స్ నాయకుల మీద, ఇతరుల మీద నెగిటివ్ గా చేస్తుంటాయి. మొదటి సారి పోలీసులు సంప్రదించినప్పుడు నేను అందుబాటులో లేను. రెండోసారి కూడా ఇంకాస్త సమయం కావాలని అడిగాను. కావాలంటే వర్చువల్ గా వీడియోలో మీతో మాట్లాడుతాను అని చెప్పాను. కోవిడ్ టైమ్ నుంచి వర్చువల్ చాలా కేసుల్లో విచారణలు జరుగుతున్నాయి. నేను అప్లై చేసుకున్న ముందుస్తు బెయిల్ విషయంలో జ్యుడిషియల్ ప్రాసెస్ జరుగుతోంది. నేను పొలిటికల్ మూవీస్ మానేస్తా అని చెప్పింది అక్కడ జరిగే సెన్సార్ ఇబ్బందులువల్ల ఏడాదిపాటు ఆ సెన్సార్ కోసం వెయిట్ చేయడం చిరాకుగా ఉండి పొలిటికల్ బేస్డ్‌మూవీస్ రూపొందించను అని చెప్పాను. నేను ఏదైనా పోస్ట్ చేస్తే నన్ను, నా ఫ్యామిలీని తిడుతూ వందల కామెంట్స్, మీమ్స్ వస్తాయి. పత్రికల్లో వచ్చే కార్టూన్స్ ఎవరో ఒక నాయకుడి మీద సెటైర్ వేసేవి. ఇది దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా జరుగుతోంది. నేను చేసిన పోస్ట్‌లో అర్థం మీకు ఒకలా, నాకు ఒకలా కనిపించవచ్చు. అది ఎవరి వ్యక్తిగత దృష్టి కోణాన్ని బట్టి ఉంటుంది.



దర్శకుడు రామ్ గోపాల్ వర్మ

# 'వెల్‌కమ్ టు ఆగ్రా' బాలీవుడ్ మూవీ షూటింగ్

దాదాపు 1250 సినిమాలకు పైగా నటించిన అలీ కెరీర్‌లో హీరోగా 52 సినిమాల్లో నటించారు. భారతదేశంలోని అన్ని భాషల్లో అలీ తనదైన శైలిలో నటించి మెప్పించిన సంగతి తెలిసిందే. మ్యాడ్ ఫిలిమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఆశిష్ కుమార్ దూబే రచించి దర్శకత్వం వహిస్తున్న సినిమా వెల్‌కమ్ టు ఆగ్రా. ఈ సినిమా ప్రారంభోత్సవంలో భాగంగా ముహూర్తపు సన్నివేశాల్ని ముంబైలో చిత్రీకరించారు. ఈ సందర్భంగా నటుడు అలీ మాట్లాడుతూ, ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆగ్రా కేంద్రంగా జరిగే ప్రేమకథ ఈసినిమా. ఈ సినిమాలో మెయిన్ రోల్‌లో నన్ను ఎన్నుకున్నందుకు నిర్మాతకు, దర్శకునికి నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నా. గతంలో అనేక సినిమాల్లో సల్మాన్‌ఖాన్ పక్కన అనేకమంది హీరోల పక్కన క్యారెక్టర్ యాక్టర్‌గా నటించాను. ఈ సినిమాలో ఫుల్ లెంగ్త్ ఉన్న పాత్ర చేయటం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. అనుషమాన్‌ఝా, సారా అంజలి, ఆకాశ్ ధబాడే, రౌనక్ ఖాన్, ఫైజల్ మాలిక్, అంచల్ గాంధీ, కైరా చౌదరి తదితరులు. నటిస్తున్నారు.






# సిల్క్ స్మిత బయోపిక్ అనౌన్స్

లెజెండరీ యాక్ట్రెస్ సిల్క్ స్మిత పుట్టిన రోజు సందర్భంగా సినిమాస్ తన అప్ కమింగ్ ఫిల్మ్ సిల్క్ స్మిత క్వీన్ ఆఫ్ ద సౌత్‌ని సగర్వంగా అనౌన్స్ చేసింది. ఈ అఫీషియల్ బయోపిక్‌లో చంద్రిక రవి టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జయరామ్ శంకరన్ దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ అమృతరాజ్ నిర్మించనున్న ఈ చిత్రం 2025 ప్రారంభంలో ప్రొడక్షన్‌ని ప్రారంభించనుంది. సిల్క్ స్మిత పుట్టినరోజు సందర్భంగా ఈ స్పెషల్ అనౌన్స్‌మెంట్‌కి గుర్తుగా మేకర్స్ ఒక ప్రత్యేకమైన వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోతో సిల్క్ స్మిత సౌత్ క్వీన్ గురించి ప్రేక్షకులకు ఒక గ్లింప్స్ అందించారు.

# జాతీయ స్థాయి లేడీ మెజీషియన్



**ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లు చూపుతూ.. 'మాయాలేదు.. మంత్రం లేదు అంటూ మ్యాజిక్ చేయడం అందరికీ సాధ్యం కాదు. అలాంటి విద్యలో మహిళలు అరుదు. ఆ రంగంలో దూసుకు పోతున్నారు తణుకుకు చెందిన దండా లక్ష్మీదేవి ప్రసన్న. ఆమె ప్రయాణం గుర్చి తెలుసుకుందాం..**

బందువుల అబ్బాయి రాముతో 2011లో వివాహమైంది. ఇద్దరు పిల్లలు, మావారు వృత్తిరీత్యా ఇమెట్ ఆన్‌లైన్‌జన్ 20 మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నారు. పాటలు పాడటం, డ్యాన్స్ నేర్పించడం లాంటివి చేస్తుంటారు. మెజీషియన్ కూడా 'అల్‌రౌండర్ రాము' అని పిలుస్తారు. ఆయన స్ఫూర్తితో పాటలు పాడటం నేర్చుకున్నా. కొన్ని కార్యక్రమాలకు వ్యాఖ్యాతగానూ చేశా. ఒకసారి మావారితో కలిసి కేరళలో మ్యాజిక్ పోటీలకు వెల్ల ఆసాంతం చూస్తూ మైమరచిపోయారు ప్రేక్షకులు. అబ్బుర పడుతూ తాలూ, చప్పట్లతో ప్రశంసించారు. ఆ పోటీలకు తెలుగు రాష్ట్రాల నుంచి వారంతా పురుషుడి, మహిళలు ఎవరూ లేరు. నాకుటూ ఓ ప్రత్యేకత ఉండాలని చిన్నప్పట్నుంచీ సరిగ్గా భావించేదాన్ని అందుకు మ్యాజిక్‌గా తోచింది. నేర్చుకుంటానని మావారికి చెబితే... ప్రోత్సహించి శిక్షణ ఇచ్చారు. న్యూజిక్ అంటే ప్రేక్షకులని మాటల్లో పెట్టి... ఏదో ఒకటి చెబుతూ, వేయిస్తూ భ్రమలో నింపాలి. వారితో కేరింతలు, చప్పట్లు కొట్టాలి. నవ్వించాలి, ఆశ్చర్యంలో ముంచాలి. దీనికంతో ఏకాగ్రత, శ్రద్ధ అవసరం లేకుండా ఏమరుపాటుగా ఉన్నా నవ్వు పాంపురాం అందుకోసం నిత్యం ప్రాక్టీసు చేస్తానంటే మళ్లీ చేసినా చూసేవాళ్లకే కాదు, నాకూ బోర్ కొట్టేస్తుంది. అందుకని కొత్తవాటిని తరచుగా ప్రయత్నించా.

దీన్లో మెంటలిజం ప్రేక్షకులు తలచుకున్న అంకెను చెప్పడం, మ్యాజిర్ కుజ్యారింగ్ వస్తువుల్ని మాయం చేయడం. పుట్టించడు, హెల్యూజేషన్ మనిషిని రెండు భాగాలు చేసి భ్రమ కల్పించాను.. ఇతర ట్రిక్‌లతో ఒక షో రెండు గంటల పాటు సాగుతుంది. అయిదు ఇక్కడ నిజమైన మేకును సుత్తితో కొట్టి ముక్కులో పెట్టుకోవడమనేది జాతీయ స్థాయిలో ఏడుగురు మెజీషియన్లు మాత్రమే చేస్తుండగా అందులో ఏకైక మహిళను ఇప్పటిదాకా దేశవ్యాప్తంగా 300కు పైగా ప్రదర్శనలిచ్చాను. గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి అమరావతి మ్యాజిక్ ఫెస్టివల్ 2023పైగా ప్రథమ, 2024 ఆధ్వర్యంలో ఉత్తదేశ్ ఆగ్రాలో ఈ సెప్టెంబరులో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతిని అందుకోవడం పెళ్లి తర్వాత పిల్లలూ, కుటుంబమే కాదు... ఉద్యోగ, వృత్తి జీవితాన్నీ నిర్మించుకోవచ్చు. కృషి పట్టుదల శ్రమ చేయాలనే తపన తోనైతే మీ జీవితంలోనూ ఏదో ఒక మ్యాజిక్ జరుగుతుంది ◻

# ప్రతికూల పరిస్థితులను దాటుకొని..



**తండ్రి కాంట్రాక్టు ఉద్యోగి. తల్లి దినసరి కూలీ. ఆ ఇంట పుట్టిన ఆడపిల్ల ఆశలకు రెక్కలు తొడిగే ప్రసక్తే ఉండదు. కానీ, సాధించాలనే పట్టుదల ఉంటే.. ప్రతికూల పరిస్థితులను దాటుకొని అనుకున్న లక్ష్యం అందుకోవచ్చని నిరూపించింది మాసిపెద్ది సుప్రీత. కఠోర సాధనతో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ జవాన్‌గా ఎంపికైంది. పెద్దపల్లి జిల్లా గోదావరిని కోల్‌బెల్ట్ ప్రాంతానికి చెందిన సునీత ఎందరికో ఆదర్శం. సింగరేని పొలిమేరల నుంచి దేశ సరి హద్దుల వరకు సాగిన సుప్రీత ప్రయాణం గుర్చి తెలుసుకుందాం..**



నాకు చిన్నప్పటి నుంచి సైన్యంలో పనిచేయాలనే కోరిక ఉండేది. దేశ రక్షణలో భాగం కావాలని భావించేదాన్ని. కానీ, ఆశలు ఉంటే సరిపోదు. అందుకు తగ్గ వ్యవస్థ ఉండాలి కదా! మా నాన్న రవీందర్‌రావు ఎన్‌టీపీసీ టౌన్‌షిప్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగి. అమ్మ రజిత ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ప్రొడక్షన్ ప్లాంట్‌లో రోజుకూలీగా పనిచేసేది. మేం ముగ్గురం. నేను, ఒక అన్న, తమ్ముడు. నా బాల్యం గోదావరిఖనిలో సాగింది. పదో తరగతి వరకు అక్కడే చదువుకున్నా. ఇంటర్ హనుమకొండలో చదివాను. కరీంనగర్‌లో డిగ్రీ చేశాను. అమ్మానాన్న ఇద్దరూ కష్టపడినా చాలీచాలని సంపాదనే! నా చదువు వారికి భారం కావొద్దని.. ఓ ప్రైవేట్ దవాఖానలో పార్ట్‌టైమ్ ఉద్యోగం చేస్తూ డిగ్రీ చదివాను. డిగ్రీ తర్వాత సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాను. ఇంకా చదువుకోవాలని ఉండేది. అయితే, చిన్నప్పటి నుంచి సైన్యంలో చేరాలనే తపన ఉండటం వల్ల.. దానికి తగ్గట్టుగా శారీరకంగా ఫిట్‌గా ఉండటం అలవాటు చేసుకున్నా! సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నోటిఫికేషన్ వచ్చింది. కష్టపడి ప్రిపేర్ అయ్యాను. అలా బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాను. 2023 అక్టోబర్ నుంచి భారత్‌బంగ్లాదేశ్ సరిహద్దుల్లో పశ్చిమ్‌బెంగాల్ రాష్ట్రం బైకుంతపుర్‌లో ఏడాదిపాటు శిక్షణ సాగింది. గత నెల 25న బీఎస్ఎఫ్ జవానుగా విధుల్లో చేరాను. భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లో 91వ బెటాలియన్‌లో విధులు నిర్వర్తిస్తున్నా! చిన్నప్పటి నుంచి దేశ రక్షణలో భాగం కావాలన్న నా కల నెరవేరింది. ఆడపిల్ల కాలేజీ నుంచి రావడం అరగంట ఆలస్యమైతే కంగారుపడుతున్న రోజులు ఇవి! ఇలాంటి పరిస్థితుల్లో మా తల్లిదండ్రులు నా వెన్నుతట్టి ప్రోత్సహించారు. నా ప్రయాణం మరెందరికో ఆదర్శంగా ఉంటుందని నమ్ముతున్నా! ఎంతో కష్టంతో నా కల నెరవేరింది. విధి నిర్వహణలో నా సత్తా చాటుతానన్న విశ్వాసం ఉంది! ◻

# బిడ్డ ఎదుగుదల కోసం..



**ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టాలని ప్రతి తల్లీ కోరుకుంటుంది. అయితే ఆహార నియమాలతోపాటు ఆమె ఎదుర్కొనే పరిస్థితులు కూడా బిడ్డ మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి.** ఎందుకంటే వివక్ష, పక్షపాతం, భిన్న సంస్కృతిలో జీవించటం.. వంటివన్నీ మహిళల మెదడుపై ప్రతికూల ఫలితాలు చూపిస్తాయట. అంతేకాదు కుంగుబాటు, దిగుజారిన సామాజిక, ఆర్థిక పరిస్థితులు, ఒత్తిడి, బాల్యంలో హింసను ఎదుర్కోవడం.. వంటివి వాళ్లను తీవ్రంగా కలచివేస్తుంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఉన్నస్త్రీలకు పుట్టిన శిశువుల మెదడులో నాడులమధ్య అనుసంధానం బలహీనంగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఇవి భవిష్యత్తులో అనేక మానసిక సమస్యలకు దారితీస్తాయట. అందుకే ఎలాంటి గడ్డు పరిస్థితిలోనైనా గర్భిణులు ధ్యానం, వ్యాయామం చేయడం వంటి వాటిద్వారా మనసును ఎంత ప్రశాంతంగా ఉంచుకోగలిగితే పాపాయి అంత ఆరోగ్యంగా ఉంటుంది. ◻

# ముడతలకు చెక్ !

ముఖంపై ముడతలకు నిద్రలేమి, ఒత్తిడి కారణం అవుతున్నాయి. సొగసు.. చిన్నవయసులోనే ముఖం చాటేస్తున్నది. అయితే.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యకరమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు.

ముడతలకు చెక్ ! వస్తే.. తప్పకుండా సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసుకోవాలి. ముఖంపై సూర్యరశ్మి నేరుగా పడకుండా చూసుకోవాలి. సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు.. చర్మాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి, చలికాలంలో కూడా ఎస్‌పీఎఫ్ 30కిపైగా ఉండే లోషన్‌ను రాసుకోవాలి.



పొడిచర్మం ఉంటే.. ముడతలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే, తరచూ ముఖాన్ని కడుక్కుంటూ ఉండాలి. దీనివల్ల దుమ్మూధూళితో మూసుకుపోయిన స్వేద రంధ్రాలు తెరుచుకుంటాయి. చర్మం కాంతిమంతం అవుతుంది. ముఖం తేమగా ఉండేందుకు మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి.

ఒత్తిడిని తగ్గించే వ్యాయామాలు చేయాలి. నిత్యం ఏదో ఒక వ్యాయామం చేయడం వల్ల నిద్ర బాగా పడుతుంది. శరీర ఆరోగ్యంతోపాటు చర్మ సౌందర్యమూ మెరుగుపడుతుంది. వ్యాయామం వల్ల ఎండార్ఫిన్స్ లాంటి ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదల అవుతాయి. ఒత్తిడికి కారణమయ్యే కార్టిసోల్ లాంటివి తగ్గుతాయి. దీంతో చర్మంపై ముడతలు తొందరగా ఏర్పడవు.

ప్రతిరోజూ ఎనిమిది గంటలు నిద్రపోవాలి. కంటి నిండా నిద్రవల్ల ఒత్తిడి తగ్గుతుంది. చర్మానికి కావాల్సినంత సాంత్వన లభిస్తుంది. ◻

# పాలకూరతో పదిలాభాలు

ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో పాలకూర్దది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే పద్ధి అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.

ఆరోగ్యాన్ని ప్రసాదించడంలో పాలకూర్దది ప్రత్యేక స్థానం. ఆకుకూరల్లోనే.. ఇదో దివ్యౌషధం! శరీరానికి కావాల్సిన అన్నిరకాల విటమిన్లు, ఖనిజాలకూ ఇది నిలయం. అలాంటి పాలకూరను తినడం వల్ల కలిగే పద్ధి అద్భుతమైన ప్రయోజనాలు ఇవి.



**ఐరన్ :** రక్తంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచడంలో ఐరన్ కీలకపాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకుంటే 2.7 మిల్లీ గ్రాముల ఐరన్ మన శరీరానికి లభిస్తుంది.

**కాల్షియం:** మహిళల్లో కాల్షియం లోపిస్తే.. ఎముకలు బలహీనంగా మారుతాయి. ఇక గర్భస్థ శిశువులో ఎముకలు, దంతాల ఎదుగుదలకు కాల్షియం అత్యవసరం. 100 గ్రాముల పాలకూర ద్వారా 99 మైక్రో గ్రాముల కాల్షియం దొరుకుతుంది.

**ఫైబర్:** జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో ఫైబర్‌కు సాటి ఏదీ లేదు. మలబద్ధకం సమస్యను తగ్గించడంలోనూ ముందుంటుంది. పాలకూరలో కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది మంచి ఆహారం. 100 గ్రాముల పాలకూర తినడం ద్వారా 2.2 గ్రాముల ఫైబర్ మన శరీరానికి అందుతుంది.

**పొటాషియం:** శరీరంలో వివిధ జీవక్రియల నిర్వహణలో పొటాషియం పాత్ర ఎంతో కీలకం. రక్తపోటును అదుపులో ఉంచి, గుండె జబ్బులను నిరోధిస్తుంది. ముఖ్యంగా.. పోస్ట్ మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు ఇది అత్యవసర పోషకం. 100 గ్రాముల పాలకూరను తీసుకోవడం ద్వారా 558 మిల్లీ గ్రాముల పొటాషియం పొందవచ్చు.

ఫోలెట్: పిల్లల కోసం ప్రయతిస్తున్నవారికీ, గర్భిణులకూ ఫోలెట్ ఎంతో అవసరమని వైద్యులు చెబుతున్నారు. గర్భస్థ పిండం ఎదుగుదలకు, అభివృద్ధికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఫోలెట్ కూడా ఒకటి. శిశువు మెదడు, వెన్నెముక అభివృద్ధిలోనూ ఇది కీలకంగా ఉంటుంది. 100 గ్రాముల పాలకూరలో 165 మైక్రో గ్రాముల ఫోలెట్ లభిస్తుంది.

**విటమిన్ ఎ:** కంటి చూపును మెరుగుపరచడం, చర్మాన్ని మెరిపించడంలో విటమిన్ ఎ కీలకం. జుట్టు పెరుగుదలకూ సాయపడుతుంది. కాబట్టి, అందాన్ని కాపాడుకోవాలంటే.. పాలకూరను ఆహారంలో భాగం చేసుకోవాల్సిందే! 100 గ్రాముల పాలకూరలో 141 మైక్రో గ్రాముల విటమిన్ ఎ అందుతుంది.

**విటమిన్ సి:** గొప్ప యాంటి ఆక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ సి.. గాయాలను నయం చేయడంలో సాయపడుతుంది. అయితే, పాలకూరను ఎక్కువసేపు మరిగిస్తే.. అందులోని విటమిన్ సి ఆవిరైపోతుంది. అందుకే, సలాడ్ రూపంలో తీసుకోవడం మంచిది. 100 గ్రాముల పాలకూర ద్వారా 28.1 మిల్లీ గ్రాముల విటమిన్ సి అందుతుంది.

**విటమిన్ కె :** వెన్నునొప్పి, జుట్టు రాలడం అతివలను ఎక్కువగా వేధించే సమస్యలు. వీటిని నివారించడంలో విటమిన్ కె.. ప్రధాన పాత్ర పోషిస్తుంది. 100 గ్రాముల పాలకూర ద్వారా 482.9 మైక్రో గ్రాముల విటమిన్ కె శరీరంలోకి చేరుతుంది.

**సోడియం:** కండరాలు, నాడీ వ్యవస్థ పనితీరు బాగుండాలంటే.. శరీరంలో కావాల్సినంత సోడియం ఉండాలి. శరీరంలో సోడియం తక్కువగా ఉంటే.. తీవ్రమైన తలనొప్పి, కండరాల బలహీనత వేధిస్తాయి. 100 గ్రాముల పాలకూరలో 79 మిల్లీగ్రాముల సోడియం ఉంటుంది.

**మెగ్నీషియం:** హార్మోన్ల నియంత్రణ మొదలుకొని ఎముకల ఆరోగ్యం వరకు అన్నిటినీ మెగ్నీషియం క్రమబద్ధీకరిస్తుంది. 100 గ్రాముల పాలకూర తీసుకోవడం ద్వారా 79 మైక్రో గ్రాముల మెగ్నీషియం లభిస్తుంది. ◻

## చెలి చిట్కా

కరక్కాయపొడి, బచ్చలిఆకు, వట్టివేళ్ళు, మందారచెక్క ఆక్రూట్‌పప్పుకు, అల్‌మండ్ అయిల్ కలిపి ముద్దగానూరి జుట్టు అంతా పట్టంచి ఒకటిన్నర గంటకాలం తర్వాత స్వచ్ఛమైన శీకాయతో జుట్టును శుభ్రం చేయాలి. అన్నిటికన్నా ముఖ్యమైన విటమిన్‌లు, ప్రోటీన్‌ల ఆమారము తీసుకోవాలి.

# గాజుని సులువుగా మెరిపిద్దాం !



ఆరోగ్య స్పృహ, అలంకరణపై శ్రద్ధ.. ఇంట్లో గాజు వస్తువుల వాడకాన్ని పెంచేశాయి. ఇవి చూడ్డానికి ఎంతందంగా ఉన్నా.. ఇవి ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోతే దుమ్ము, జిడ్డు వంటి వాటి తో మరకలు పడతాయి. అలాగని శుభ్రం చేసేటప్పుడు ఏ మాత్రంఅజాగ్రత్తగా ఉన్నా.. అవి పగిలిపోతాయి. అలాకాకూడదంటే ఈ చిట్కాలు పాటించండి మరి.

. గాజు వస్తువులను శుభ్రం చేసేటప్పుడు పీచుకి బదులు స్పాంజ్‌ని వాడాలి. దీన్ని వాడేందుకు సబ్బుకి బదులు లిక్విడ్ సోప్ ఎంచుకోవడం మంచిది. చేతులు పట్టని గాజు వస్తువుల్లోకి మెత్తటి ఫోమ్, లేదాకుచ్చుల నరబిష్‌తో శుభ్రపరిస్తే సరి.

. గ్లాస్‌వేర్‌ని క్లీన్ చేయడానికి చన్నీళ్లకు బదులుగా వేడినీళ్లను వాడండి. ఇవి బ్యాక్టీరియాలను సులువుగా తొలగిస్తాయి. గ్రీజు, జిడ్డు మరకల్ని త్వరగా వదలగొడతాయి.

. కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లను గాజుపాత్రల్ని కడగడానికి వాడటం మంచిది కాదు. ఇవి వాటికుండే సహజమెరుపుని తగ్గిస్తాయి. బదులుగా వెనిగర్, నిమ్మ, బేకింగ్ సోడా వంటివి వినియోగించొచ్చు. గాజు పాత్రల్ని ఓసారి వేణ్నీళ్లలో శుభ్రపరిచి నిమ్మచెక్కలతో రుద్దితే దానిమీదే పేరుకున్న మురికి తొలగిపోతుంది. అంతేకాదు.. ఆహార పదార్థాలు, తేనీటి వాసనలు, మరకలు వంటివీ దూరమవు తాయి. చివరిగా టూత్ పేస్ట్‌ని ఉపయోగించీ గాజు పాత్రల్ని శుభ్రపరచు కోవచ్చు. ◻

# రైస్ వాటర్‌తో నైస్‌గా..



పిల్లలల్లో మలబద్ధకం తగ్గాలంటే..

పిల్లల్లో శారీరక శ్రమ బాగా తగ్గిపోయింది. ఎంతసేపూ కదలకుండా ఒకే చోట కూర్చోవడం, గంటల తరబడి గ్యాడ్జెట్లకు అతుక్కుపోవడం వల్ల స్థూలకాయం వంటి సమస్యలే కాదు. మలబద్ధకం కూడా వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ప్రస్తుతం చాలామంది చిన్నారుల్లో తలెత్తే ఈ సమస్యకు కారణాలు, వాటి పరిష్కార మార్గాలేంటో తెలుసుకుందాం..

కారణాలివేనా?

పిల్లల్లో మలబద్ధకం సమస్య రావడానికి కొన్ని కారణాలంటున్నారు నిపుణులు

❖ శారీరక శ్రమ లేకపోవడం/ ఆటలాడకపోవడం/ ఎక్కువసేపు కదలకుండా ఒకే చోటు కూర్చోవడం..

❖ నీళ్ల సరిగ్గా తాగకపోవడం, ద్రవ పదార్థాలు తీసుకోకపోవడం..

❖. జంక్‌ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం

❖ రాత్రిపూట ఆలస్యంగా తినడం అర్ధరాత్రి వరకు మేల్కోవడం.

❖ నిద్రలేమి. జీవక్రియల పనితీరు మందగించడం.

**ఈ చిట్కాలతో మేలు..**

❖ ఉదయం నిద్ర లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్ల పిల్లలతో తాగించాలి. రుచి కోసం టీస్పూన్ తేనె, నిమ్మ రసం కూడా కలిపి అందించవచ్చు.

❖. రాత్రి నీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను పరగడుపునే తినిపించాలి.

❖ రాత్రి నీటిలో నానబెట్టిన 45 ఎండు ద్రాక్షలను పరగడుపునే తినిపించాలి.

❖ .ఇంగువను పేస్ట్‌గా తయారుచేసుకుని పిల్లల బొడ్డు చుట్టూ సవ్యదిశలో రాయాలి. దీనివల్ల వారిలో అజీర్తి సమస్యలేవైనా ఉంటే దూరమవుతాయ! ❖ .పచ్చి ఆహార పదార్థాలను పిల్లలు జీర్ణం చేసుకోలేరు. కాబట్టి వారికి ఉడకబెట్టిన, వండిన ఆహార పదార్థాలను అందించాలి. ❖ పిల్లలకు అందించే ఆహార పదార్థాల్లో చక్కెర, ఉప్పు, నూనెల మోతాదును బాగా తగ్గించాలి. ❖ పిల్లలతో వివిధ రకాల వ్యాయామాలు చేయడంతో పాటు ఆటలాడేలా వారిని ప్రోత్సహించాలి. నడక, పరుగు, జాగింగ్.. వంటివీ మంచివే ❖ అయితే ఈ చిట్కాలు పాటిస్తున్న పిల్లల్లో మలబద్ధకం సమస్య తగ్గుముఖం పట్టకపోతే.. పిల్లల వైద్య నిపుణులను సంప్రదించి వారికి తగిన చికిత్స అందించడం మంచిది. ◻

# పరమ గురువు



మన సనాతన మతాన్ని వేదమతం అంటారు. ద్వైతులైనా, అద్వైతులైనా, విశిష్ట అద్వైతులైనా, వైష్ణవులైనా, శైవులైనా, మరెవరైనా వేదాలపై ఆధారపడినవారే. అందుకే వేదరక్షణ అత్యంత ప్రాముఖ్యమైనది. అందువల్ల పరమగురువు చంద్ర శేఖరేంద్ర సరస్వతీస్వామివారు ఒకసారి ఇలా చెప్పారు. బ్రాహ్మణుడు వేదరక్షణకై దివిటీని ధరించాలి. ఈ దీపపు వెలుగులను నలుమూలలా ప్రసరింపచేయాలి. మీ నుండి ధనాన్ని తీసుకోవటం వల్ల నేను హితోపదేశం చేయడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. కనకాభిషేకాలు, పీఠారోహణ ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నారు. ఇక వేదమే లేకపోతే మఠం ఎక్కడ? మఠాధిపతి ఎందుకు? వీటిని చేయడానికి బదులు వేదరక్షణకై ఎలాంటి పనులు చేయాలో ఆలోచించండి. అటి కార్యక్రమాలే నాకు నిజమైన కనకాభిషేకం. నగరాలలో భజన కార్యక్రమాలు, జీర్ణాయాలు ఉద్ధరణలు, పురాణ ప్రవచనాలు బాగా సాగుతున్నాయి. అన్నిటికీ మూలమైన వేదమనే వేరును రక్షించకపోతేఎలా? వేదంలోఉన్న వేదాంతానికే చూసి ఆశ్చర్యపడుతున్నారు. పరిశోధనలు చేస్తున్నారు. ఈ సంస్కృతి, ప్రపంచ సంస్కృతికి గల పోలికలను చూసి ఇది అన్ని సంస్కృతులకు మూలమని తెలియపరుస్తున్నారు. అట్టి దీనిని నిర్లక్ష్యం చేస్తే ఎలా? దీనివల్ల స్వామి వారికి వేద రక్షణ పట్ల ఉన్న శ్రద్ధ అర్థమవుతుంది కదా. జన్మనిచ్చిన మాతను, భూమితను, గోమాతను, వేదమాతను అన్నిటినీ నిర్లక్ష్యం చేస్తున్నాం. చివరకు ఏమవుతుందో! దైవమే రక్షించుగాక !

**- రాచమడుగు శ్రీనివాసులు.**

ఆధ్యాత్మికం

# పిల్లలను సమానంగానే చూస్తున్నారా?



ఇంట్లో ఒకరికి మించి పిల్లలు ఉంటే చాలు.. తరచూగా వినేది. 'అన్నని నువ్వు బాగా చూస్తావ్'. చెల్లికే నువ్వు అన్నీ కొనిస్తావ్ అంటూ అలకబూనుతుంటారు. ఇది కొంతవరకూ పరవాలేదు కానీ తోబుట్టువులపై ద్వేషం పెంచుకునే వరకూ వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. ఇందుకోసం నిపుణులు ఏం సలహా ఇస్తున్నారంటే.. ల తల్లిదండ్రులుగా ఇద్దరు పిల్లల్ని వేర్వేరుగా చూడాలన్న పక్షపాతం మీకు లేకపోయి ఉండొచ్చు. కానీ తరచూ ఒకరితో ఒకరు గొడవ పడటం, చిన్నబుచ్చు కోవడం చేస్తుంటే.. వారికి కాస్త మీ ప్రేమ అవసరం అని తెలుసుకోండి. ఇద్దరూ సమానమే అని చెప్పే ప్రయత్నం చేయండి. తనతో మీరు చిన్నప్పుడు ఎంత చనువుగా ఉండేవారో చెబుతూ ఉండండి ఇది తనలోని అభద్రతా భావాన్ని దూరం చేస్తుంది. ఆ జ్ఞాపకాలన్నీ క్రమంగా తన అపోహల్ని దూరం చేయొచ్చు. అమ్మానాన్నలు వయసులో చిన్నది కదా అని ఆఖరిదానికి అడిగినవన్నీ తెచ్చివ్వడంలో తప్పులేదు. కానీ, అదే సమయంలో పెద్దవాడి ఇష్టాలకూ ప్రాధాన్యం ఇవ్వండి. లేదంటే, మీకూ, తనకీ, మధ్య చెల్లి వచ్చిందనే అభద్రత బాధ తోబుట్టువుతో గొడవలకు దారితీస్తాయి. ల పిల్లల్లో అల్లరి, గిల్లికజ్జాలు మామూలే తప్పొవ్వులు ఇద్దరివైపూ ఉంటాయి. అలా కాకుండా పెద్దాడే చేసుంటాడు. లేదా చిన్నదే చేస్తుందిలా అనే నిర్ధరణకు వచ్చేయకండి. సమస్య ఏంటో తెలుసుకుని సరిదిద్దినప్పుడు గొడవలు రావు. ఇంకోసారి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకునే పరిస్థితి ఉండదు. ◻



# డబ్ల్యుటిసి పోరు రసవత్తరం

## ఫైనల్స్‌పై వీడని సందిగ్ధత
## అర్హత సాధించే జట్లేవి?

**ఢిల్లీ:** ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ) 2023-25కి సంబంధించి సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో భారత్ ఉన్నప్పటికీ ఫైనల్‌కు చేరుతుందో లేదోనని ఆందోళన వ్యక్తమవుతోంది. వాస్తవానికి న్యూజిలాండ్‌తో స్వదేశంలో మూడు టెస్టుల సిరీస్ వరకు భారత్‌కు ఫైనల్ చేరిక నల్లేరుపై నడకలానే సాగింది. సొంతగడ్డపై కివీస్ చేతిలో మూడు టెస్టుల సిరీస్‌లో 0-3తో వైట్ వాష్ అయ్యాక తుదిపోరు అవకాశాలు క్లిష్టమయ్యాయి. ఫైనల్‌కి అర్హత సాధించాలంటే కనీసం ఆస్ట్రేలియాలో జరుగుతున్న ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ) లో కనీసం 40తో భారత్ విజయం సాధించాల్సి ఉంది. అయితే పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో 295 పరుగుల భారీ తేడాతో విజయం సాధించిన టీమిండియా తన ఆశలను సజీవంగా ఉంచుకుంది. దీనికి తగిటనట్లుగా బ్యాటర్లు ఫామ్‌లోకి రావడం ఒకింత సానుకూలాంశమైంది. ఇక ఫైనల్‌కి చేరుకునే అవకాశం భారత్‌తో పాటు సౌతాఫ్రికా, ఆస్ట్రేలియాకు ఉన్నాయి. భారత్‌తో పాటు శ్రీలంకతో కలిపి మరో 6 టెస్టులు ఆడాల్సి న ఆస్ట్రేలియా. అందులో కనీసం 4 టెస్టులైనా విజయం సాధించాలి. ఆ తర్వాత ఇతర జట్ల సమీకరణాలపై ఆధారపడాలి. ఇప్పటికే పెర్త్ లో భారత్ చేతిలో ఓడి ఉండటం, బ్యాటర్లు ఫామ్ కోల్పోయిన క్రమంలో, టీమిండియాతో మిగతా 4 టెస్టుల్లో గెలవాలంటే ఆసీస్ చెమటోడ్చాల్సిందే. ఇక లంకతో దాని సొంతగడ్డపై 2 టెస్టుల సీరీస్ గెలవడం కంగారూలకు ఆషామాషీ కాదు. దీని కోసం కూడా చాలా కష్టపడాల్సిందే. మరోపక్క దర్బన్‌లో లంకతో జరిగిన తొలిటెస్టులో భారీ విజయం సాధించిన ప్రొటీస్. శ్రీలంక, పాకిస్తాన్‌లతో జరిగే మిగతా 3 టెస్టుల్లో విజయం సాధిస్తే నేరుగా ఫైనల్ బెర్తు దక్కించుకుంటుంది. ఈ మూడు మ్యాచ్‌లు సొంతగడ్డపై ఆడనుండటం సఫారీలకు సానుకూలాంశం. ప్రస్తుతం 59.26తో దక్షిణాఫ్రికా రెండో స్థానంలో ఉంది. ఇక సఫారీల చేతిలో ఓడిపోయిన లంకకు డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలు గల్లంతయినట్లే. ఇక ఇంగ్లాండ్ చేతిలో ఓడిన కివీస్ చేతిలో రెండు టెస్టులున్నాయి. ఇంగ్లీష్ టీమ్‌తో సొంతగడ్డపై జరిగే మిగతా 2 టెస్టుల్లో విజయం సాధించినా, న్యూజిలాండ్ ఫైనల్‌కి చేరడం కష్ట సాధ్యమే. కాగా డబ్ల్యూటీసీలో భారత్‌కు తిరుగులేని రికార్డు ఉంది. గత రెండు సీజన్లలోనూ అదిరే ఆటతో ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. మరే జట్టు రెండుసార్లు ఫైనల్‌కి చేరకపోవడం గమనార్హం. అయితే 2021లో న్యూజిలాండ్ చేతిలో, 2023లో ఆస్ట్రేలియా చేతిలో భారత్ తుదిపోరులో ఓడిపోయింది. అయితే ఈసారి మాత్రం ముందుగా ఫైనల్‌కు చేరుకుని, ఆ తర్వాత ట్రోఫీని దక్కించుకోవాలని రోహిత్ సేన పట్టుదలగా ఉంది. ఈ సీజన్‌లో భారత్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటివరకు దాదాపుగా అగ్రస్థానంలో తన ప్రస్థానం కొనసాగిస్తోంది. ఓవరాల్‌గా ఆరు సిరీస్‌ల్లో భాగంగా 15 మ్యాచ్‌లు ఆడిన రోహిత్ సేన, అందులో తొమ్మిందిటిలో విజయం సాధించి, ఐదింటిలో ఓడిపోయింది. మొత్తం 110 పాయింట్లతో 61.11 విజయాల శాతంతో టాప్ ప్లేసులో కొనసాగుతోంది. మొత్తం మీద సౌతాఫ్రికా, ఇంగ్లాండ్‌ల విజయాలతో డబ్ల్యూటీసీ ఫైనల్ పోరు రసవత్తరంగా సాగుతోంది.

### హాకీ ఛాంపియన్‌షిప్‌లో..
## లీగ్ దశలో వెనుదిరిగిన ఆంధ్ర జట్టు

**ఢిల్లీ:** ప్రత్యర్థి జట్టుపై గోల్స్ వర్షం కురపించినా జాతీయ సబ్ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు నాకౌట్ దశకు చేరుకోలేకపోయింది. రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్సలో జరుగుతున్న ఈ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు లీగ్ దశలోనే వెనుదిరిగింది. చివరిదైన గ్రూప్ హెచ్ లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు 26-1 గోల్స్ తేడాతో పుదుచ్చేరి జట్టుపై భారీ విజయం నమోదు చేసింది. నాలుగు జట్లు ఉన్న గ్రూప్ హెచ్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన మధ్యప్రదేశ్ జట్టు అగ్రస్థానంలో నిలిచి క్వార్టర్‌ఫైనల్లోకి అడుగుపెట్టింది. లీగ్ దశ మ్యాచ్‌లు ముగిశాక ఎనిమిది గ్రూపుల్లో టాప్ స్థానంలో నిలిచిన హరియాణా, జార్ఖండ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, మిజోరం, ఢిల్లీ, పంజాబ్, మధ్య ప్రదేశ్ జట్లు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. కాగా పుదుచ్చే రితో జరిగిన మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ అమ్మాయిలు ఆరంభం నుండి అదరగొట్టారు..6వ నిముషంలో మొదలైన గోల్స్



వేట 56వ నిముషం వరకూ కొనసాగింది. ఆంధ్రప్రదేవ్ అమ్మాయిలు అవకాశం దొరికిన ప్పుడల్లా పుదుచ్చేరి గోల్ పోస్ట్‌పై దాడులు చేసి అనుకున్న ఫలితం సాధించారు. ప్రధానంగా కెవటన్ కుప్పా తులసి చెలరేగిపోయింది. ఆమె ఏకంగా 9 గోల్స్ సాధించి అబ్బురపరచింది. తులసీ 6వ నిముషంలోను, 12, 21, 23, 32, 33, 34, 43, 56వ నిముషాల్లో గోల్స్ కొట్టింది. పూజారి మధురిమ బాయి 26వ నిముషంలోను, 39, 42, 47వ నిముషంలో 4 గోల్స్, మునిపల్లి నాగనందిని 16వ నిముషంలో, 28, 29, 54 నిముషాల్లో 4 గోల్స్, పరిగి లక్ష్మి 8వ నిముషం, 32, 37వ నిముషాల్లో3 గోల్స్, చిల్లూరు నాగతేజ 14వ నిముషం, 24వ నిముషంలో 2 గోల్స్, మండల వైష్ణవి 19వ నిముషం, 45వ నిముషంలో 2 గోల్స్, ముజియా బేగం పఠాన్ 11వ నిముషంలో ఒక గోల్, తిరుమల శెట్టి జోష్నా 41వ నిముషంలో ఒక్క గోల్ చేశారు. ఇక పుదుచ్చేరి జట్టుకు నిలోవియా 28వ నిముషంలో ఏకైక గోల్ అందించింది.



## ఆసియా కప్: యువ భారత్ విజయం
### 211 పరుగుల తేడాతో జపాన్ ఓటమి

**ఢిల్లీ:** అండర్-19 ఆసియా కప్‌లో టీమిండియా భారీ విజయం సాధించింది. పసికూన జపాన్‌తోతో జరిగిన గ్రూప్ ఏ మ్యాచ్‌లో భారత్ 211 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 339 పరుగులు చేసింది. కెప్టెన్ మహ్మద్ అమోస్ అజేయ్ సెంచరీతో 122 పరుగులతో కదం తొక్కగా, ఓపెనర్ అయుశ్ మాత్రే మెరుపు అర్ధ సెంచరీతో 29 బంతుల్లో 54 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్సర్లతో చెలరేగాడు. మిడిలార్డర్ బ్యాటర్ కేపీ కార్తికేయ బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీతో 49 బంతుల్లో 57 పరుగులు, 5 ఫోర్లు, ఒక సిక్స్‌తో రాణించారు. స్టార్ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ 23 పరుగులు, అంద్రీ సిద్దార్ధ 35 పరుగులు, నిఖిల్ కుమారి 12 పరుగులు, హర్వంశ్ సింగ్ 1 పరుగులు, హార్దిక్ రాజ్ 25 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. ఇక జపాన్ బౌలర్లలో కీఫర్ యమమోటో లేక్, హ్యూగ్ కల్లీ తలో 2 వికెట్లు పడగొట్టగా, జార్లెస్ హింజే, అరవ్ తివారి చెరో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 340 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన జపాన్, భారత్ బౌలర్లు యుధాజిత్ గుహ 7-3-9-1, హార్దిక్ రాజ్ 8-2-9-2, చేతన్ శర్మ 8-0-14-2, కెపి కార్తికేయ 10-1-21-1తో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 128 పరుగులు మాత్రమే చేయగలిగింది. జపాన్ ఇన్నింగ్స్‌లో హ్యూగో కెల్లీ 50 పరుగులు, చార్లెస్ హింజే 35 పరుగులతో నాటౌట్‌గా, నిహార్ పర్మార్ 14 పరుగులతో రెండంకెల స్కోర్లు చేయగలిగారు. కాగా ఈ ఆసియా కప్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ముందు పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో యువ భారత్ ఓటమి పాలైంది.

# టి20 వరల్డ్ కప్ పాక్ కైవసం
## ఫైనల్స్‌లో బంగ్లాదేశ్ ఓటమి



**ఢిల్లీ:** పాకిస్థాన్ అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచ కప్‌ను కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన ఫైనల్లో పాకిస్థాన్ బంగ్లాదేశ్‌పై 10 వికెట్ల తేడాతో గెలుపొంది, తొలిసారి ఛాంపియన్‌గా అవతరించింది. పాకిస్థాన్‌లోని మల్తాన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసింది. ఆరిఫ్ హుస్సేన్ 54 పరుగులతో టాప్ స్కోర్‌గా నిలిచాడు. పాకిస్థాన్ బౌలర్లలో బాబరన అలీ 2 వికెట్లు పడగొట్టగా, మొహమ్మద్ సల్మాన్, మతివుల్లా తలో వికెట్ దక్కించుకున్నారు. 140 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ కేవలం 11 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా విజయతీరాలకు చేరింది. ఓపెనర్ నిసార్ అలీ అజేయమై అర్ధ సెంచరీతో 72 పరుగులు చేసి సత్తాచాటగా, మరో ఓపెనర్ మొహమ్మద్ సఫ్దార్ అజేయమైన 47 పరుగులు చేసి తన జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీ జరిగిన 3 ఎడిషన్లలో 2012, 2017, 2022లో టీమిండియా విజేతగా నిలిచింది. అయితే ఈ ఎడిషన్‌లో భద్రతాకారణాల దృష్ట్యా భారత్‌ప్రభుత్వం టీమిండియాను పాకిస్థాన్ పర్యటనకు అనుమతించ లేదు. ఎట్టకేలకు పాక్ నాలుగో ప్రయత్నంలో సొంతగడ్డపై టైటిల్‌ను సాధించింది.

### కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌లో..
## భారత్ ఖాతాలో 31 పతకాలు

**ఢిల్లీ:** కామన్వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్-2024 పోటీలు ముగిశాయి. దక్షిణాఫ్రికాలోని డర్బన్ వేదికగా నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల మెగా ఈవెంట్ విజయవంతంగా పూర్తయింది. ఈ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో దేశానికి ఏకంగా 31 పతకాలు సాధించిపెట్టారు. వీటిలో 10 స్వర్ణ పతకాలు, 7 రజత పతకాలు, 14 కాంస్య పతకాలు ఉన్నాయి. ఇందులో భారత్ ఛాంపియన్ అరబండి కార్తీక్‌రెడ్డి 4 పతకాలు సాధించడం విశేషం. చివరి రోజు ఎలైట్, క్లబ్ కేటగిరీలలో వర్వేరు విభాగాల్లో పోటీ పడిన కార్తీక్ పసిడి, రెండు రజతం, ఇక కాంస్య పతకాలను కైవసం చేసుకున్నాడు. కాగా కామన్‌వెల్త్ కరాటే ఛాంపియన్‌షిప్-2024లో పతకాలు గెలిచిన భారత్ అథ్లెట్లలో కార్తీక్ ఒక స్వర్ణం, 2 రజతాలు, ఒక కాంస్యం, మేసమ్ ఒక స్వర్ణం, కాంస్యంతో రెండు పతకాలు, భువనేశ్వరి ఒక స్వర్ణం, రెండు కాంస్యాలతో 3 పతకాలు, నవీన్ సర్ణం, కాంస్యంతో రెండు పతకాలు, రోహన్ స్వర్ణం, కాంస్యంతో రెండు పతకాలు, ఆరాధ్య ఒక స్వర్ణ పతకం, ఆర్య ఒక స్వర్ణం, ఒక రజతం, ఒక కాంస్యంతో మూడు పతకాలు, సమిహాన్ ఒక స్వర్ణం, ఒక కాంస్యంతో రెండు పతకాలు, సంకేత్ ఒక స్వర్ణం, ఒక కాంస్యతంతో రెండు పతకాలు, అమేయ్ ఒక స్వర్ణ పతకం, హాసిని, బిలహరి, రామానుజ, సాయిహర్షలు ఒక్కొక్కరు ఒక్కో రజత పతకం, లిచత రెండు కాంస్య పతకాలు, అమిత్, భార్గవ్, అమిత్ ఆదిత్యలు ఒక్కొక్కరు ఒక్కో కాంస్య పతకం సాధించారు.

# పెరిగిపోతున్న డాలర్, పడిపోతున్న గోల్డ్ ధరలు

**వాషింగ్టన్, డిసెంబరు 3:** ట్రంప్ వైట్ హౌస్ పగ్గాలు చేపట్టడానికి టైం దగ్గర పడుతున్న వేళ అధ్యక్షుడిగా పట్టుబిగించటం ప్రారంభించారు. దీంతో అమెరికా పెత్తనానికి కారణమైన డాలర్ జోలికి వస్తే బ్రిక్ దేశాల తోలు తీస్తానని ట్రంప్ వార్నింగ్ ఇచ్చిన సంగతితెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య చెల్లింపులకు డాలర్ బదులుగా స్థానిక కరెన్సీలు వాడటాన్ని సహించేది లేదని తేల్చి చెప్పటంతో డాలర్ విలువ మరింతగా బలపడుతోంది. నవంబరు నెలలో డాలర్ ఇండెక్స్ 2 శాతం పెరుగుదలను చూసింది. ఇటీవలి కాలంలో పసిడి ధరలు ఆల్ టైం గరిష్ఠ స్థాయికి చేరుకున్నప్పటికీ ప్రస్తుతం కొన్ని రోజులుగా తగ్గుముఖంపడుతున్నాయి. అయితే రానున్న నెలల్లో బంగారం ధరలు ప్రస్తుత స్థాయిలో పెరగకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. గడచిన ఏడాది కాలంలో పసిడిధరలు అంతర్జాతీయ మార్కెట్లలో 29శాతానికి పైగా పెరిగాయి. అలాగే ఆరు నెలల కాలాన్ని పరిశీలిస్తే ఈ పెరుగుదల 12.69 శాతంగా ఉంది. అయితే గడచిన నెల రోజులను చూస్తే ఈ ట్రెండ్ రివర్స్ అయ్యి ధరలు గ్లోబల్ మార్కెట్లలో 3.69 శాతం పతనాన్ని చూశాయి. సెప్టెంబరు2023 తర్వాత బంగారం ధర ఈ మేరకు తగ్గడం ఇదే తొలిసారని నిపుణులు చెబుతున్నారు. యూఎస్ కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలుపుతో డాలర్ విలువ రేసుగుర్రం మాదిరిగా దూసుకుపోతోంది. దీంతో పసిడిపై పెట్టుబడి పెట్టే వారి సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతోందని నిపుణులు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ ఉద్రిక్తత, మధ్యప్రాచ్య దేశాల్లో ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో పాటు మరికొన్ని కారణాలతో అంతర్జాతీయంగా బంగారం ధర గత కొంతకాలంగా పెరుగుదలను చూసిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ గెలుపు ప్రకటన తర్వాత అంతర్జాతీయంగా అమెరికా డాలర్ విలువ పెరుగుతోంది. దీంతో బంగారం ధర తగ్గుతోందని రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ జిగర్ త్రివేది పేర్కొన్నారు. గ్లోబల్ అనిశ్చితులు, వాణిజ్యయుద్ధాల సమయంలో పెట్టుబడి దారులతో పాటు, వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు సేఫ్ హెవెన్ గోల్డ్ కొనుగోళ్లు



చేపడుతుంటాయి. అయితే ప్రస్తుతం అమెరికాను పారిశ్రామికంగా తిరిగి బలపరిచేందుకు ట్రంప్ చేపట్టనున్న వేళ తిరిగి ప్రపంచ వ్యాప్తంగా యూఎస్ కంపెనీల లాబియింగ్ తిరిగి పుంజుకుంటుందని చాలా మంది భావిస్తున్నారు. ఇదే క్రమంలో ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులను ఆపేందుకు సైతం ప్రస్తుతం చర్చలు జరుగుతున్నట్లు కేడియా కమోడిటీస్ డైరెక్టర్ అజయ్ కేడియా అన్నారు. ఈ క్రమంలోనే అందరి చూపు రాబోయే ఫెడ్ సమావేశంలో వడ్డీ రేట్ల తగ్గింపు ఎంతవరకు ఉంటుందనే అంశంపై దృష్టిని కొనసాగిస్తున్నారు.

# అనిల్ అంబానీకి సెబి షాక్

**ముంబై, డిసెంబరు 3:** రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీ రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌కి చెందిన బ్యాంక్ అకౌంట్స్‌తో పాటు షేర్లు అలాగే మ్యూచువల్ ఫండ్ హోల్డింగ్స్ అటాచ్ చేయాలని కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) ఆదేశించింది. ఈ అటాచ్‌మెంట్ ఆర్డర్ ద్వారా రూ. 26 కోట్ల బకాయిలను రికవరీ చేయనుంది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ విషయంలో అక్రమంగా నిధుల మళ్లింపు కేసుకు సంబంధించి ఈ జరిమానా విధించింది. గత నెల నవంబరు 14న రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కి నోటీసు పంపగా 15 రోజుల్లోగా బకాయిలు చెల్లించాల్సిందిగా ఎంటిటీని కోరినతర్వాత ఈ చర్య వచ్చింది. అయితే అంతకు ముందు రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్ సెబి విధించిన జరిమానాను చెల్లించడంలో విఫలమైంది. సెబి ఆర్డర్ ఏం చెబుతోందంటే సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా పెండింగ్ బకాయిలను రికవరీ చేయడానికి ఎంటిటీ బ్యాంక్, డీమ్యాట్ అకౌంట్స్ ఇంకా మ్యూచువల్ ఫండ్ ఫోలియోలను అటాచ్‌మెంట్ చేయాలని ఆదేశించింది. నోటీసు ప్రకారం డిఫాల్టర్ డీమ్యాట్ అకౌంట్స్ లేదా మ్యూచువల్ ఫండ్ ఫోలియోలలోని బ్యాంక్ అకౌంట్స్, సెక్యూరిటీలు ఉన్నాయని సెబి



పేర్కొంది. సెబి నోటీసు ప్రకారం, రిలయన్స్ బిగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పెండింగ్‌లో ఉన్న రూ.26కోట్ల బకాయిలు, వడ్డీ ఇంకా రికవరీఖర్చులు ఉంటాయి. ఆర్థికఅవకతవకలపై అనిల్ అంబానీ ఇంకా అతని సహచరుల ప్రమేయంఉన్న వారిని అణిచివేతను తీవ్రతరం చేస్తూ గతవారం మూడు సంస్థలకు అటాచ్‌మెంట్ నోటీసులు జారీచేసింది. అందులో అధార్‌ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అండ్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ అగ్రి సర్వీస్ ప్రైవేట్‌లిమిటెడ్ ఇంకా మోహన్‌బీర్ హైటెక్ బిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి. అనిల్ అంబానీపై ఐదేళ్ల నిషేధం నిధుల మళ్లింపులో పాల్గొన్నందుకు అనిల్ అంబానీ, మాజీ అధికారులతో సహా 24 ఇతర సంస్థలపై సెబి ఐదేళ్ల నిషేధాన్ని విధించింది.

# సిటుసి అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 3:** సిటుసి అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ కంపెనీ ఎస్ఎమ్ఇ కేటగిరీలో వచ్చిన ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్లలో గ్రాండ్ లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ షేర్లు తొలిరోజు మార్కెట్లోకి ఇష్యూ ధర కంటే 90 శాతం ప్రీమియం ధర రూ.429.40 వద్ద ఒక్కోటి అడుగుపెట్టాయి. అయితే లిస్టింగ్ తర్వాత కూడా ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలుకు కనిపించిన డిమాండ్ కారణంగా అప్పర్ సర్క్యూట్ తాకాయి. దీంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు మెదటి రోజే ఐపీవో నుంచి 100 శాతం రాబడిని అందుకున్నారు. అయితే అప్పర్ సర్క్యూట్ తాకటంతో కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.450.85 స్థాయికి చేరుకోవటంతో ఇన్వెస్టర్లుపండుగ చేసుకుంటున్నారు. వాస్తవానికిఅడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఐపీవో దేశీంలోని రిటైల్ ఇన్వెస్టర్లు బెట్టింగ్ వేయటం కోసం నవంబరు 22 నుంచి నవంబరు 26 వరకు అందుబాటులో ఉంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.214 226గా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా నిర్ణయించటంతో ఐపీవోలో బెట్టింగ్ వేయటానికి ఇన్వెస్టర్లు కనీసం రూ.1.35,600 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.99.07 కోట్లను సమీకరించింది.




ఇందుకోసం కంపెనీ 43.84లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఈ క్రమంలో కంపెనీ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.28.23 కోట్లను విజయవంతంగా సమీకరించగలిగింది. గతనెలలో అందరూ ఊహించినట్లుగానే ఐపీవో లిస్టింగ్ రోజున ఇన్వెస్టర్ల డబ్బును ఏకంగా రెండింతలుగా మార్చేసింది. కంపెనీ వ్యాపారం కంపెనీ తాజాగా రైజ్ చేస్తున్న నిధులను ఫిక్స్‌డ్ అసెట్స్ కొనుగోలుకు వినియోగించాలనినిర్ణయించింది. బెంగళూరు, దుబాయ్‌లలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

# మహీంద్రా ఎలక్ట్రిక్‌పై కోర్టుకెక్కిన ఇండిగో

**ముంబై, డిసెంబరు 3:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా ఎలక్ట్రిక్ కోర్టుకెక్కింది. మహీంద్రా ఇటీవల విడుదల చేసిన కారు పేరులో '6ఇ' వినియోగంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. మహీంద్రా ట్రేడ్ మార్క్ ఉల్లంఘనకు గురైంది. అయితే, మంగళవారం అమిత్ ఇన్సల్ ముందుకు ఈ కేసు విచారణకు రాగా, ఆయన విచారణ నుంచి తప్పుకొన్నారు. దీంతో డిసెంబర్ 9న విచారణ జరిగే అవకాశం ఉంది. ఇండిగో సంస్థ 6ఇ బ్రాండింగు వివిధ సేవలకు వినియోగించుకుంటుంది. 6ఇ పేరుతో విమాన సర్వీసులతో పాటు బిఈ ఫ్లెక్స్ గీత ప్రైమ్ కేఈ లింక్ పేరుతో వివిధ రకాల సేవలనూ అందిస్తోంది. అయితే, మహీంద్రా ఇటీవల విడుదల చేసిన బిఇ 6ఇ మోడల్ కారులో వినియోగించడంపై తాజాగా అత్యంత లేవనెత్తింది. ఈ వ్యవహారంలో తమతో సంప్రదింపులు ఇది సేందుకు మహీంద్రా ప్రయత్నించిందని ఇండిగో తరపు సీనియర్ న్యాయవాది సందీప్ సేథి తెలిపారు. మరోవైపు బీఈ గీతతో పాటు ఎక్స్ కార్లను ఇటీవల మహీంద్రా ఆవిష్కరించింది. ఈ వాహనాలు వచ్చే ఏడాది జనవరి నుంచి అందుబాటులో ఉన్నాయి.




# వాణిజ్యం

## మరోసారి మస్క్‌కు వేతన ప్యాకేజీ విషయంలో ఝలక్

**వాషింగ్టన్, డిసెంబరు 3:** బిలియనీర్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ వేతన ప్యాకేజీ విషయంలో మరోసారి షాక్ తగిలింది. ఆయనకు 55.8 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.4.5 లక్షల కోట్లు) ప్యాకేజీని తిరస్కరిస్తూ గతంలో ఇచ్చిన తీర్పును డెలావేర్ కోర్టు మరోసారి సమర్థించింది. వాటాదారుల ఓట్ల ద్వారా ముందుకు తీసుకెళ్లాలని టెస్లా చేసిన ప్రయత్నాన్ని కోర్టు ఆమోదించలేదు. మాస్క్ ప్యాకేజీ అధికం. అంత ప్యాకేజీ ఇస్తే వాటాదారులకు అన్యాయం చేసినట్లేనని కోర్టు మరోసారి అభిప్రాయపడింది. గతంలో విచారణ జరిపిన డెలవేర్ కోర్టు, మాస్క్ వేతన ప్యాకేజీని నిర్ణయించడంలో తప్పు నిర్ధారించబడింది. ఆ భారీ వేతనాన్ని వదులుకోవాలంటూ ఈ యేడాది జనవరిలో తీర్పు వెలువరించింది. అయితే, కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ యేడాది జూన్‌లో టెస్లా వార్షికోత్సవప్యాకేజీ అంతేకాదు, ఒప్పందాలను మస్క్ 35 మిలియన్ డాలర్ల అటార్నీ ఫీజు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఈ తీర్పుపై టెస్లా అసంతృప్తి వ్యక్తం చేసింది. అప్పీల్‌కు వెళ్తామని ప్రకటించారు. కంపెనీ ఓట్లను షేర్ హోల్డర్లను నియంత్రించాలి. న్యాయమూర్తులు కాదు అని మాస్క్ ప్రత్యేక పోస్ట్‌లో పేర్కొన్నారు. ఎలాన్ మాస్క్ 2018లో అన్నిరకాల ప్రయోజనాలు కలిపి 55.8 బిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుకున్నారు. జాబితా చరిత్రలో ఇదే అత్యధిక పారితోషికం. దీంతో ఆయన బిలియనీర్‌గా మారారు. అయితే, మస్క్ అధికంగా చెల్లించారంటూ వాటాదారుల్లో ఒకరైన రిచర్డ్ టోర్నెట్టా డెలావేర్ కోర్టును ఆశ్రయించారు. ఇంత వేతనం ఇవ్వడమే ఆస్తులను వృథా చేయవచ్చని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తనకు ప్యాకేజీకి ఆమోదించాలని ఆదేశిస్తున్నారని పేర్కొన్నారు.



పై నిర్ణయం తీసుకున్నారు. వాటాదారులకుఓటింగ్ నిర్వహించి మస్క్ 55.8 బిలియన్ డాలర్లవేతన ప్యాకేజీని మళ్లీ ఆమోదించారు. ఈ ఓటింగ్‌ను తీసుకొని ప్యాకేజీపై తీర్పును సవరించాలని కోరుతూ మాస్క్ మరోసారి డెలావేర్ కోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన కోర్టు మస్క్ పిటిషన్‌ను న్యాయస్థానం ఈ పిటిషన్‌ను కొట్టివేసి పాత తీర్పునే సమర్థించింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో వరుసగా మూడోరోజు లాభాల్లో స్థిరపడ్డాయి. ముఖ్యంగా హెచ్ఇఎఫ్‌సీ, రిలయన్స్, ఎల్అండ్ టీ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. జీడీపీ నెమ్మదించిన నేపథ్యంలో ఈసారి ఎంపీసీ భేటీలో వడ్డీ రేట్లు తగ్గించకపోయినా సీఆర్ఆర్ తగ్గించొచ్చన్న అంచనాలతో మంగళవారం బ్యాంక్ స్టాక్స్ రాణించాయి. దీంతో నిఫ్టీ 24,450 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 80,529.20 పాయింట్లవద్ద (క్రితం ముగింపు 80,248.08) స్వల్ప లాభాలలో చూసింది. కాసేపటికే భారీ లాభాల్లోకి వెళ్లింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 80,949.10 పాయింట్ల వద్ద తాకిన సూచి చివరికి 587.67 పాయింట్ల లాభంతో 80,845.75 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 181 పాయింట్లు లాభంతో 24,457.15 వద్ద ముగిసింది. డాలరుతోరూపాయి మారకం విలువ 8469గా ఉంది. అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, యాక్సిస్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా, ఎల్అండ్ షేర్లు లాభాల్లో ముగిశాయి. భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, ఏషియన్ కంపెనీస్, సన్‌ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72 డాలర్ల వద్ద కొనసాగింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.